A-0004960

సంపుటము - II
నెం. 4

21 ఫిబ్రవరి, 1997
శుక్రవారము,
(శక సం. 1918,
ఫాల్గుణం - 2)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఆదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 287 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 292 |
| 3. | జీరో అవర్ | 308 |
| 4. | అర్జీల సమర్పణ | 314 |
| 5. | రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయములు: | 315 |
| | 1. "మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట గ్రామంలో సంభవించిన ప్రేలుడు గూర్చి" | |
| | 2. "రాష్ట్రంలో మిరప, ప్రత్తి, పొగాకు టోకు ధరలు పడిపోవుటను గూర్చి" | |
| 6. | ప్రభుత్వ తీర్మానం: ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్స్ సలహా కమిటిలో సభ్యుల పేర్లు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గూర్చి. | 364 |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము,
హైదరాబాదునందు ముద్రించబడినది,
1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్.మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై.సీతాదేవి |
| | : | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | : | శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి.రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ పి.వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి.కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి.శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్.కేశవరావు |
| | : | శ్రీ కె.తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి.అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి.సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఆర్.భాస్కరన్ |
| | : | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | : | శ్రీ సయ్యద్ అహమద్ |
| | : | శ్రీ ఎస్.వి.రామిరెడ్డి |
| | : | శ్రీమతి వి. జయకుమారి |
| | : | శ్రీమతి ఇందిరా గాంధి |
| | : | శ్రీ పి.కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ వి.లక్ష్మినారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

పదవ సమావేశము : తొమ్మిదవ రోజు

---

శుక్రవారము, ఫిబ్రవరి 21, 1997

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

## సభాకార్యక్రమము

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, అదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై యిచ్చిన వాయిదా తీర్మానములో అనుమతి గురించి.

(సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీ సభ్యులు మరియు శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి తమ తమ స్థానాల వద్ద నిలబడి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలౌ చేయవలసిందిగా పట్టుబట్టారు.)

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్ నగర్):- బడ్జెట్‌లో తెలంగాణా గురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.

**Mr. Speaker:-** Let me read out the Adjournment Motions.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి (పాతపట్నం) :- ఈరోజు దానిని ఆమోదించండి సార్.

**Mr Speaker:-** I have received two Adjournment Motions. one by Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, C. Vittal Reddy, Mohd. Amanulla Khan, Smt. N. Laxmi Parvathi, P. Indra Reddy, K.R. Suresh Reddy, P. Ramaswamy, E. Pratap Reddy, P.Purushothama Rao, Y.Kista Reddy, D.Nagender, Dr. D.L Ravindra Reddy, N. Varadarajula Reddy, Y.S. Vivekananda Reddy, R. Venkata Reddy, B.Venkateswra Rao, P. Ramaiah, Jakka Venkaiah, Narra Raghava Reddy, M.A. Gafoor, J. Ranga Reddy, T. Chenchaiah, D. Rajagopal, Smt. P. Bharathi, K. Ramulu, Kunja Bojji, N.Narasimha Reddy with regard to discussion on Back ward areas in the State. It has been disallowed.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సపూర్):- ఒకరోజు మొత్తం ఇవ్వండి చర్చించడానికి.

**Mr. Speaker:-** I have already expressed my opinion in the first BAC Meeting itself. Today, we will have BAC at 12 0' Clock. Then you can discuss it.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ):- ఇదే మాట గత సెషన్‌లో కూడ చెప్పారు. గవర్నమెంట్‌కు చిత్తశుద్ధి లేదు. మూడు సార్లు వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. తెలంగాణా ప్రాంతాన్ని వాంటన్లీ నిర్లక్ష్యం చేస్తున్నారు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- సార్ ఒన్‌మినిట్..

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- ఇవ్వాళే డిస్కస్ చేయాలి. అన్ని రికార్డులు తయారుగా ఉన్నాయి.

**Mr. Speaker:-** The Second Adjournment Motion is given by Sarvasri P.Purushothama Rao, Ch.Rajeswara Rao, G.Mallesh, Ch.Vittal Reddy, Vanka Stayanarayana, P.Nageswara Rao and K.Subbaraju with regard to strike by APSRTC employees in Adilabad district. It has been disallowed. You can raise this during Zero Hour.

శ్రీ జి.మల్లేష్ (ఆసిఫాబాద్):- సార్ మొత్తం ఆదిలాబాద్ జిల్లా అంతా బంద్ అయిపోయింది.

**Sri K.R. Suresh Reddy:-** This is the third time we have given Adjournment Motion with regard to Telangana. It has been never allowed and discussions never took place.

**Mr. Speaker:-** I am coming to your point. I have already decided the date, time and everything. We are going to meet BAC today. I will tell in that meeting.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- లాస్ట్ టైమ్ ఎజెండాలో వచ్చిన తరువాత కూడ డిస్కషన్‌కు రాలేదు.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన రెడ్డిగారూ, ప్లీజ్....You were there in the BAC.

**Sri P.Janardhan Reddy:-** We have raised in the last BAC itself. అజెండాలో పెట్టినా కూడా డిస్కషన్‌కు రాలేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- చర్చకు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఇవ్వాళే పెట్టండి.

శ్రీ డి.నాగేందర్:- ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ స్పీచ్‌లో ఎక్కడా మెన్షన్ చేయలేదు.

**Mr. Speaker:-** What is this Nagender? I have decided the date and time also. I want to inform in the BAC. That's why BAC is going to meet at 12 0' Clock today.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- లాస్ట్ టైమ్ బి.ఎ.సి.లోనే డిస్కస్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన రెడ్డిగారూ మీరు వినడం లేదు, నేను ఆల్రెడీ డేట్ అండ్ టైమ్ ఫిక్స్ చేశాను. మీరు అర్థం చేసుకోవడం లేదు. ఎట్లా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హౌస్‌లో డిస్కషన్‌కు రాలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి. డేట్ అండ్ టైమ్ అన్నీ ఫైనలైజ్ చేశాను. బి.ఎ.సిలో ఫార్మల్‌గా చెప్పాలి కాబట్టి, ఈరోజు మధ్యాహ్నం 12గంటలకు బి.ఎ.సి. పిలుస్తున్నాను. మీకు నోటీసులు వచ్చే ఉంటాయి. నేను చెప్పిన రోజుకు డిస్కషన్‌కు రాకపోతే You do whaterver you want.

Question No.3341. Minister for Finance.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- సార్, (ఎ) ప్రశ్నకు సమాధానం (అవునండి). (బి) ప్రశ్నకు ....

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి:- సార్, రీజన్ వైజ్ చర్చకు ఎలౌ చేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఎట్లా డిస్కషన్‌కు ఎలౌ చేస్తారో చెప్పండి...

**Mr. Speaker:-** Please hear me. One way or the other, you want to stall the proceedings every day. This is not good.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇమ్మీడియేట్‌గా చర్చకు ఎలౌ చేయండి. మాకు అన్ని డిటేల్స్ ఇప్పించాలి. మీరు గవర్నమెంట్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. తెలంగాణా ప్రాంతంలో ఎంత డబ్బు కేటాయించారు., రాయలసీమకు ఎంత కేటాయించారు, కోస్తా జిల్లాలకు ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారో అన్ని వివరాలు ఇవ్వాలి.

**Mr. Speaker :-** I will tell the Government to give reply in detail.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- తెలంగాణాలో ఎన్ని పరిశ్రమలు పెట్టారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో అన్ని విషయాలు చెప్పాలి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఒక నిమిషం సార్... ప్లీజ్ స్పీకర్ సార్.

**Mr. Speaker:-** You don't hear me. What I have to do. Once I have categorically told. Ths is not good.

**Sri K.R.Suresh Reddy:-** This is the third time to have it disallowed. The Government is misleading on the issue.

మిస్టర్ స్పీకర్:- నేను ఎంతో క్యాటగిరికల్‌గా చెప్పాను. In the first BAC itself I have *suo motu* raised the issue.

శ్రీ పి.అశోక గజపతిరాజు:- బి ప్రశ్నకు సమాధానం....

**Sri K.R.Suresh Reddy:-** We want discussion region-wise.

**Mr. Speaker:-** I don't allow region-wise. I will put it as 'Backward Areas in the State.'. You discuss whatever you want. Once the Chair has categorically stated, it is not good on the part of the Members to insist like this. You should mind the time factor.

శ్రీ బి.వెంకటేశ్వరరావు (మధిర):- గతసారి జరిగిన బి.ఎ.సి. సమావేశంలో అందరూ పాల్గొన్న సందర్భంలో జిల్లాల వారీగా ఉన్నటువంటి పరిశ్రమలు, ఉద్యోగాలు, వనరులకు సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వాలని కోరాం. యునానిమస్‌గా అందరూ అడిగారు. ఆర్థికమంత్రి గారు వాటి వివరాలు అందిస్తామన్నారు. అందువల్ల దయచేసి గౌరవ సభ్యుల యొక్క ఆందోళన అర్థం చేసుకొని ఈ సమావేశంలోనే చర్చించే విధంగాచేయాలని కోరుతున్నాను.

**Mr. Speaker:-** I will tell the Government.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- సార్, మాకు ఒక సెకన్ ఇవ్వండి. వారికి ఇచ్చారు కదా. మాకు ఇవ్వండి మాట్లాడటానికి. మేము ఏమి తప్పులు చెప్పడం లేదు.....

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- సార్ ... వన్ మినిట్...

**Mr. Speaker:-** What is this?

**Sri P. Janardhan Reddy:-** One minute time.

**Mr. Speaker:-** You can discuss in detail, but not now.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్, తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కాబట్టి డిస్కస్ చేయాలని చెప్పడం జరిగింది. సార్, బి.ఎ.సి.లో మూడు సార్లు ఈ విషయమై చర్చించడం జరిగింది. చర్చ జరిగేక మాకు అంజెండాలో అందించడం జరిగింది. గవర్నమెంటు తరపున స్పందన లేదు. డీటెయిలు లేవు. తెలంగాణా ప్రాంతంలో పాపులేషన్ క్యాస్టువైజు యివ్వడం జరిగింది. తెలంగాణా ప్రజలు ఆందోళనకరంగా వున్నారు. నేను మనవి చేసేది, తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో కోస్తా ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలను రీజియన్ వైజు డిస్కషన్ పెట్టండి.

9.10 ఉ॥

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా 12 గంటలకు బి.ఎ.సి. మీటింగులో రాష్ట్రంలో వున్న బ్యాక్‌వర్డు ఏరియాలను గురించి చర్చించడానికి మనం టైము ఫిక్స్ చేద్దాం . లాస్టులో పెట్టాల్సిన అవసరం లేదు. లేకపోతే శనివారంనాడైనా పెట్టి, పూర్తిగా చర్చించే అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- విఠల్‌రెడ్డిగారు, నేను బి.ఎ.సి. మీటింగ్ వున్నదనే ఎనౌన్సు చేశాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- సార్ వన్ మినిట్ అనుమతివ్వండి సార్.

**Mr. Speaker :-** What do you say? No discussion on it

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- ఇది మూడుసార్లు చర్చకు వచ్చిన విషయం. ప్రభుత్వానికి నష్టం జరుగుతున్న సందర్భాలలో, ప్రాంతీయ ఆందోళనలుగా పరిణమించేముందు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా అన్ని పార్టీలను మీటింగ్‌కి పిలిచి వివరణ యిస్తే బాగుంటుంది.

**Mr. Speaker :-** I have made up my mind to bring it before the House. I have made it clear in the first BAC meeting. Today also,BAC is going to meet. You tell there.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- చర్చలు జరుగుతున్నాయి. కాని రిజల్టు ఏమిటి? సత్వరంగా చర్చలు తీసుకోకపోతే నష్టం ఎవరికి?

శ్రీఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి) :- 12 గంటలకు బి.ఎ.సి. మీటింగ్ వుంది. అది జిల్లాలవారీగా కావాలి. తెలంగాణాకు ఎవరైతే ద్రోహం చేశారో వాళ్లే ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు. కాంగ్రెస్ మెంబర్స్‌ను ఉదేశించి మీ వల్లనే అయింది.

(అంతరాయం)

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- లాస్ట్ టైము మీ పార్టీ వాళ్లు కూడా డిస్‌కషన్‌లో పార్టిసిపేట్ చేశారు.

(శ్రీ పి.జనార్ధనరెడ్డి, శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ డి.నాగేందర్ నిలబడి అందరూ ఒక్కసారిగా గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

**Mr. Speaker:-** I have made it clear.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వారు 10సంవత్సరాలనుంచి పరిపాలిస్తున్నారు. ఎట్లా చెబుతారు అన్యాయం జరిగిందని?

**Mr. Speaker:-** What will we do? I have categorically stated that I would bring it before the House. Please.

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఫైనాన్సు మినిస్టరు గారిని చెప్పమనండి.

**Sri. K.R.Suresh Reddy:-** They have also participated in the last discussions.

**Mr. Speaker:-** Suresh Reddy, what is this? You are an educated man.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీటంగు పెడితే తెలుస్తుంది ఎవరు అన్యాయం చేశారో.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- వివాదాలకు అతీతంగా చర్చకు అవకాశం యివ్వండి.

**Mr. Speaker:-** I respect the BAC. That's why I have announced it personally.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- పూర్తి డిబెయిల్సు యివ్వమనండి. హౌసులో ఎనౌన్సు చేయమనండి. జనార్ధనరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తెలంగాణా ప్రాంతం గురించి డిస్కషన్ పెట్టడం జరిగింది. వాళ్లల్లాగా దొంగల్లా వెనకకు పోలేదు.

**Mr. Speaker:-** It is my responsibility to bring it before the House.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీరు చెప్పేక మేము కూర్చోవడం జరిగింది. ఆయన అంటున్నాడు తెలంగాణా ప్రాంతానికి మేము అన్యాయం చేశామని.

(అంతరాయం)

**Sri P.Ashok Gajapathi Raju:-** You have rightly called for BAC meeting. Whatever discussions are taking place there, we will abide by them.

**Mr. Speaker:-** Already 15 minutes are over.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మీరు హెచ్చరించండి సార్. ఇర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీ మీద గౌరవం వుంది సార్. జిల్లాల వారీగా చర్చ చేద్దామని చెప్పమనండి.

**Mr. Speaker:-** 30minutes are over.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- మినిస్టరు గారిని చెప్పమనండి.

**Mr.Speaker:-** I am not allowing anybody. I have categorically stated that the disccussion on Backward Areas in the State would be brought before the House. Time and date will be fixed today.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- చంద్రశేఖర రెడ్డి గారు రికార్డుల్లోకి పోయారండి.

**Mr. Speaker:-** Because you are all stalling the House every day, we are losing 20 to 30 minutes every day.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- కాలం గడచిపోతోంది.

**Mr. Speaker:-** I will put the subject like this. "Backward areas in the State". I am repeating the same hundred times. If you want to discuss on area-wise, you can discuss.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- రీజియన్ వైజ్‌గా ఎందుకు డిస్కస్ చేయరు?

**Mr. Speaker:-** If you want to discuss region-wise, you can discuss. మీరు మాట్లాడవచ్చు. నేను మాత్రం 'బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఇన్ ది స్టేట్' అని మాత్రమే పెడతాను. Once assurance has been given by the Chair, it should be respected. It is my responsibility to see that the matter comes up for discussion before the House.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### వైపరీత్యాల సహాయ జాతీయ నిధి

71-

*3341- శ్రీ గాదె వెంకటరెడ్డి (పరుచూరు):- ఆర్థిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రస్తుతం ఇవ్వనున్న గ్రాంటుకు అదనంగా వైపరీత్యా సహాయ జాతీయ నిధికై 10వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కేటాయించిన మొత్తమెంత; అందుపై వ్యయమెంత?

ఆర్థిక శాఖమంత్రి (శ్రీ పి.అశోక గజపతి రాజు) :- (అ) అవునండీ.

(ఆ) విపత్తు సహాయ నిమిత్తమైన జాతీయ నిధి క్రింద 1996-97లో కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 163కోట్ల మొత్తం అందింది. సహాయ కార్యకలాపాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వైకాన్ని విడుదల చేసింది.

9.20 ఉ॥ డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డి (మైదుకూరు):- Speaker Sir, an amount of Rs.163 crores has been received అని మంత్రిగారు చెప్పారు. ఈ 163కోట్ల రూపాయలు ఏవిధంగా ఖర్చుచేశారు. దీనికి లెక్క ఉందా? 1989-90నేషనల్ ఫండ్ ఫర్ కలామిటీ ఈ రాష్ట్రానికి ఎంత రిలీజ్ చేశారు? ఏ విధంగా ఖర్చుపెట్టారు?

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, ఈ సంవత్సరంలోనే i.e. 1996-97 we have released an amount of Rs282.81 crores both under National Fund for Calamity Relief and Calamity Relief Fund. As on 31-01-1997, the Government has spent an amount of Rs. 269.52 crores. With regard to Calamity Relief Fund, it has been decided to release an amount of Rs.653.77 crores within a span of five years i.e. 1995-96 to 1999-2000, out of which the Government of India's contribution will be Rs.490.33 crores while the State Government's contribution will be Rs.163.44 crores. Again, with regard to National Fund calamity for family Relief, it has been decided to release an amount of Rs. 70 crores for the same period, out of which the Government of India's share will be of Rs.525.00 Crores, A.P.State Govenment's share will be of Rs.13.03 crores while other States share will be of Rs.161.97 crores.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- సర్, ఇందులో 163కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం నుండి అందింది. అది ఆయా కార్యకాలాపాలకు డిస్‌పర్స్ చేశామని అన్నారు. ఈ 163 కోట్ల రూపాయలు ఎక్కడెక్కడ ఖర్చుపెట్టారు. ఏ ఏ ప్రాంతాలలో దేనికోసం ఖర్చుచేశారు? కేంద్ర ప్రభుత్వం ఇచ్చినది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చుచేసింది, దాని వివరాలు ఏమిటి అని అడిగాము. మేము అడిగిన ఉద్దేశ్యం ఇందులో కనిపించడం లేదు. దానిని అర్థం చేసుకోకుండా ఒక పద్దు మాత్రమే చూపించారు. పూర్తి వివరాలతో సభ ముందు పెడితే బాగుంటుంది. దీనిపై విమర్శ కూడా వచ్చింది కాబట్టి ఫైనాన్స్ మినిస్టరు గారు దీని విషయంలో పూర్తి వివరాలతో సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

**Sri P. Ashoka Gajapathi Raju:-** Speaker Sir, through you I would like to submit that as on 31-01-1997 the State Government has released an

amount of Rs.282.81 crores towards cyclone relief and rehabilitation operations, out of which an amount of Rs.269.52 crores has been incurred. If the Hon'ble Members of this august House want to have more detailed information with regard to this, they are at liberty to get the same. But to read all those details, it will take lot of time, hence I will submit a detailed note to the Hon'ble Members.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ప్రకృతి వైపరీత్యాలు జరిగిన దానిగురించి సెంట్రల్ గవర్నమెంట్ నుండి 10వ ఫైనాన్స్ కమిషన్ తరపున 96-97 సంవత్సరానికి గాను 163 కోట్లు రిలీజు అయిందని అన్నాను 1996-97 సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాల వలన రాష్ట్ర ప్రజలు ఎంత నష్టపోయారు?

మిస్టర్ స్పీకర్:- దీనికి సెపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, 10వ ఫైనాన్స్ కమిషన్ గానీ, సెంట్రల్ గవర్నమెంట్ గాని ఎంత ఇచ్చారు. రాష్ట్రం ఎంత ఇచ్చింది? మనం నష్టపోయిన దానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఎంత సహాయం అడిగారు? ఎంత రిలీజ్ చేశారు. 282కోట్లు స్టేట్ గవర్నమెంట్ ఖర్చుచేసిందా? సెంట్రల్ గవర్నమెంట్ ఏమన్నా ఖర్చుచేసిందా?

**Sri P.Ashok Gajapathi Raju:-** Speaker Sir, though it is slightly different, I submit that approximately an amount of Rs.7,000 crores was estimated towards loss of properties during the recent cyclone in Andhra Pradesh. We may be marginally right or we may be marginally wrong. Again roughly an amount of Rs.1200 crores was sought from the Government of India. Besides that we are having a relief package and we are going to implement it.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, 7వేల కోట్లు నష్టం వస్తే, 12వేల కోట్లు అడిగితే ఎట్లా సార్? దీనివలన రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధి ఏమిటో అర్థ అవుతోంది.

**Mr. Speaker:-** Please don't provoke. If you want to ask anything, you please ask.

శ్రీ సి హెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ప్రభుత్వ అంచనాల ప్రకారం రాష్ట్రంలో తుఫాను వలన 7వేల కోట్లు నష్టం జరిగిందని స్పష్టమయిందా? కొంత ఎక్కువే ఉండవచ్చు. తుఫాను వలన ఏర్పడిన నష్టాలన్నీ వారు భర్తీ చేయలేరు. కేంద్ర ప్రభుత్వం నుండి కలామిటీ రిలీఫ్ ఫండ్, నేషనల్ ఫండ్ ఫర్ కలామిటీ అనే రెండు మార్గాల ద్వారా 282కోట్లు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా రాష్ట్ర నిధుల నుండి ఇందులో ఏమాత్రం ఖర్చుచేసింది. మన రాష్ట్రానికి పెద్ద కోస్టల్‌లైన్ ఉంది కాబట్టి, తరచు వచ్చే నేషనల్ కలామిటీలను ఎదుర్కోవడానికి నిశ్చితమయిన విధానం ఏర్పాటు చేయడానికి కేంద్రం నుండి కాకుండా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కాకుండా కలామిటీ రిలీఫ్ ఫండ్ కొరకు ఏదయినా ప్రణాళిక ఉందా? చేస్తున్నారా?

**Sri P. Ashok Gajapathi Raju**:- Speaker Sir, through you I would like to submit that this matter was already examined by the 10th Finance Commission and in this connection they have given some suggestions. If the assistance given by them is inadequate, we will try to improve it and there is no problem on that.

సత్నాల ప్రాజెక్టు సబ్ వర్క్సు

72-

*3602 -(ఎన్) - సర్వశ్రీ పి.పురుషోత్తమ రావు (సిర్పూర్) వై.కిష్టారెడ్డి (కల్వకుర్తి) ఆర్. దామోదర రెడ్డి (తుంగతుర్తి) :- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆదిలాబాద్ జిల్లాలోని సత్నాల ప్రాజెక్టు సబ్ వర్క్సును నాబార్డ్ నిధులతో చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కాంట్రాక్టర్లకు కేటాయించుటకై ఆ పనులను నియమములకు విరుద్ధంగా విభజించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, కారణము లెవ్వి; అందుకు బాధ్యులైన వ్యక్తులెవ్వరు?

భారీ మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు) :- (అ) అవునండి.

(ఆ) నాబార్డు క్రింద ప్రతిపాదించిన మిగిలిన పనులు, అధిక ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి.సాధారణ పద్ధతి ప్రకారం ఈ పనులను 7 ప్యాకేజీలుగా వర్గీకరించడం జరిగింది. అంతేగాని, వాటిని నిబంధనలకు వ్యతిరేకంగా విభజించడం జరుగలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. పురుషోత్తమ రావు:- అధ్యక్షా మంత్రిగారు (బి) ప్రశ్నకు సమాధానం ఇస్తూ, నిబంధనలకు వ్యతిరేకంగా విభజించడం జరగలేదని అన్నారు. ఈ సాతనాల ప్రాజెక్టు నాబార్డు నిధుల ద్వారా డిస్ట్రిబ్యూషన్ నెం 5 పనులకు సంబంధించి 60 లక్షల రూపాయలు మంజూరయిన మాట వాస్తవమా? ఇది కాక 0/0 నుండి 4/0 వరకు ఉన్న ప్యాకేజిని అక్కడి కంట్రాక్టరు ఇంటరెస్ట్‌తో సంబంధిత ఎస్.ఇ.ఇ.సర్కిల్‌షన్ తీసుకొని 5ప్యాకేజిలుగా స్ప్లిట్ చేసిన మాట వాస్తవమా? ఇంత జరిగినా కూడా మంత్రిగారి దృష్టికి రాలేదా. దాక ఫ్లాస్టరింగ్‌కు కావలసిన మెటీరియల్ సుమారు 10కిలోమీటర్ల దూరం నుండి తెచ్చినట్లు తెలిసింది. నాబార్డ్ మంచి ఉద్దేశ్యంతో డబ్బులు ఇస్తే దానిని సంబంధిత ఇంజనీర్లు, కంట్రాక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారు కాబట్టి వెంటనే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తారా? క్వారీల వద్ద బ్లాస్ట్ చేసిన రౌతులు వాడుతున్నారు కాబట్టి వానికి ఎటువంటి చర్య తీసుకొంటారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- గౌరవసభ్యులు అడిగిన పనులు ఇంతకు ముందే ప్రభుత్వ నిధుల ద్వారా జరుగుతున్న రెగ్యులర్ పనులు. నాబార్డు నిధులు వచ్చిన తరువాత పాత

పనులకు డబ్బులు చెల్లించడంతోపాటు కొత్తగా 7ప్యాకేజిలకు టెండర్స్ పిలవడం జరిగింది. వెంటనే అక్కడి పనులు పూర్తిచేసి రాబోయే జూన్ మాసం వరకు కాలువలు పూర్తిచేస్తే, 24వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశ్యం. క్వారీ గురించి చెప్పారు. దానికి వెంటనే సి.ఇ.ని పంపి ఎటువంటి లోటు వున్నా ఇమిడియట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.పురుషోత్తమరావు:- అధ్యక్షా, నాబార్డు నుండి డిస్ట్రిబ్యూషన్ 5కు 60లక్షలు శాంక్షన్ అయింది. దానిని స్ప్లిట్ చేసి నలుగురు కంట్రాక్టర్లతో పనిచేయించి పేమెంట్ ఇచ్చారు. ఇది స్పెసిఫిక్‌గా అడిగిన తరువాత సి.ఇ. ఎంక్వయిరీ చేస్తారని అనడం కాదు. మేము చెబుతున్నాము. ఇమిడియట్‌గా ఎస్.ఇని, ఇ.ఇని సస్పెండ్ చేయాలి. ఇంకా విచారణ చేయాల్సిన అవసరం లేదు.

9.30 ఉ॥ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఆ 4ప్యాకేజీలకు సంబంధించిన పనులు, వాటి వివరాలు, వాటి కాంట్రాక్టులు, వాటి పర్సంటేజ్, టెండర్స్‌లో వాళ్లకు వచ్చిన లోయస్ట్ అమౌంట్, ఫిగర్స్‌తో సహా వున్నాయి. గౌరవ సభ్యులకు అందజేస్తాము. ఇవి రెగ్యులర్ వర్క్స్. నాబార్డు రాకముందు చేపట్టబడిన పనులు. నాబార్డు లోన్ వచ్చిన తరువాత అది కూడా మెర్జ్ చేశాము. డబ్బులు పే చేశాము, పనులు జరుగుతున్నాయి. క్రొత్త పనులకు సంబంధించి నాబార్డు ఫండ్స్ ఎక్కడా దుర్వినియోగం కాకుండా పకడ్బందీగా చేసి, కంప్యూటరైజ్ చేసి, ఒక టైమ్ బాండ్ ప్రోగ్రామ్ క్రింద చేస్తున్నాము. ఆ రు.19.00లక్షలలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా ఖర్చు పెట్టి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.పురుషోత్తమ రావు:- సర్, నాబార్డు పైసలు వచ్చిన తరువాత స్ప్లిట్ చేసి టెండర్లు పిలవడం జరిగింది. నేను ఇది ప్రూవ్ చేయకపోతే మంత్రిగారు వేసే ఏ శిక్షకైనా తయారే. పాత పనులు కాదు, ఆన్ గోయింగ్ పనులు కాదు. నాబార్డు ఫండ్స్ వచ్చిన తరువాత లైనింగు కోసం స్ప్లిట్ చేసి కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగింది. ఇది వాస్తవం కాదా? నేను నా బార్డు పైసల గురించి అడుగుతున్నాను. స్టేట్ డబ్బుల గురించి కాదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఇంతకు ముందు నాబార్డు సహాయం రాకముందు చేసిన వర్క్స్ కూడా జరుగుతున్నాయి. నాబార్డు సహాయం వచ్చిన తరువాత, వాటికి కూడా నా బార్డు నిధుల నుంచి పే చేశాము. ఇప్పుడు క్రొత్తగా టెండర్లు పిలిచిన నాటికి నాబార్డు నుంచి వచ్చిన నిధులను స్ప్లిట్ చేయడం కాని డివైడ్ చేయడం కాని జరగలేదు. ప్యాకేజీలుగా నిర్ణయించాము, పనులు జరుగుతున్నాయి. నేను అదిలాబాదు వెళుతున్నాను. గౌరవ సభ్యులు కూడా రావచ్చు. ఎక్కడైనా అవకతవకలుంటే స్పాట్‌లో I will take action.

(శ్రీ పి.పురుషోత్తమ రావుచే అంతరాయం)

**Mr. Speaker:-** I have given you ample time to seek clarification.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా, క్యాటగారికల్‌గా ఛార్జ్ చేస్తున్నారు. నాబార్డు నుంచి మంజూరు చేయబడిన నిధులను స్ప్లిట్ చేసి పనులను ఇ.ఇ.గారు, సంబంధిత ఎస్.ఇ.గారు ఒక కాంట్రాక్టరుకు అప్పగించారని చెప్పారు. నాబార్డు నుంచి మంజూరు చేయబడిన నిధులను స్ప్లిట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వం యంత్రాగానికి

ప్రింటా? వారు చేశారా లేదా అనేది క్లియర్‌గా చెప్పండి. మన తెలుగు ఒప్పుకున్నారు [illegible] లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబడిన పనులకు బిల్లులను నాబార్డు నుంచి మంజూరు చేయబడిన నిధులనుండి చెల్లించడం జరిగిందని వారే స్వయంగా ఒప్పుకున్నారు. నాబార్డు నుంచి మంజూరు చేయబడ్డ నిధులను దుర్వినియోగం చేయడం జరుగుతుంది. కాదా చెప్పండి. మీరు దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయండి. కమిటీని వేసి విచారించండి

**Mr. Speaker:-** Hitherto there are several House Committees on different subjects.

(Interruptions)

Please take your seat.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, చినసొస్త్రి గారికి, పురుషోత్తమ రావుగారికి స్పెసిఫిక్‌గా, క్యాటగారికల్‌గా స్పష్టం చేస్తున్నాను. పనులు చేపట్టిన వర్క్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అక్కడి ఇ.ఇ లెవెల్‌లో టెండర్లు పిలవడం జరిగింది. తరువాత నాబార్డుకు పోస్ట్ చేశాము. నిధులు వచ్చాయి. దానికి టైనింగ్ ఏదీ జరిగి, జరిగిన పనులకు కూడా నాబార్డు అసిస్టెన్స్ నుంచి బిల్లులు పే చేశాము. మిగతా అమౌంట్‌కు పర్సెంటేజ్ వారీగా నాబార్డు కండిషన్ ప్రకారం టెండర్లు ఫైనలైజ్ చేశాము. పనులు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు ఎవరైనా ఏదైనా అక్కడ ఏమైనా అవకతవకలు జరిగినా, పొరపాట్లు జరిగినా చెప్పినట్లయితే అధికారుల మీద యాక్షన్ తీసుకుంటాము. పనులు పూర్తయ్యాయి. పేమెంట్స్ జరిగాయి.

(శ్రీ పి.పురుషోత్తమరావు చే అంతరాయము)

I am sorry. I have given you enough time to get clarification. You please sit down.

శ్రీ పి.పురుషోత్తమ రావు:- సర్, నేను స్పెసిఫిక్‌గా ప్రూవ్ చేస్తాను. నేను ప్రూవ్ చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమే. చర్య తీసుకోనందుకు నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ పి.పురుషోత్తమరావు, శ్రీ వై.కష్టారెడ్డి, వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్:- ఆయన రమ్మంటూ వుంటే మీరు వెళ్లవచ్చు కదా?

Question no.3310 is postponed at the request of the Member.

**EMBEZZLEMENT OF LOAN AMOUNTS IN OILFED**

74-

*3551-Q.- **Sarvasri Ch. Vengaiah (Cumbum) and G. Veerasiva Reddy (Kamalapuram)** :- Will the Minister for Agriculturebe pleased to state;

(a) whether it is a fact that the officials of Andhra Pradesh Oil seeds Growers Co-operative Federation (OILFED) had embezzled the loan amounts to be given to ryots on subsidy;

(b) whether any action has been taken against the officials who deprived the ryots of subsidy loans by giving the same to binami persons; and

(c) the amounts recovered out of the loans given to ryots by OILFED, the amount of loans sactioned to binami persons?

Minister for Agriculture (Sri. KVidyadhara Rao) :- (a) No Sir,

(b) Does not arise,

(c) Does not arise.

శ్రీ జి.వీరశివారెడ్డి:- అధ్యక్షా, ఆయిల్ ఫెడ్ సొసైటీలలో చాలా మొత్తాలు రైతుల పేరుతో, బినామీ పేర్లతో సొసైటీ అధ్యక్షులు, అందులో పనిచేసే అధికారులు కొన్ని కోట్ల రూపాయలు స్వాహా చేశారని పత్రికలలో కూడా వివరంగా వచ్చింది. దీనిమీద అప్పటి వ్యవసాయ శాఖా మంత్రి ఎస్ వి.సుబ్బారెడ్డి గారికి ఒక రిప్రజెంటేషన్ కూడా నేను ఇచ్చాను. అయితే మంత్రిగారి జవాబు చాలా దారుణంగా వుంది. ఎక్కడా ఏమాత్రమూ బినామీ జరగలేదనే విధంగా ఇచ్చారు. ఈ ఆయిల్‌ఫెడ్ సొసైటీలో ప్రెసిడెంట్ చేతిలో పుస్తకాలు పెట్టుకుని ఆ లిస్టు తయారు చేసుకుని వెళ్ళి ఆ లోన్స్ అన్ని తెచ్చుకుని స్వాహా చేశారు. ఈ ఆయిల్ ఫెడ్ సొసైటీలకు బోర్డు వుండదు, ఆఫీసూ ఉండదు. కేవలం కాగితాల మీద, పుస్తకాల మీద నడుస్తూ ఉంటుంది. కడపజిల్లాలో కొన్ని సొసైటీల గురించి నేను స్పెసిఫిక్‌గా ఇచ్చాను., ఎక్కడా జరగలేదని మంత్రిగారు చెప్పారు. నేను స్పెసిఫికగా ఇంతకు ముందు ఇచ్చాను. నేను కంప్లయింట్ ఇచ్చినప్పటికీ, ఎక్కడా ఏ మాత్రమూ బినా జరగలేదని చెప్పారు. మొత్తం పత్రికలలో సీరియల్‌గా 2, 3 రోజులు వచ్చాయి. ఎన్ని కోట్ల రూపాయలు రైతులకు అప్పులు ఇచ్చారు, ఎన్ని కోట్లు వసూలు చేశారు. లేకపోతే ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసి వివరంగా చెప్పించండి.

శ్రీ కె. విద్యాధరరావు :- క్వశ్చన్ చూడండి సార్. Whether it is a fact thatthe officials of A.P. Oil Seeds Growers Co-operation Federation had embezzled the loan amounts to be given to ryots on subsidy? ఎ.పి. ఆయిల్ ఫెడ్ అధికారులు ఎంబెజిల్ చేశారా అనేది క్వశ్చన్. వారు అనేది సొసైటీలో మిస్ అప్రాప్రియేట్ చేశారని అన్నారు. స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేశానని అన్నారు. Question pertains to the officials of Oil Seeds Growers Co-Operation Federation. కాని ఇక్కడ వారు అన్నట్లు to clear his apprehension loans will be given from DCCBs. Iwould like to submit through you to this august House that this question is rightly answered. లోగడ గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డిగారు క్వశ్చన్ వేస్తే - కడప జిల్లాల్లో రెండు సొసైటీలలో మిస్ - అప్రాప్రియేషన్ జరిగిన మాట వాస్తవం. But this is nothing to do with that question.

9.40 ఉ॥ కడప జిల్లాలో జిల్లెళ్ళకు సంబంధించి రామసుబ్బారెడ్డి, గొల్లపల్లిలో వెంకటరెడ్డి ఉన్నారు. వెంకటరెడ్డి బౌన్స్ అయినచెక్ ఇచ్చారు. అది రికవరీఅయ్యింది. రామసుబ్బారెడ్డి మీద కోర్టులో కేసుపడితే ఆయన అప్పీల్‌కి వెళ్ళారు. అది సబ్ జ్యుడీస్ అయ్యింది.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్) :- మంత్రిగారు సమాధానం చెప్పారు. పేరిరెడ్డిగారు చెప్పినట్లుగా అదిదారుణంగా, ఘోరంగా ఉంది. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వేరుశనగ దాదాపు 17 లక్షల ఎకరాలలో పండిస్తున్నారు. ఆయిల్‌ఫెడ్ రైతులకిచ్చే సబ్సిడీలు కాజేసింది. నేను మంత్రిగారిని సూటిగా అడగదలచాను. గతంలో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన షణ్ముఖరెడ్డిపైన అనేక అవినీతి ఆరోపణలు చేసినట్లు వస్తే ఆయనను విచారించి చర్య తీసుకున్న మాట వాస్తవమా, కాదా? అదే విధంగా ఆయిల్‌ఫెడ్‌లో జరుగుతున్న కోట్లాది రూపాయల గోల్‌మాల్ మీద ఇప్పటికయినా ప్రభుత్వం ఒక సీనియర్ అధికారిని పంపించి విచారణ జరిపిస్తుందా?

మిస్టర్ స్పీకర్ :- మీ దగ్గర సమాచారం ఉంటే పాస్ చేయండి.

**Sri K. Vidyadhara Rao :-** Sir, it is nothing pertaining to this question. His question is totally different Sir. I have the information but it is nothing to do with it.

కల్లుగీత కార్మికుల సహకార సంఘాలు

75-

*3092 శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం) :- మద్యనిషేధ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపేదరా :

(అ) రాష్ట్రంలో, సంపూర్ణ మద్యనిషేధం విధించిన పిమ్మట ఏవైనా కల్లుగీత కార్మిక సహకార సంఘాలు ఏర్పడినవా; అయినచో, వాటి సంఖ్యఎంత;

(ఆ) కల్లు కల్తీ జరుగుచున్నదా; అయినచో, గత మూడు సంవత్సరాలలో నమోదు చేసిన కేసుల సంఖ్య ఎంత?

మధ్యనిషేధ శాఖమంత్రి (శ్రీ ఎన్. రఘురాం) :- (అ) అవునండి, రాష్ట్రంలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టిన తర్వాత, అదనంగా 134 కల్లుగీత కార్మికుల సహకార సంఘాలు ఏర్పాటయ్యాయి.

(ఆ) గత మూడు సంవత్సరాలలో 1433 కేసులు నమోదయ్యాయి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు రాష్ట్రంలో మద్యపాన నిషేధ చట్టం పూర్తి స్థాయిలో అమలులో వచ్చిన తరువాత 134 తాడి సహకార సంఘాలకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. ఈ 1996-97 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కల్లుగీత సహకార సంఘాలకు, సొసైటీలకు లైసెన్సులు ఇవ్వడంలో నిషేధం విధించడంతో కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పడిన గ్రామాల్లో గీత కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞాపనా పత్రాలు ఇచ్చినా కూడా వారు ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి వాస్తవమా, కాదా? ముఖ్యంగా పట్టణాలలో హైదరాబాదు, సికింద్రాబాదులలో, జిల్లా కేంద్రాలలో సహకర సంఘాలను

విడదీయడం ద్వారా సంఘ సభ్యుల మధ్య మనస్పర్థలు పెంచి వారితో వారికే తగాదాలు సృష్టించడానికి అవకాశం కల్పించిన మాట నిజం. అది వాస్తవమా, కాదా? ఒక్క సహకార సంఘం ఉంటే ఆ ఒక్క సహకార సంఘం సక్రమంగా పని చేసే విధంగా చర్య తీసుకోమనండి. ఒక పట్టణంలో ఒకరికి మించి అదనంగా సహకార సంఘాలకు లైసెన్సులు ఇవ్వడం ద్వారా సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు కలగజేస్తున్నారా, లేదా? దేవేందర్‌గౌడ్‌గారు రెవెన్యూ శాఖామాత్యులు. వారికి ఈ ఇబ్బందులన్నీ తెలుసు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక్క సహకార సంఘం ఉంటే సభ్యుల మధ్య అభిప్రాయభేదాలు కల్పించడానికి 3 సెపరేట్ లైసెన్సులు ఇచ్చారు. ఈ విషయంలో అభిప్రాయభేదాలు కల్పిస్తున్నారు. పట్టణ కేంద్రాలలో అవసరం లేకున్నా కొత్త లైసెన్సులు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన గ్రామాల్లో కొత్తగా లైసెన్సులు కావాలని సంఘ సభ్యులు దరఖాస్తు పెడితే వారికి లైసెన్సులు ఇవ్వమనండి

శ్రీ ఎన్. రఘురాం :- 134 కల్లుగీత కార్మిక సహకార సంఘాలకు లైసెన్సులు ఇచ్చామని చెప్పాము. అయితే 1994-95, 95-96 ఎక్సైజ్ పాలసీలో బైఫరికేషన్ అనేది ప్యారా 2, 4 ప్రకారం ఏ గ్రామంలో అయినా టి.టి.సి.ఎస్. ఉంటే వాటి ద్వారా షాప్స్‌కి లైసెన్సులు పొందవచ్చునని ఉంది. అట్టి షాప్స్‌కి చెట్లు అలాట్ చేసి రేటు నిర్ణయించడం జరిగింది. దీనిని ఒక గ్రామ గ్రూప్‌గా భావించడం జరిగింది. అట్టి సొసైటీలో మెంబర్స్ సెపరేట్ టి.టి.సి.ఎస్. కావాలంటే అట్టి గ్రామీణ కార్యక్రమానికి రెండు కి.మీ. దూరంలో అంటే గ్రామ శివారులో సెపరేట్ టి.టి.సి.ఎస్. ఏర్పాటు చేయవచ్చునని, ఆ విధంగా చేసే ముందు జిల్లా కలెక్టర్ రెకమెండేషన్స్ పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. 1996-97 ఎక్సైజ్ పాలసీకి సంబంధించి సంఘ నాయకులందరితో చర్చించిన తరువాత ఈ ప్రొవిజన్, ఈ కండీషన్‌ని ఈ పాలసీ నుండి తీసివేయడం జరిగింది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- గ్రామీణ ప్రాంతాలలో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన చోట్ల కొత్తగా టి.టి.సి.ఎస్.లు ఇవ్వడంలేదు. పట్టణ కేంద్రాల్లో బైఫరికేషన్ అవసరంలేకున్నా బైఫరికేట్ చేసి అవినీతికి తావు కల్పించడమే కాకుండా సంఘ సభ్యుల మధ్య అభిప్రాయభేదాలు కల్పించడానికి అవకాశం కల్పిస్తున్నారా, లేదా?

శ్రీ ఎన్. రఘురాం :- సొసైటీ సభ్యుల మధ్య అభిప్రాయభేదాలు తీసుకురావడంలో ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఏమీ లేదు. ఆ సొసైటీలో ఉన్న 50 శాతం పైగా సభ్యులు కోరినట్లయితే బైఫరికేషన్ చేయడానికి యాక్ట్‌లో ప్రొవిజన్ ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, అధ్యక్షా ..

మిస్టర్ స్పీకర్ :- యాక్ట్‌ని ఛేంజ్ చేయలేదు. కృష్ణయాదవ్‌గార్కి ఛాన్స్ ఇచ్చాను.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) :- ఎవరయినా ఈ టి.టి.సి.ఎస్.లో సభ్యత్వం కావాలని అర్జీలు ప్రభుత్వానికి ఏమయినా పంపించారా? ఈ మధ్య హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల్లో కొన్ని వంచల పేద కుటుంబాల వారికి అన్యాయం జరిగింది. మెంబర్స్‌గా అర్జీలు పెట్టినా అధికారులు పట్టించుకోవడంలేదు. అధికారులకు చెప్పడం జరిగింది. హైదారబాదు, సికింద్రాబాద్‌లో ఎన్ని సొసైటీలు ఉన్నాయి. అందులో సరయిన సభ్యులు ఉన్నారా, లేదా? పేద

వర్గాల వారికి అన్యాయం జరిగిన మాట వాస్తవమా? అర్జీలు ఇచ్చిన వారిని మెంబర్స్‌గా చేసుకుంటారా అనేది మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ ఎన్. రఘురాం :- హైదరాబాదులో ఉన్న సొసైటీల్లో అర్జీలు రావడం జరుగుతోంది. అవి పరిశీలనలో ఉన్నాయి. రెండు నెలల సమయంలో అన్నింటిని పరిశీలించి ఆ సభ్యులు జెన్యూన్ అయితే వారికి సభ్యత్వం ఇవ్వడానికి వీలవుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- గతంలో టి.ఎఫ్.టి. అనేది ఉంది. తక్కువ చెట్లు ఉన్న దగ్గర సహకార సంఘాలు పెట్టలేని చోట్ల గీసుకునే వారికి తాటిచెట్టు అనేది ఉంది. ఇప్పుడు ఆ విధానం ఎత్తివేశారా? ఆ విధానం ఎత్తివేయన్లయితే పార్టీ పరంగా పంచాలనే అవసరం ఉందా? నా నియోజకవర్గంలో చిన్నావులు అనే గ్రామం ఉంది. ఐదుగురు సభ్యులున్నారు. గుర్తించారు. అక్కడున్న అసిస్టెంట్ కమీషనర్ పక్షపాతంగా ఇంకో పార్టీకి చెందిన వారొకరు ఉన్నారని సగము ఇస్తామన్నారు. ఆ విషయంలో నేను మాట్లాడాను. కమీషనర్‌కి వ్రాసాను. కమిషనర్ చాలా స్పష్టంగా చెప్పారు. ఎవరి పేర్లయితే నమోదు కాబడ్డాయో వారికి మాత్రమే ఇవ్వాలి కాని వేరే వారికి ఇవ్వవద్దని అన్నారు. అయినా ఇప్పటికీ అక్కడ ఒత్తిడి జరుగుతోంది. మంత్రి గారి ప్రమేయం ఉందనే ఇది జరుగుతోంది. నేను మంత్రిగారిని అడగదలచుకొన్నాను. ట్రీ ఫర్ టాపర్, గీసుకునే వారికే చెట్టు. అలాంటప్పుడు పార్టీపరంగా పంచే పద్ధతి ఉందానేది తెలియచేయమనండి.

శ్రీ ఎన్. రఘురాం :- గౌరవ సభ్యులు మంత్రిగారి ప్రమేయం ఉందని అన్నారు. నా దృష్టికి ఇది ఇంతవరకూ రాలేదు. ట్రీ ఫర్ టాపర్ స్కీమ్ ఉంది. రాష్ట్రంలో సొసైటీలతోబాటు ఇది కూడా ఇవ్వడం జరుగుతోంది. వెంకటేశ్వరరావుగారు ఏదైనా సొసైటీకి సంబంధించి స్పష్టంగా నా దృష్టికి తీసుకువచ్చినట్లయితే సదరు అధికారులతో మాట్లాడి అక్కడున్న అవకతవకలను తొలగిస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు ఈ కల్తీ కల్లు విషయానికి సంబంధించి గత మూడు సంవత్సరాలలో 1,433 కేసులు నమోదయ్యాయని చెప్పారు. అయితే దీనికి సంబంధించి ఎంత మంది ఈ కల్తీ కల్లు తాగి చనిపోయారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఏమయినా సహాయం అందిందా? ఎవరయితే అమ్మినారో వారి మీద

9.50 ఉ॥ ఇంతవరకూ ఏ చర్యలు తీసుకున్నారు? ఈ సహకార సంఘాలలో కల్లు దుకాణాలు కేటాయించే విషయంలో ఒకే గ్రామంలో రెండేసి సొసైటీలు పెట్టుకొని ఒక దానికి అలాట్‌మెంట్ చేస్తే బదులు మరొక దానికి కేటాయించడం జరిగిందని హైకోర్టు తీర్పు చెప్పడం జరిగింది. ఇటువంటివి జరుగుతున్నప్పుడు మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు. అలా హైకోర్టు తరపు నుంచి వచ్చిన కేసులెన్ని? ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది?

శ్రీ ఎన్. రఘురాం :- అధ్యక్షా, కల్తీకల్లుకి సంబంధించి 1433 కేసులు పెట్టబడినవి అని ముందే చెప్పాను. ఇందులో 1994-95కిగాను 406 షాపులను, 1995-96కిగాను 375 షాపులను సస్పెండ్ చేయడం జరిగింది. క్యాన్సిలేషన్ విషయానికి వస్తే 1994-95వ సంవత్సరానికి 181

షాప్స్‌ని, 1995-96కి 33 షాప్స్‌ని క్యాన్సిల్ చేశాము. మిగిలినవి కేసులు జరుగుతున్నాయి. అవి ప్రూవ్ అయిన పిదప క్యాన్సిల్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- అధ్యక్షా, కల్తీకల్లు తాగి చనిపోయిన వారు ఎంత మంది? బోగస్ సొసైటీల పర్మిషన్ గురించి అడిగాను. కాని మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ ఎన్. రఘురాం :- కల్తీకల్లు తాగి చనిపోయిన వారి కేసులు రిపోర్టు కాలేదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- అడిగిన దానికి తప్పుడు సమాచారం ఇస్తే ఎలా? ఎంత మంది చనిపోయారో ప్రభుత్వం వద్ద రిపోర్ట్ లేకపోతే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఈ లోపు వెరిఫై చేసుకోండి. చెవుతారు. మీరు కూర్చోండి. బద్దం బాల్‌రెడ్డి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి కార్వాన్ :- అధ్యక్షా, సిటీలో చాలా బోగస్ సొసైటీలు ఉన్నాయి. కల్లు, గీత కార్మికులకు మెంబర్‌షిప్ ఇవ్వంకుడా, రౌడీ, గుండాయిజం చేస్తే వారికి ఇస్తున్నారు. ఈ సందర్భంగా నా నియోజకవర్గంలో ఒక హత్య కూడా జరిగింది. బోయిగూడ కమాన్‌లోని అఫ్జల్‌సాగర్‌నాలాలో ఒక ట్యాడి షాప్ ఉంది. సీతారాంబాగ్ నివాసి ఒకతను అది బోగస్ సొసైటీ అని చెప్పి రిప్రజంట్ చేస్తే నేను అప్పటి మద్యనిషేధం శాఖ మంత్రి అయిన శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గార్కి చెప్పడం జరిగింది. ఎవరైతే బోగస్ సొసైటీ అని నాకు చెప్పాడో ఆ వ్యక్తిని కొంత మంది మొహింజాయ్ మార్కెట్ వద్ద హత్య చేశారు. ఆఫ్జల్‌సాగర్‌నాలాలో ఉన్న ట్యాడీ షాప్ నదుపుతన్న వ్యక్తిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. హంతకులను పట్టుకోలేదు. ఆ చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వలేదు. ఇటువంటి బోగస్ సొసైటీలను రద్దు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు.

శ్రీ ఎన్. రఘురాం :- ఎవరైతే జన్యూన్ మెంబర్స్ ఉన్నారో వారికి సభ్యత్వం ఇవ్వడంలో ఎటువంటి అభ్యంతరము లేదు. సభ్యులు మా దృష్టికి స్పెసిఫిక్ ఇష్యూలు తీసుకు వస్తే వారికి సభ్యత్వం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. పోలీసులతో అధికారులు కుమ్మక్కై పోయారు.

మిస్టర్ స్పీకర్ :- మీరు టోటల్‌గా డిటేల్స్ అన్నీ వారికి ఇవ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : నేను ఇది వరకే ఇచ్చాను. ఇంతవరకు చర్యలు తీసుకోలేదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి (జనగాం):- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న మొత్తం సొసైటీలు ఎన్ని? పట్టణ ప్రాంతాలలో చాలా వరకు బోగస్ సంతకాలతో అప్లయి చేసుకొన్న వారికి ఇస్తున్న మాట వాస్తవమా? వరంగల్, జనగాం సొసైటీలలో వాస్తవ సభ్యులు లేరని ఇచ్చారు. దీని విషయమై తీసుకొన్న చర్యలు ఏమిటి? ఇటువంటి సొసైటీలు ఉన్న చోట రద్దు చేయడానికి చట్టంలో ఏమైనా ప్రొవిజన్ కల్పించారా?

శ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ):- అధ్యక్షా, గతంలో ఎక్కడైతే సారా కొట్లు ఉండేవో అక్కడే కల్లు దుకాణాలు అనేక చోట్ల వెలిసినాయి. మీరు కేసులు నమోదు చేశారనీ, లైసెన్సులు రద్దు చేశారని చెప్పారు. ఇన్ని కేసులు నమోదు చేసినా శిక్షలు ఎంతవరకు పడ్డాయి? శిక్షలు వేసి కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు? 'గీసే వాడికే చెట్టు' అని గతంలో ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఆ పథకం అమలు చేయడానికి కావలసిన చర్యలు ఏమైనా తీసుకొంటున్నారా?

శ్రీమతి పి.భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, రాష్ట్రంలో మద్యనిషేధం చట్టం తీసుకువచ్చారు. తరువాత ఈ కల్లు, గీత కార్మికులకు కాకుండా బోగస్ సొసైటీలను ఏర్పాటు చేసి మద్యాన్ని ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని మళ్ళీ కల్లు రూపంలో అమ్మిస్తున్నారు. ఇది ప్రభుత్వంకి తెలుసా? తెలీదా? కల్తీ కల్లు అమ్ముతూ ఉంటే ప్రభుత్వానికి తెలిసి కూడా పట్టించుకోకపోవడం వల్ల అనేకమంది చనిపోయారు. మృతుల సంఖ్య ప్రభుత్వానికి తెలియకపోతే ఎట్లా? నష్టపరిహారం ఆయా కుటుంబాలకు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ లెక్కలే లేవని మంత్రిగారు అనడం హాస్యాస్పదంగా ఉంది.

శ్రీ ఎన్.రఘురాం:- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ కల్తీ కల్లు త్రాగి ఎంత మంది చనిపోయారని అడిగారు. ఇంతవరకు ఆ విషయంలో మాకు సమాచారం లేదు. పేపర్‌లో రెండు, మూడు చోట్ల జరిగిందని చూశాము. ఇంక్వయిరీ జరుగుతోంది. ఏవిధంగా అనేది విచారణ జరిగిన తరువాత దానిపైన చర్యలు తీసుకొంటాము. బోగస్ సొసైటీలు ఏవైతే ఉన్నాయో వాటిని సరిదిద్దడానికి ఈ యాక్ట్‌లో బైఫర్కేషన్ ప్రొవిజన్ గురించి ఇవ్వడం జరిగింది. కలెక్టర్ గార్ని చూడమని చెప్పడం జరిగింది. కలెక్టర్ గారి నివేదిక చూసి ఎవరైతే వృత్తిపరంగా జీవిస్తున్నారో వారికే ఈ మెంబర్ షిప్ ఇవ్వడం జరుగుతుంది. అదే ప్రభుత్వ విధానమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఇంతకు ముందే ప్రభుత్వానికి కొన్ని విషయాలు తెలియజేశామని చెప్పారు. బోగస్ సొసైటీల విషయం నేను స్వయంగా పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాను.

10.00 ఉ॥ శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి:- 1433కేసులు నమోదు అయ్యాయి అన్నారు. అంటే కల్తీ కల్లు త్రాగి మరణించారా? అలా మరణించడం మూలంగా అన్ని కేసులను నమోదు చేశారా? మరి వారికి ఏరకంగా ఆర్థిక సహాయం చేశారో వివరాలు తెలుపుతారా?

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధం వల్ల అధికారంలోకి వచ్చింది. ఆవిషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ కల్తీ కల్లు వల్ల ఎంతమంది చనిపోయారని ప్రశ్నిస్తే, మంత్రిగారు 1433కేసులు నమోదు చేశారన్నారు. ఎంతమంది చనిపోయారంట, 2లేక మూడు కేసులు అవి కూడా పేపర్లో చూశామంటున్నారు. అంటే ఈ విషయంలో ప్రభుత్వానికి ఎంత ఇర్రెస్పాన్సిబిలిటీ వుందో చూడండి. ఇంకో విషయంలో చూస్తే, కూకట్‌పల్లిలో ఒక బోగస్ కల్లు దుకాణానికి పోయిన ఎక్సైజ్ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి డబ్బులు తీసుకుని పర్మిషను యిప్పించారని హైకోర్టు కూడా జడ్జిమెంటు యిచ్చింది. మరి దాని మీద మీరు ఏ నిర్ణయం తీసుకున్నారు? ఏమి చర్య చేపట్టారు? వాటిని గూర్చి వివరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.అశోక గజపతి రాజు:- అప్పుడు జరిగింది ఫాల్స్ అని ప్రూవ్ కూడా అయింది. దానిని మళ్లీ యిప్పుడు రైజ్ చేయడం సబబు కాదు.

శ్రీ ఎన్.రఘురాం:- ఈ కల్తీ కల్లు విషయంలో 1433కేసులు బుక్ అయ్యాయని నేను ఇందాకే చెప్పాను. కొంతమంది షాపర్స్‌ను సస్పెండు చేశాము. కొన్ని షాప్స్‌ను కాన్సిల్ చేయడం జరిగింది. ఇంతవరకు ఈ కల్తీ కల్లు వల్ల చనిపోయిన రిపోర్టు మాకు రాలేదు. ఈ ప్రభుత్వం ఈ విషయంలో ఇర్రెస్పాన్సిబుల్‌గా లేదు. అలా ఉన్నట్లయితే ఈ 1433కేసులు బుక్ అయ్యేవికావు. కనుక గౌరవసభ్యులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

వాణిజ్యపరంగా ఆచరణ సాధ్యమైన సేవలకు ప్రపంచ బ్యాంకు రుణం

76-

*3116 - సర్వశ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (రాపూరు), జి. విజయరామారావు (గజ్వేల్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) గిరాకీ, సరఫరాల మధ్య అగాధాన్ని పూడ్చుటకై వాణిజ్యపరంగా ఆచరణ సాధ్యమైన సేవలను అభివృద్ధి పరచుటకు రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సిద్ధపడి ఉన్నట్లయితే ప్రపంచ బ్యాంకు రుణమిచ్చుటకు సంసిద్ధంగా ఉన్నదని ప్రపంచ బ్యాంకు సీనియర్ ఎనర్జీ ఎకనమిస్ట్ 17-6-1996న పత్రికల ద్వారా ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, పైన పేర్కొన్న ప్రయోజనం నిమిత్తం ప్రపంచ బ్యాంకు నుండి రుణాన్ని కోరాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వమునకు కలదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ, ఆ) రాష్ట్రంలో పవర్ సెక్టార్ రిఫార్మ్ ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకునుండి ఆర్థిక సహాయాన్ని పొందే విషయంలో అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంకు (ఐ.బి.ఆర్.డి.-ప్రపంచ బ్యాంకు) అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్

సంస్థ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రపంచ బ్యాంకు సహాయం పొందడం కోసం లాంఛన ప్రాయమయిన అభ్యర్థనను 23-10-1996 తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుండి జారీ చేయడం జరిగింది. కర్నాటక, రాజస్తాన్. ఉత్తర ప్రదేశ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఇప్పుడు ఇలాంటి ప్రతిపాదనలు ఐ.బి.ఆర్.డి. పరిశీలనలో వున్నట్లు కూడ తెలుస్తున్నది. అంతేకాకుండా, గుజరాత్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఇదేవిధమయిన రిఫార్మ్ ప్రాజెక్టుకు నిధుల కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకును సంప్రదించింది.

(Interruption by Congress and CPI Members)

**Sri K.R.Suresh Reddy:-** Sir, it is an important question. We request you to postpone it.

**Mr. Speaker:-** The Question is postponed.

మెదక్ జిల్లా, హతినూర్ ఐ.టి.ఐ.లో దళిత విద్యార్థులకు శిక్షణ

77-

*3560- సర్వశ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి, జి. విజయరామారావు, ఎస్.వెంకటేశ్వరరావు, సి.కృష్ణయాదవ్, బి. సత్యానందరావు (కొత్తపేట), కె. సదాశివరెడ్డి (సంగారెడ్డి), సిహెచ్.రాజిరెడ్డి, కె.విశ్వనాధం (బుగ్గారం):- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా?

(అ) మెదక్ జిల్లా, హతినూర్ లోని ఐ.టి.ఐ.లో దళిత విద్యార్థులకు సరైన శిక్షణ లేనందువలన తీవ్రమైన ఆందోళనకర పరిస్థితి నెలకొన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఆ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖవారు ఉపకార వేతనాన్ని చెల్లిస్తున్నప్పటికీ వారికి భోజన సదుపాయాలు సమకూర్చని విషయం కూడా వాస్తవమేనా;

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.శ్రీహరి) :- (అ) లేదండీ.

(ఆ) విద్యార్థులు తమ స్వంత ఏర్పాట్లు చేసుకోవడానికి వీలుగా, సంబంధిత ప్రిన్సిపాళ్ళ ద్వారా, సాంఘిక సంక్షేమశాఖ, విద్యార్థులకు నేరుగా స్టయిఫండ్‌లను చెల్లిస్తున్నందున 3-10-96వరకు ఉపాధి కల్పన, శిక్షణ శాఖ విద్యార్థులకు ఎలాంటి బోర్డింగు సదుపాయాన్ని సమకూర్చలేరు.

(ఇ) షెడ్యూలు కులాల వారి కొరకైన అన్ని నైవాసిక సంస్థలను ఒకే యాజమాన్యం క్రిందకు తీసుకు వచ్చే నిమిత్తం, అటువంటి సంస్థలన్నింటిని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సంఘం నియంత్రణ క్రిందకు బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారంగా, హతినూరులోని నైవాసిక ఐ.టి.ఐ. పరిపాలనా నియంత్రణలను, మరో మూడు ఆర్.ఐ.టి.ఐ.లతో పాటు అంటే, నాగార్జునసాగరులోని బాలరు ఆర్.ఐ.టి.ఐ., మహబూబ్‌నగర్, కడపలలోని బాలికల ఆర్.ఐ.టి.ఐ.లతోపాటు, 3-10-96 తేది నుండి, 3-10-96 తేదీగల

ఎల్.ఇ.టి.ఎఫ్ (ఇ.హెచ్.పి.ఎ 2) శాఖ ఎం.ఎస్.నెం.42 జి.ఓ. ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సంఘం పరిపాలనా నియంత్రణ క్రిందకు బదిలీ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయం సంతోషించతగ్గదే. అయితే అసలే నిధుల కొరత వుంది. మరి ఈ నిధులను కేటాయించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. వెంటనే నిధులు రిలీజ్ చేసేందుకు తగు ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, ఈనాలుగు రెసిడెన్షియల్ ఐ.టి.ఐ.లలో బోర్డింగు సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణా సదుపాయాలు సరిగా లేవని గమనించిన ప్రభుత్వం 34లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ నాలుగు రెసిడెన్షియల్ ఐ.టి.ఐ.లు హత్నూరు, నాగార్జున సాగర్, మహబూబ్ నగర్, కడపలలో ఏర్పాటు చేయడం జరిగింది.

**Mr. Speaker:-** Question No.3601 postponed at the request of the Member.

లొద్ది మట్టు ఎత్తిపోతల పథకం

79-

*3869 (ఇ)- సర్వశ్రీ ఎస్. విశ్వనాథం, జి.విజయరామారావు, ఎస్.వెంకటేశ్వరరావు, బి. సత్యానందరావు:- చిన్నతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మంజూరైన తరువాత లొద్దిమట్టు ఎత్తిపోతల పని చాలా కాలంగా పెండింగ్‌లోనున్నదా;

(ఆ) అయినచో, దానిని ఎప్పటిలోగా పూర్తి చేసెదరు; ఆప్రాజెక్టు వ్యయమెంత?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ, ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ లిమిటెడు వద్ద గాని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రిందగాని లొద్ది మట్టు ఎత్తిపోతల సాగునీటి పథకం కోసం ప్రతిపాదన ఏదీ లేదు. అయినప్పటికీ, కండ్లపల్లి, గంగసాగర్, మంగేల, చిత్రవేనిగూడెం, తల్లా ధర్మారం, కామ్నూర్, చర్లపల్లి గ్రామాలలోని 80శాతం ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు ప్రయోజనం కల్పించేందుకు, 3,500 ఎకరాల ఆయకట్టుతో, కరీంనగరు జిల్లా, సారంగపూర్ మండలం, చర్లపల్లి గ్రామంలోని లొద్ది మట్టు వద్ద కొత్త చెరువును ఏర్పాటు చేయాలని పేర్కొంటూ, గౌరవనీయులయిన బుగ్గారం శాసనసభ నియోజక వర్గపు శాసన సభ్యుడు శ్రీ ఎస్.విశ్వనాథం గారు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. కరీంనగరులోని స్పెషల్ ఇన్వెస్టిగేషను డివిజను ఈ విషయం గురించి దర్యాప్తు జరిపింది. ప్రతిపాదిత చిన్న తరహా సాగునీటి చెరువు ఆయకట్టు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కమాండులోని ఆర్.వి.ఎల్.బి.నెం.53-12 ఎల్ డిస్ట్రిబ్యూటరీ కమాండు క్రిందకు వస్తుంది. ఎస్. 4-12బి ప్యాకేజి క్రింద ఎ.పి.-III సాగునీటి ప్రాజెక్టు క్రింద 53వ పంపిణీ కాలువను పూర్తిగా ఆధునీకరించాలని ప్రతిపాదించడమయింది. 53వ పంపిణీ

కాలువను ఆధునీకరించే కార్యక్రమాన్ని 1998 నవంబరు నుండి 2001 నవంబరు వరకు చేపట్టాలని ప్రతిపాదించడమయింది. ఆధునికీకరణ, పునరావాసం పనులు పూర్తికాగానే. ఈ ప్రాంతానికి అవసరమయినంత నీరు లభ్యమవుతుంది. ఆ విధంగా, లొద్దిమట్టు వద్ద కొత్త చెరువును నిర్మించాల్సిన అవసరం వుండకపోవచ్చును.

శ్రీ ఎస్.విశ్వనాథం:- అధ్యక్షా, మంత్రిగారు దర్యాప్తు చేశాము అన్నారు. వాస్తవానికి అక్కడ ఎటువంటి దర్యాప్తు చేయబడలేదు. అధికారులు మంత్రిగారికి తప్పుడు సమాధానం యిచ్చారు. అది రెండు గుట్టల మధ్య ఉన్న ప్రాంతం. అక్కడ సంవత్సరానికి 300రోజులు నీరు ప్రవహిస్తూ వుంటుంది. ఆ ప్రాంతంలో నూటికి 80శాతం ఎస్.టి, ఎస్.సి. జనులు వుంటారు.. ఈ లొద్దిమట్టు ఎత్తిపోతల పథకం పూర్తి చేయబడినట్లయితే అక్కడ వున్న 3,500ఎకరాల భూమికి నీరు అందుతుంది. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయం బహిరంగ సభలో చెప్పడం జరిగింది. దీని నిర్మాణానికి ఒప్పుకున్నారు. అయితే ఈ ప్రాజెక్టు విషయంలో మంత్రిగారన్నట్లుగా ఎటువంటి దర్యాప్తు చేయబడలేదు. కనుక మళ్లీ అక్కడ ఈ విషయంలో దర్యాప్తు జరిపి ప్రాజెక్టు విషయంలో పూర్తి అవగాహన చేసుకుని ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేసి పని పూర్తి చేయించాల్సిందిగా సభాముఖంగా తమ ద్వారా మంత్రిగారికి తెలయజేసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపినటువంటి ప్రాంతాలలో వున్న కెనాల్స్‌ను ఆధునికీకరణ చేసేటటువంటి ఎ.పి.I ఇంక్లూడ్ చేయడం జరిగింది. మరి ఆ విధంగా ఎ.పి. III క్రింద వున్న ప్రాజెక్టులో చేర్చినప్పటికీ ఆ ప్రాంతాలకు నీరు రావడం లేదంటే తప్పకుండా ఆ విసయంలో ఈ ప్రభుత్వం దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా వుంది.

### మెదక్ జిల్లాలో ఎం.డి.ఓలు ప్రభుత్వ ఉత్తర్వులను తప్పుగా అన్వయించుట

80-

*3832 సర్వశ్రీ ఎన్.ఆంజనేయులు, (ఎల్లారెడ్డి), పి.కేశవ్ (ఉరవకొండ), ఎన్.ప్రసన్నకుమార్ రెడ్డి (కోవూరు):- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) 1995 డిసెంబర్ మరియు 1996 ఫిబ్రవరి మధ్య కాలంలో జారీ అయిన ప్రభుత్వ జి.ఓ.లను తప్పుగా అన్వయించి, సి.ఇ.ఓ. నుండి ఉత్తర్వులను పొందకుండానే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 1974 ఏప్రిల్ నుండి సెలెక్షన్ గ్రేడులను మంజూరు చేసినందుకుగాను మెదక్ జిల్లాలోని ఎనిమిది మంది మండల అభివృద్ధి అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసినదా?

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెట్టి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు) :- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

## జీరో అవర్

10.10 ఉ॥ డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్షా. కడప జిల్లాలో మంగంపేట బెరైటీస్ విక్రయంలో ప్రభుత్వం యొక్క పాలసీ ఏమి అని సెప్టెంబర్, 1996లో 304 ద్వారా అడగడం జరిగింది. ప్రభుత్వం ఏమో సివిల్ టెండర్లు పిలిచి విక్రయిస్తామని చెప్పింది. ఆ విధంగా ప్రభుత్వం హైకోర్టుకు కూడా హామీ ఇచ్చింది. ప్రభుత్వం మా ఒత్తిడికి తట్టుకోలేక డిసెంబర్ 9న టెండర్సు పిలిచింది. 4-2-1997 ట్రైమిక్స్ ఇండస్ట్రీస్ వాళ్ళకు ఫారమాలిటీస్ అన్నీ పూర్తి చేసి అగ్రిమెంటుకు ఎంటర్‌కమ్మనమని లెటర్ ఆఫ్ ఇంటెంటు ఇచ్చారు. వారు 14-2-97 1.6 కోట్ల రూపాయలకు బ్యాంకు గ్యారెంటీ ఇచ్చారు. 19-2-97 రోజున 4 లక్షల టన్నుల బెరైటీస్ తీసుకొని వెళ్ళేదానికి 801 రూపాయల చొప్పున 5 కంపెనీలతో అగ్రిమెంటు ఎంటర్ అయ్యారు. ప్రభుత్వం ఎందుకు ఇంత తప్పుడు విధానం అవలంబిస్తోందో నాకు అర్థం కావడం లేదు. ఈ విషయం మేము అసెంబ్లీలో ప్రస్తావన చేయడం వలన, హైకోర్టులో ప్రభుత్వం హామీ ఇవ్వడం వలన ప్రభుత్వానికి 10 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. టెండరు ఇచ్చిన తక్షణమే అంటే 6 గంటల లోపలనే టెండరు లేకుండా బ్యాంకు గ్యారెంటీ లేకుండా దాదాపు 5 కంపెనీలకు ఒక్కొక్కరికి 30 వేల టన్నుల చొప్పున అందులో ఇండియన్ బెరైటీస్ ట్రైమిక్స్ ఇంటర్‌నేషనల్ ఇట్లాంటివి 5 కంపెనీలకు ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది. 4 లక్షల టన్నులకు ఎగ్రిమెంటు అయిన ట్రైమిక్స్ ఇండస్ట్రీస్‌ను దెబ్బ తీయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తన ఆదాయానికి గండి కొడుతూ వుంది. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీని రెండు సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు ఎందుకు అడిషనల్ ఛార్జీ ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్రంలో చాలా మంది ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు పోస్టింగ్ లేక ఖాళీగా ఉన్నారు. ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? ఈ సభలో హామీ ఇచ్చారు. టెండర్లు ద్వారానే బెరైటీస్ ఇస్తామని హైకోర్టులో కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది. Now the Goverment is going back and giving on nomination to certain companies. దీనిని క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది.

డాక్టర్ ఎ.చంద్రశేఖర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోటు చేసుకొన్నాను. నాకు తెలిసినంతవరకు అది ఇంకా ఫైనల్ కాలేదు.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్‌లోనే హామీ ఇవ్వడం జరిగింది. హైకోర్టు తీర్పుకు అనుగుణంగానే సీల్డు టెండర్సు ద్వారానే బెరైటీస్ ఇస్తామని Contrary to that promise, now the Government is sending letters to other people who participated in the tenders. Without any Bank Guarantee and without any substantial amount towards guarantee, they are giving barytes to other people. ఇది చాలా అన్యాయం మేము హౌస్‌లో గలాభా చేసి ప్రభుత్వానికి 10 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ప్రయత్నం చేశాము. దానిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రెండు సంవత్సరాల నుంచి శ్రీ చౌదరిగారికి అడిషనల్ ఛార్జి ఇస్తున్నారు. అంటే ముఖ్యమంత్రిగారు ఆ చౌదరిగారి ద్వారానే బెరైటీస్ తనకు సంబంధించిన వాళ్ళకు కట్టబెట్టాలనా; దయచేసి దీనినీ క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది.

డాక్టర్ ఎ.చంద్రశేఖర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోటు చేసుకొన్నాను. నేను ఖచ్చితంగా వాళ్ళకు జవాబు ఇస్తాను.

శ్రీ ఎం.ఆంజనేయులు (పెందుర్తి) :- అధ్యక్షా, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్టు మన రాష్ట్రంలో ఏ విధంగా దుర్వినియోగం చేయడబడుతోందో తెలియచేసే ఉదంతం ఇది. ఇది ఎంత దారుణంగా దుర్వినియోగం చేయబడుతోందో ప్రభుత్వం యొక్క పలుకుబడి పోయేటటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. శ్రీ పాల పెంటయ్య, స్టీల్ ప్లాంటు కార్మికుడు. టిఎన్‌టియుసి నాయకుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త. చాలా గొప్పలు చెప్పుకోడాని కోసం, మా పార్టీ వారిని కూడా నిష్పక్షపాతంగా అరెస్ట్ చేశామని చెప్పుకోడానికి ఉపయోగపడుతుంది. కాని చేసినటువంటి చర్య ఎంతో దారుణం అయినది. ఈ ఆర్డర్లో చూస్తే 10 కేసులు రిజిస్టరు చేయబడ్డాయి. ఆయనకు వ్యతిరేకంగా 10 కేసులు రిజిస్టరు కాబడ్డాయి. చాలా కేసుల్లో ఆయన నిర్దోషి అని కేసులు కొట్టివేయబడ్డాయి. ఆధార రహితమైన ఆరోపణలు చేశారని అతని మీద తీర్పువచ్చింది. ఆ ఆర్డరులో 107 సిఆర్‌పిసి క్రింద కన్విక్టు చేయబడ్డారని రాయబడింది. 107 సిఆర్‌పిసి క్రింద వారిని చేయడమనేది అసత్యం. ఎగతాళి చేసేవిధంగా చాలా బాధ్యతారహితంగా ఈ ఉత్తర్వు ఇచ్చి ఆయనను మూడు వారాల క్రితం జైల్లో పెట్టారు. ఐఎన్‌టియుసి, ఏటియుసి, సిఐటియు అన్ని ట్రేడు యూనియన్లు ఆయనను విడుదల చేయాలని కోరుతున్నారు. ఈ చర్య ప్రభుత్వం తప్పు అని చెప్పారు. శాసనసభ్యులు కూడా చెప్పారు. ఆయన ఆరోగ్యం బాగాలేదు మూడు వారాల నుంచి అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. ఆయనను అరెస్ట్ చేయడం అనేది ప్రభుత్వానికి మంచిది కాదు. అది సెన్సిటివ్ ఏరియా ప్రభుత్వరంగ సెక్టార్సులోని యూనియన్సు అందరూ కూడా సమ్మె చేయాలని అనుకొంటున్నారు. జరిగినటువంటి తప్పును ప్రభుత్వం సరిదిద్దుకొని ఆయనను విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్.:- (విశాఖపట్నం) అధ్యక్షా, నేను డాక్టరుగా చెబుతున్నాను. ఇది చాలా అమానుషం. He is cardiac patient; he is an asthamatic patient. అతను 4 నెలల్లో రిటైర్ కాబోతున్నారు. He will lose benefits to the tune of Rs. five lakhs. హ్యుమన్‌టేరియన్ గ్రౌండ్సులో అయినా కన్సిడర్ చేయమని మీ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆందోళనతోటే ఈ విషయం నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎగ్జామిన్ చేసి తప్పకుండా న్యాయం చేస్తాము.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్ గంజ్):- అధ్యక్షా, సభ్యులు హౌస్‌లో ప్రస్తావన చెసినప్పుడే ప్రభుత్వదృష్టికి వస్తుందా? అప్పుడే ప్రభుత్వం చూస్తాము, చేస్తాము, పరిశీలిస్తామని చెబుతారు. అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ఏమి జరిగేది వారికి తెలియదా?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, రోజూ చాలా కేసులు జరుగుతూ వుంటాయి. అన్ని కేసులు నాకు తెలియాలని లేదు. అన్నీ తెలుసుకోవాలని నాకు లేదు.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాస్‌బుక్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం లేదు. పాస్‌బుక్‌లు నూరు శాతం ఇచ్చామని గెజిట్‌లో

ప్రకటించారు. ఇంకా అనేక జిల్లాల్లో 10 నుంచి 15 శాతం వరకు పాస్‌బుక్‌లు రాని పరిస్థితి ఉంది. పాస్‌బుక్‌లేని వాళ్ళు అమ్ముకొన్నా రిజిస్ట్రేషన్ చేయడం లేదు. రిజిస్ట్రేషన్ చేసిన తరువాత కూడా పాస్‌బుక్‌లేని వాళ్ళకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదు. భూమిలేని వాళ్ళు చాలా మంది భూములుకొనుక్కుంటున్నారు. వాళ్ళ దగ్గర పాస్ ఉండదు కాబట్టి కొనుక్కొన్న వాళ్ల డాక్యుమెంటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే ఉంచుకుంటున్నారు. రెవెన్యూ ఆఫీసర్స్ పాస్ బుక్ ఇవ్వకపోవడం వలన ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకొన్నా వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మా నల్గొండ జిల్లాలో ఈ పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ నజావుగా జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు రాష్ట్రంలో చాలావరకు పూర్తి చేశామనే ఉద్దేశ్యంతో ఈ యొక్క ఆర్డర్స్ జారీ చేశాము. మా యొక్క డిపార్టుమెంటు రెవ్యూ చేసినప్పుడు మార్చి 31 వరకు పొడిగించమని మాకు విజ్ఞాపన వచ్చింది. మార్చి 31 వరకు పట్టాదారు పాస్‌పుస్తకాల కొరకు ఇన్‌సిస్టు చేయవద్దు అని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు 3 రోజుల క్రితమే ఆదేశాలు ఇచ్చాము. మార్చి 31 తరువాత మళ్ళీ ఒకసారి రెవ్యూ చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

10.20 ఉ॥ శ్రీమతి పి.భారతి:- ఒక్క పుస్తకం ఇవ్వాలంటే వెయ్యి రూపాయలు తీసుకుంటున్నారు సర్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇది సాంస్కృతిక శాఖామాత్యులకు సంబంధించినది అధ్యక్షా, స్వాతంత్ర్యదినోత్సవం నాడుగాని, గణతంత్ర దినోత్సవం నాడుగాని మన రాష్ట్రంలోగాని, ఇతర రాష్ట్రాలలోగాని, ఢిల్లీలో గాని ప్రదర్శనలిచ్చే కళాకారులు మన రాష్ట్రంలో ఎందరో ఉన్నారు. వారికి రైలులో ప్రయాణించుటకు ఇచ్చే కన్‌సెషన్ మన రాష్ట్ర సాంస్కృతిక శాఖ ద్వారా ఇవ్వడం జరుగుతున్నది. అయితే ఆ డబ్బును వారు హైదరాబాద్ వచ్చి తీసుకోవాలంటున్నారు. ఈ కన్‌సెషన్స్ ఇచ్చే అధికారం తెలుగు విశ్వవిద్యాలయంలోని డిప్యూటీ రిజిస్ట్రార్‌నకు కలదు. ఇక్కడ వీరిచ్చే కన్‌సెషన్ ఫారమ్‌లు తీసుకోవటానికి కళాకారులు మారుమూల ప్రాంతం నుండి హైదరాబాద్‌కు వచ్చి, వారు వెంటనే ఇవ్వని కారణంగా రెండు లేక మూడు రోజుల పాటు ఇక్కడ ఉండి, ఎంతో కొంత డబ్బు వారికి ఇచ్చి తమ యొక్క కన్‌సెషన్‌ను రాబట్టుకోవలసి వస్తున్నది. ఇటువంటి అవినీతి కార్యకలాపాలకు పాల్పడినందుకు జగన్నాధరావు అనే డిప్యూటీ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. హైదరాబాద్‌కు వచ్చి లాడ్జిలో ఉంటే ప్రభుత్వం ఇచ్చే కన్‌సెషన్ కంటే ఎక్కువ డబ్బు కళాకారులు ఖర్చు చేయవలసి వస్తుంది.

ఆంధ్ర రాష్ట్ర కళాకారులను పోషించాలంటే జిల్లాల వారీగా జిల్లా కలెక్టర్‌కుగాని, డి.పి.ఆర్.ఓ.కుగాని కన్‌సెషన్ ఇచ్చే విషయమై ఆదేశాలు ఇస్తే బాగుంటుంది. అంతేకాకుండా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మాత్రమే వీరికి రైలులో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తుంది. వీరికి ఆర్.టి.సి.లో కూడా కన్‌సెషన్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. గతంలో రాజులు, మహారాజులు ఈ కళాకారులను పోషించేవారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు

గాని, అశోక్‌గజపతిరాజుగారు గాని (ఎందుకంటే వారు కూడా రాజుగారు కాబట్టి) ఈ కళాకారులను పోషించవలసిన అవసరం వుంది.

శ్రీమతి పి.అరుణ:- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాను అధ్యక్షా.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఆదోని కాటన్‌మిల్‌కు సంబంధించినది అధ్యక్షా. నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కు సంబంధించినది. 1976లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ తీర్పు మేరకు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మిల్లుని బాగా నడిపిస్తామని యాజమాన్యం వారు దానిని జాతీయం చేయడం జరిగింది. తరువాత ఆ మిల్లు యాజమాన్యం గవర్నమెంట్ ఇచ్చిన సబ్సిడీలను తీసిపారేస్తూ, కార్మికుల పొట్టకొడుతూ వారిని పనిలోనుంచి తీసివేయడం జరిగింది. అయితే కోర్టు మరల ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మరల వారిని పనిలోకి తీసుకున్నారు. కొందరిని పనిలో పెట్టుకోకుండా కూడా వేతనాలు చెల్లించడం జరిగింది. ప్రత్తి దిగుమతి చేసుకునే విషయం 15 సంవత్సరముల పాటు ఏ విధమైన ఇబ్బంది లేకుండా జరిగింది. కాని ఇటీవల ప్రత్తి సరఫరా చేసుకోకుండా మిల్లును మూసివేయాలని యాజమాన్యం ప్రయత్నం చేస్తోంది. ఈ విషయాన్ని కార్మికులు బి.ఐ.ఎఫ్.ఆర్. దృష్టికి తీసుకుపోవడం జరిగింది. స్ట్రైక్‌లు, లాక్‌అవుట్లు, వేతనాలు పెంచాలనే డిమాండ్లు లేవనెత్తకుండా ఉండాలనే పరిష్కారం వారు చూపించడం జరిగింది. అయితే నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ అధికారులు దరిదాపు 3 వేల కార్మికులను బలవంతంగా పనిలోంచి తొలగించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. యాజమాన్యం ఏకపక్షంగా కార్మికులను పట్టించుకోకుండా మిల్లును మూసివేయటానికి ప్రయత్నాలు చేస్తుంటే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతుందో స్పష్టంగా చెప్పండి.

శ్రీ ఎన్.కిష్టప్ప:- తప్పకుండా అవసరమైన న్యాయం చేయడం జరుగుతుంది.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- జనం నుండి ఆందోళన కొనసాగుతోంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ప్రతి సమస్యను పరిశీలిస్తాం అంటున్నారు. న్యాయం చేస్తామని. చర్యలు తీసుకుంటామని చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.కిష్టప్ప:- అక్కడ కార్మికులకు ఏదైనా అన్యాయం జరుగుతుంటే జరగకుండా ఉండటానికి యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఎన్.జయరాజు (నాగూర్):- అధ్యక్షా, ఈ సమస్య నా నియోజకవర్గంనకు సంబంధించినది. రెవెన్యూ అండ్ రిలీఫ్ మంత్రిగారికి సంబంధించినది. కురుప మండలం. మండల హెడ్ క్వార్టర్స్‌కు ప్రక్కనే ఒక క్వారీ ఉంది. గ్రావెల్ లారీ పైకి ఎత్తుతుండగా ముగ్గురు గిరిజనులు గట్టు శ్రీరాములు, దుత్తి వెంకటరమణ, గోల శంకరరావులు అక్కడికక్కడే మరణించారు. ఇద్దరు క్షతగాత్రులయ్యారు. వారు కడు బీదవారు. వేరే ఆధారమేమీ వారికి లేదు. ఒక్కొక్కరి కుటుంబంలో ముగ్గురు, నలుగురు ఆడవారు ఉన్నారు. గవర్నమెంట్ విప్‌గారు కూడా వచ్చి చూడటం జరిగింది. ఐ.టి.డి.ఎస్. క్రింద వారికి రు.10,000/- మాత్రమే ఇవ్వడం జరిగింది. వారికి ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించాలని నేను గవర్నమెంట్‌ని కోరుతున్నాను. అక్రమ క్వారీలు కూడా నా నియోజకవర్గంలో చాలా ఉన్నాయి. అలాగే గిరిజనులు చాలావరకు

అన్‌ఆథరైజ్డ్‌గా లారీలలో పని చేస్తున్నారు. వారికి రక్షణ కల్పించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నేను కలెక్టర్ ద్వారా రిపోర్ట్ తెప్పించి, వారికి తగిన సహాయం చేయడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ పి.పురుషోత్తమరావు:- అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గారికి, మన హోంమినిస్టర్‌గారికి సంబంధించినది. ఆదిలాబాద్ జిల్లాలో 19.2.97 నాడు ఆదిలాబాద్-మంచిర్యాల బస్సులో రాజలింగం అనే ఒక రౌడి తను ఆపమన్న చోట బస్సు ఆపలేదని హుస్సేన్ అనే బస్సు డ్రైవర్‌ను బస్సు దిగగానే 7, 8 మంది సహాయంతో కొట్టడం జరిగింది. ప్రక్కనే ఉన్న ఆర్టీసి సిబ్బంది అతనిపై చట్టపరంగా చర్యతీసుకోవాలని యాజిటేషన్ చేస్తున్న సందర్భంగా డి.ఎస్.పి.గారు ఆర్టీసి డ్రైవర్స్, కండక్టర్స్‌పై అన్యాయంగా లాఠీ ఛార్జి చేయడం జరిగింది. 21 మంది తలలు పగిలాయి. లాఠీఛార్జీ చేయడమే కాకుండా వారందరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకుపోయి రాత్రంతా అక్కడ ఉంచారు. తత్ఫలితంగా డి.ఎస్.పి. సత్యనారాయణను సస్పెండ్ చేయాలని ఆర్టీసి డిపోలన్నీ (ఆదిలాబాద్‌లోని) స్ట్రైక్ చేస్తున్నాయి. హైదరాబాద్‌కు వచ్చే బస్సులన్నీ, లోకల్‌గా తిరిగే బస్సులన్నీ ఆగిపోయాయి. చాలా చిన్న కారణం ఇది. పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని డి.ఎస్.పి. వారిని కొట్టడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ డి.ఎస్.పి.ని సస్పెండ్ చేసి ఆ కార్మికులందరికీ న్యాయం చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

10.30 ఉ॥ శ్రీ యం.మల్లేశం (మైదారం):- అధ్యక్షా, ఇది అత్యంత దారుణమైన సంఘటన. మంచిర్యాలలో ఆదిలాబాదు నుండి మంచిర్యాల వస్తున్న బస్సులో బాగా త్రాగిన మైకంలో రాజలింగం అనేటటువంటి సంఘ వ్యతిరేకమైన గూండా ఆ బస్సులో వస్తూ ఆర్.టి.సి. సిబ్బంది పట్ల ప్రయాణీకుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, తానూ ఆపమన్నచోట బస్సు ఆపలేదని దాడి జరిపితే డ్రైవర్ తల పగిలిపోయింది. దీనికి నిరసనగా ఆర్.టి.సి. సిబ్బంది దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తే దోషులను శిక్షించడంలో విఫలమైన స్థానిక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ అమానుషంగా లాఠీఛార్జీ జరపగా ఆ సిబ్బంది కాళ్ళు చేతులు విరిగిపోయాయి. దాని ఫలితంగా మొత్తం జిల్లా అంతా బందయ్యే పరిస్థితి వచ్చింది. సంఘ వ్యతిరేకులను, గూండాలను కాపాడడానికే పోలీసులున్నారనేటటువంటి అభిప్రాయం ప్రజలలో వ్యాపించింది. ఇలాంటి సంఘ వ్యతిరేకులను ప్రోత్సహించడం వల్ల తెలుగుదేశం అప్రదిష్టపాలవుతుంది. కాబట్టి డెప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు గంట క్రితమే ఈ విషయం నా దృష్టికి తెచ్చారు. ఇది 19వ తారీగున ఒక ప్యాసెంజర్ డ్రైవర్‌ను తిడుతూ, తాను ఆపమన్న చోటు ఆపనందుకు ఆ డ్రైవర్‌ను కొట్టడం జరిగింది. ఆ సందర్భంగా ఆర్.టి.సి. సిబ్బంది మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎవరైతే డ్రైవర్‌ను కొట్టారో అతని మీద చర్య తీసుకోవడం కొరకు అరెస్టు చేయడం జరిగింది. ఆర్.టి.సి. సిబ్బంది రాస్తారోకో జరిపినప్పుడు పరిస్థితులువిషమించిన సందర్భంలో డ్రైవర్లను, కండక్టర్లను

అరెస్టు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పారు. అక్కడ లాఠీఛార్జీ జరిగి దెబ్బలు తగిలాయని. దీని మీద విచారణ చేసి తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:-చెప్పారు కదా, విచారణ చేస్తారు.

శ్రీ కె.చంద్రశేఖరరావు:- అధ్యక్షా, సభ్యులు మనవి చేసింది వాస్తవమే. ఆదిలాబాదు జిల్లాలో అనేక డిపోలలో సమ్మె జరుగుతోంది. ఆర్.టి.సి. ఉన్నతాధికారులు సమ్మె విరమింపచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ రోజు సాయంత్రానికి సమ్మె విరమణ జరగవచ్చని అనుకుంటున్నారు. వీలైనంత త్వరలో సమ్మెను విరమింపచేసి. కార్మికులకు న్యాయం చేసే దానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి కె.ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా, 15.2.97న మా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదం సంభవించి 900 పై చిలుకు ఇళ్ళు దగ్ధం అయ్యాయి. నా నియోజకవర్గం లోని రణస్థలం మండలం, పతివాడపాలెంలో కూడా 15వ తారీకున మధ్యాహ్నం 200 పై చిలుకు ఇళ్ళు, ఆ తరువాత మరల 18వ తారీకున 6 ఇళ్ళు కాలిపోవడం జరిగింది. మా జిల్లాలో ఫైర్ స్టేషన్స్ చాలా తక్కువగా వున్నాయి. నేను గౌరవనీయ హోంమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే, శ్రీకాకుళం జిల్లాలో రెండు యూనిట్లు ఉండగా. ఈ మధ్య మంత్రిగారు కోటబొమ్మాళిలో ఒకటి మంజూరు చేశారు. అయితే అక్కడికి ఎక్విప్‌మెంట్ పంపలేదు. ఎందుకంటే దానిని ప్రత్యేకంగా మంజూరు చేయలేదు. శ్రీకాకుళంలో ఉన్నటువంటి రెండు యూనిట్లలో ఒక దానిని అక్కడికి పంపించడం జరిగింది. ఇప్పుడు ఒక సింగిల్ యూనిట్ మాత్రమే ఉన్నది. మా ప్రాంతంలో ఎక్కడైనా ఫైర్ ఆక్సిడెంట్ జరిగితే అటు రాజాం నుండి గాని. ఇటు శ్రీకాకుళం నుంచి గాని 40-45 కిలో మీటర్ల దూరముంటుంది. శ్రీకాకుళం వెళ్ళాలంటే నాగావళి నది వంతెన ఉంది కాబట్టి బైపాస్ రోడ్ మీద నుంచి రావాలి. ఇది చాలా సీరియస్ ఇస్యూ సార్. ఫైరింజన్‌లు అక్కడి నుండి ప్రమాద స్థలానికి వచ్చే లోపల లక్షలాది రూపాయల ఆస్తి నష్టం సంభవించడమే కాకుండా చాలా మంది మరణిస్తున్నారు. ఈ సందర్భంగా 23.1.97న మంత్రిగారికి నేను ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే రణ స్థలంలో ఒక ఫైర్‌స్టేషన్‌ను మంజూరు చేయవలసిన అవసరమున్నది. అంతేగాకుండా కాలిపోయిన 250 పైచిలుకు ఇళ్ళను ఇందిరా ఆవాస్ యోజన క్రింద మంజూరు చేయవలసిందిగా గౌరవనీయులైన మంత్రిగారికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, ఫైర్ స్టేషన్ల విషయానికి వస్తే మన రాష్ట్రంలో 226 ఉన్నాయి. అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో ఈ మధ్య ఒక ఫైర్ స్టేషన్‌ను ప్రారంభించాము. శ్రీమతి ప్రతిభా భారతిగారు రణస్థలంలో కూడా కావాలని అడిగారు. రాష్ట్రంలో ఎక్కడైతే అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయో, వాటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అవసరమయితే అదనంగా కొన్ని ఫైర్‌స్టేషన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవి చేస్తున్నాను. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన

ఇళ్ళను ఇందిరా ఆవాస్ యోజన క్రింద కట్టించడం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, ఇది కంప్యూటర్ డిప్లమో హోల్డర్స్‌కు సంబంధించిన పిటిషన్. నిన్న దాదాపు 2 వేల మంది విద్యార్థులకు హైదరాబాద్ నగర వీధుల్లో ఊరేగింపు జరిపి, ధర్నా చేశారు. 1991లో 200 కంప్యూటర్ డిప్లమో సీట్లు ఉండగా, వారికి 30 సీట్లు ఇంజనీరింగ్‌లో కేటాయించడం జరిగింది. ఆరు సంవత్సరముల తరువాత ఇప్పుడు 1020 డిప్లమో సీట్లు ఉన్నప్పటికీ, ఇంజనీరింగ్‌లో ఇంకా 30 సీట్లు మాత్రమే ఇస్తున్నారు. ముఖ్యమంత్రి గారు శాసనసభ్యులందరినీ కంప్యూటర్ నేర్చుకోవాలంటున్నారు. ఈ డిప్లమో హోల్డర్స్ కూడా నేర్చుకోవడానికి సీట్ల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఉంటే బాగుండేది. కనీసం సాంకేతిక విద్యాశాఖమంత్రిగారైనా దీనికి ప్రాధాన్యతనిచ్చి చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ అందచేశారు)

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది భవన నిర్మాణ కార్మికులు పెట్టినటువంటి పిటిషన్. అనేక భవన నిర్మాణ కార్మికులు అనేక చోట్ల ప్రమాదాలకు గురై వికలాంగులవుతున్నారు. వీరికి ఇంతవరకు భీమా సౌకర్యం కల్పించలేదు. ఇతర కార్మికుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాలకు అమలు చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు కూడా వారిలాగే భీమా సౌకర్యం కల్పించి, వారిని ఆదుకోవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటిషన్ అందచేశారు)

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పని చేస్తున్న షరాఫ్‌లు చాలా మంది ఉన్నారు. వారు. ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియెట్, గ్రాడ్యుయేషన్ వంటి విద్యార్హతలు కలిగి వున్నారు. వారికి ప్రమోషన్ అవకాశాలు లేనందున 1:1 నిష్పత్తిలో ప్రమోషన్‌లు కావాలని పిటిషన్ పెట్టడం జరిగింది. తమరిద్వారా ఈ పిటిషన్‌ను ప్రభుత్వానికి అందచేస్తున్నాను.

(పిటిషన్ అందచేశారు)

**Sri Asaduddin Owaissi** (Charminar):- Mr. Speaker, Sir, through you, I want to bring to the notice of the Government about the A.P.Municipal Act, Rule 13 (b), which clearly says that persons having more than two children should be disqualified. Sir, this act was passed in 1984. An Municipal Counciller who has more than two children has to be disqualified. Sir, firstly, this is against the Muslim Personal Law. I am not giving credence to the stereo-type image given to the Muslim Community. Why should there

be a forced family planning for the Muslims? This rule should be amended because this is causing a lot of inconvenience to the Chairmen of the Municipalities.

**Mr. Speaker :-** The Minister for Legislative Affairs will make a note of it.

Now, 304.

## రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(1) "మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట గ్రామంలో సంభవించిన ప్రేలుడుగూర్చి"

**శ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి:-** అధ్యక్షా, 14.2.97 ఉదయం 11 గంటల సమయంలో జాతీయ రహదారి నెం.7 మీద ఒక అనుకోని దుర్ఘటన జరిగింది. నా నియోజకవర్గం మండల కేంద్రంలో ఈ ప్రమాదం జరిగింది. 8 మంది అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. దాదాపు 25 మంది తీవ్ర గాయాలతో కర్నూలు ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే మేము యిక్కడి నుంచి వెళ్ళడం జరిగింది. ఆరోగ్యశాఖమంత్రి, అలాగే మార్కెటింగ్ శాఖ మంత్రి కూడా అక్కడికి వెళ్ళారు. జాతీయ రహదారి మీద వున్న ఒక షాప్‌లో పెట్టిన పేలుడు పదార్థాల విస్ఫోటనం వల్ల ఆ షాప్ పూర్తిగా ధ్వంసం కావడమే కాకుండా చుట్టుప్రక్కల వున్న 35 యిల్లు పూర్తిగా ధ్వంసం కావడం, కొన్ని దుకాణాలు పాక్షికంగా దెబ్బతినడం జరిగింది. 8 మంది బైపాసర్స్ అనుకోకుండా అక్కడికి అదే సమయంలో రావడంతో గాయపడి దుర్మరణం పాలయ్యారు. అక్కడ పరిస్థితి చాలా హృదయ విదారకంగా వుంది. పెళ్ళికి వెళుతున్న భార్యాభర్తలు కూడా ఈ దుర్ఘటనలో మృతి చెందారని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఆ ప్రాంతం ప్రత్యేకించి చాలా వెనుకబడినది. ఆ చనిపోయిన వారిలో ఒక 5 మంది చాలా పేద కుటుంబాలకు చెందిన వారు.

మా జిల్లాకు సంబంధించిన జిల్లా అధికార్లు, ఇన్‌ఛార్జ్ సబ్-కలెక్టర్, జాయింట్-కలెక్టర్ మరియు ఇతర అధికార్లు ఆ దుర్ఘటనా స్థలాన్ని చేరుకొని, చాలా ప్రాంప్ట్‌గా రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టారు. అదేవిధంగా హైవే మీద ట్రాఫిక్ బ్లాక్ కాకుండా, ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసి తగిన చర్యలు తీసుకున్నారు. అయితే గాయపడిన వాళ్ళను కర్నూలు హాస్పిటల్‌కు తీసుకుపోతే కనీసం అక్కడ 4 గంటల తర్వాత కూడా వారికి ఫస్ట్ ఎయిడ్ యివ్వలేని పరిస్థితులలో వారిని బాధ పెట్టారు. ఆరోగ్య శాఖ మంత్రిగారి పర్యటన ఈ రోజు వుంది అని చెప్పినా కూడా పేషంట్స్‌ను అటెండ్ చేయలేదు. అంతేగాకుండా నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తి యిన్‌జ్యూర్ అయితే ఆయనకు కూడా అవసరమైన మందులు యివ్వకుండా స్ట్రెచర్ మీదనే పెట్టేశారు. అంత దారుణమైన పరిస్థితి అక్కడ వుంది. నిన్న బడ్జెట్‌లో చెప్పినట్లు, ప్రాణాన్ని కాపాడడానికి ప్రభుత్వం ఖర్చు పెట్ట

మందులు పంపిస్తుంటే, వాటిని దుర్వినియోగం చేసిన పరిస్థితులు కూడా వున్నాయి. పేషెంట్స్ పరిస్థితి సీరియస్‌గా వున్నా, ఆసుపత్రిలో వారికి మందులు లేక, వాళ్ళను అటెండ్ చేయని పరిస్థితి వుందని మీకు మనవి చేస్తున్నాను.

జిల్లాలో జరిగిన సంఘటన విషయంలో, వీటిని కర్నూలుకు రిఫర్ చేసే పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. యిటువంటి పరిస్థితుల్లో గాయపడినవారిని మహబూబ్‌నగర్‌కు పంపించి చికిత్స చేయించాలి. అంతేకాకుండా ఆ ఆసుపత్రిలో మరిన్ని వసతులు కల్పించాలి. ఈ దుర్ఘటనకు ఎవరు బాధ్యులు? ఎవరి నిర్లక్ష్యం వల్ల యిది జరిగింది? మళ్ళీ యిటువంటివి పునరావృతం కాకుండా దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చనిపోయిన 8 మంది శరీరాలు ముక్కలుముక్కలుగా పడి వున్న ఆ పరిస్థితి చూస్తే అది చాలా హృదయ విదారకంగా వుంది. చనిపోయిన వాళ్ళ యిళ్ళకు వెళ్ళి చూసినపుడు నిజంగా కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి. చనిపోయిన వారిలో ఒకతనికి ఏడుగురు పిల్లలు వున్నారు. వాళ్ళ కుటుంబం తీవ్ర ఆందోళన చెందుతోంది. యిటువంటి సంఘటనలు జరగకుండా నియమనిబంధనలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పేద ప్రజల పట్ల సానుభూతి గల ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఈ సందర్భంగా అభ్యర్థిస్తున్నాను. ప్రత్యేకించి ఈ కుటుంబాలను ఆదుకోవడానికి, కనీసం ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలని కోరుతున్నాను. అదే విధంగా గాయపడిన వాళ్ళకు రు.25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న యిళ్ళకు 10 వేల రూపాయల సహాయం అందించాలని కూడా కోరుతున్నాను.

అదే విధంగా ఈ కేసుకు సంబంధించి నిందితులు దొరకలేదని చెప్పి, అమాయకులను ఎక్కడెక్కడో వున్న స్నేహితులను, వారి బంధువులను తీసుకువచ్చి, వారిని పోలీస్ స్టేషన్‌లో పెట్టి వేధించడం సరైన పద్ధతి కాదు. ఈ విషయంలో లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ కుటుంబాలకు త్వరగా ఎక్స్‌గ్రేషియా యిచ్చే ఏర్పాటు చేయాలని మళ్ళీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశాన్ని యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ సి హెచ్.విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మహబూబ్‌నగర్‌కు చెందిన కొత్తకోట గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. యిది చాలా తీవ్రమైన దుర్ఘటన. అంతేగాకుండా చెన్నకేశవరెడ్డి దుకాణంలో అతని సోదరుడు ప్రతాప్‌రెడ్డి ఎలక్ట్రిక్ డెటోనేటర్లు నిలువ చేసిండు. అది కూడా అనుమతి లేకుండా. అనుమతి వుంటే అది వేరే విషయం. అనుమతి లేకుండా స్టాక్ పెట్టారు. 14.2.97 ఉదయం 10 గంటలకు అవి పేలిపోయాయి. 7 మంది అక్కడికక్కడే చనిపోయారు. ఒక్కరు ఆసుపత్రిలో మరణించారు. 25 మంది గాయాలకు గురయ్యారు. 35 యిళ్ళు ధ్వంసం అయ్యాయి. 3 స్కూటర్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఒక జీపు ధ్వంసం అయింది. రెండు లారీలకు పాక్షికంగా నష్టం జరిగింది. జాతీయ రహదారిపై వుండే లారీలకు కూడా నష్టం జరిగింది. యిది చిన్న విషయం కాదు. చాలా ఘోరమైన సంఘటన. అనుమతి లేకుండా పెట్టిన స్టాక్ ఈ విధంగా పేలిపోయి ఈ యొక్క దుర్ఘటన జరిగింది. అంతేగాక మళ్ళీ 18.2.97న

కొత్తకోటలో తెలుగు శివన్న యింటిపైన పోలీసులు దాడి జరిపి ఈ ప్రతాప్‌రెడ్డి స్టోర్ చేసిన 500 కిలోల అమ్మోనియా, 10 ఎలక్ట్రిక్ డిటనేటర్లు, 10 జెలిటిన్ స్టిక్స్ పట్టుకున్నారు. అంటే మహబూబ్‌నగర్‌లోని కొత్తకోటలో అనుమతి లేకుండా యింత స్టాక్ పెట్టారు. ఈ విషయంలో ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టాన్సెస్ చట్టం క్రింద కేసు పెట్టారు. ఎంతమంది మరణించడం జరిగింది? ఎవరు కారకులు? ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో స్పష్టంగాచెప్పాలి. వారి ఆస్తులున్నాయో లేవో తెలుసుకుని, అంతేగాకుండా చనిపోయిన వాళ్ళకు ఆర్థిక సహాయం చేయాలి గదా మరి. ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో ఆలోచించవలసిన అవసరం వుంది. యిది వ్యక్తిగతంగా జరిగిన సంఘటన. కాబట్టి నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. పేద వాళ్ళకు, చనిపోయిన వాళ్ళకు ఆర్థిక సహాయం చేయాలి. 35 యిళ్ళు కట్టించవలసి వుంటుంది. ఆ దుకాణం సంగతి విడిచిపెట్టండి. ఎందుకంటే అది తన సోదరుడుది కాబట్టి దానికి నష్టపరిహారం వుండదు. మళ్ళీ నేను ప్రత్యేకంగా మనవి చేసుకుంటున్నాను. కూలీ వాళ్ళకు, పేద వాళ్ళకు 35
10.50 ఉ॥ యిళ్లు కట్టించవలసి వుంటుంది. లేనట్లయితే వారి ఆస్థులను సీజ్ చేసి వారితో యిప్పిస్తారా? వారికి యిది పెద్ద బిజినెస్. ఏవిధమైన చర్యలు తీసుకుంటారనేది హోం మినిష్టర్ గారు స్పష్టంగా సమాధానం చెప్పవలసి వుంటుంది. ఇంత పెద్ద దుర్ఘటన, దారుణ సంఘటన ఏదయితే జరిగిందో దాన్ని సహించడానికి వీలు లేదు. ఖండించవలసిన అవసరం ఉన్నది. స్పష్టంగా హోం మినిష్టర్ గారు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది.

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఈనెల 14వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోటలో ప్రేలుడు సంభవించింది. ఈ ప్రేలుడుకు కారణాలు ఏమంటే, ఒక ఇంటిలో ఎట్లాంటి అనుమతి లేకుండా ప్రమాదకరమైన ప్రేలుడు వస్తువులు, డిటోనేటర్స్, దానికి సంబంధించిన ముడిపదార్థాలు పెద్ద ఎత్తున నిల్వ చేశారు. ఆ నిల్వ చేసిన ప్రాంతం కూడా నేషనల్ హైవేకి చాలా దగ్గరలో వుంది. వాస్తవంగా ఎక్కడయినా ఏవయినా ప్రేలుడు పదార్థాలు ఉపయోగించవలసి వస్తే చట్టపరంగా అనుమతి తీసుకోవలసి వుంటుంది. అనుమతి తీసుకున్న తరువాత కూడా వాటిని జనసమ్మర్థం వుండే చోట వుంచడానికి వీలులేదు. అందులోనూ ప్రక్కనే పెట్రోల్ బంక్ వుంది. నేషనల్ హైవే కనుక జనసమ్మర్థం బాగా వుంటుంది. ఇంకా పెద్ద ప్రమాదం జరగవలసి వుండగా తప్పిపోయిందని నేను భావిస్తున్నాను. ఈవిధంగా అక్రమంగా యింత పెద్ద ఎత్తున ఎవరయితే నిల్వ చేశారో, వారిపైన చట్టప్రకారం చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. 14వ తేదీన డిటోనేటర్స్ ప్రేలిన సంఘటన జరిగిన తరువాత, 18వ తేదీన మరల కొంత ప్రేలుడు పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు నేరస్థులు తప్పించుకొని తిరుగుతున్నారు. చంద్రశేఖరరెడ్డి గారు, విఠల్ రెడ్డి గారు కూడా అమాయకులను తీసుకువెళ్లి పోలీసు స్టేషనులో పెడుతున్నట్లుగా చెప్పారు. 14వ తేదీన సంఘటన జరిగితే ఈరోజు 21వ తేదీ, అంటే వారం రోజులు అయింది. ఇప్పటికీ అసలైన నేరస్థులు తప్పించుకొని తిరుగుతున్నారు. ఇప్పటివరకూ ఎవరూ వారిని అరెస్టు చేయలేదు. దీని వెనకాల ఏ శక్తులు పనిచేస్తున్నాయనేది మాకు అర్థం కావడం లేదు. మా కాంగ్రెస్ పార్టీకి అందిన సమాచారం ప్రకారం అసలు నేరస్థులు తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిసింది. వీరిని

కొంతమంది కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈసంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం యిప్పించవలసిందిగా అడుగుతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆస్తులు పోయిన తరువాత, మనుషులు చనిపోయిన తరువాత, శాసనసభలో ఒక మాట చెప్పి నష్టపరిహారం యివ్వడం ఒక్కటే సరిపోదు. అటువంటి సంఘనలు ఇకముందు జరగకుండా కట్టుబాటు చేయాలి. నష్టపరిహారం యివ్వండని అడగడంలో అభ్యంతరం లేదు. పేదవారు, అమాయకులు చనిపోయారు. ఆస్థులు ధ్వంసం అయినాయి. నష్టపరిహారం యివ్వండి. ఆ మూల్యాన్ని ఎవరయితే నేరస్థులు, అక్రమంగా నిల్వ చేశారో వారి నుండి చెవులు పిండి వసూలు చేయండి. చట్టప్రకారం వసూలు చేసి, వారిని జైలులో పెట్టి యికముందు ఎవరయినా ఈరకంగా చేయకుండా చూడండి. అధ్యక్షా, తమరు కూడా చూస్తూ వున్నారు. రోజూ పేపర్లలో చూస్తూ వున్నాము. రోడ్డు ప్రమాదం మొదలుకొని, పెద్ద పెద్ద ప్రమాదాల వరకు ఎక్కడ చూసినా మారణకాండ జరుగుతోంది. గతంలో ఎక్కడయినా రోడ్డు ప్రమాదం జరిగితే సంబంధిత మంత్రి హుటాహుటిన అక్కడకు పోయేవాడు. అధికారులను పిలిపించి సంఘటన జరిగిన స్థలంలోనే ఆదేశాలు యిచ్చేవారు. ఎంక్వయిరీ జరిపించి చట్ట ప్రకారం చర్య తీసుకునేవారు. చివరగా ఒక మాట మనవి చేస్తున్నాను. సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారో తెలియదు. నేరస్థులు తప్పించుకొని తిరుగుతున్నారు. ఈ సంఘటన పైన సంబంధిత డిపార్ట్‌మెంట్స్ సీరియస్‌గా యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. మాధవరెడ్డి గారితో తమ ద్వారా ఒక విషయం మనవి చేయదలచుకున్నారు. బోర్‌వెల్స్ కానివ్వండి, కాల్వలు కానివ్వండి, బావులు కానివ్వండి త్రవ్వడం కోసం విపరీతంగా డిటొనేటర్స్‌ను ప్రక్క రాష్ట్రాల నుండి యింపోర్ట్ చేసుకుంటున్నారు. ప్రభుత్వం స్థూలంగా ఒక నిర్ణయం తీసుకొని, నష్టపరిహారం చెల్లించే విషయంలో, ఎవరైతే దీనికి బాధ్యులో వారి నుండి వసూలు చేసి యివ్వవలసిందిగా కోరుతున్నాను. నేరస్థులను పట్టుకొని శిక్షించవలసిందిగా కోరుతున్నాను.

హోం శాఖామంత్రి (శ్రీ ఎ.మాధవరెడ్డి):- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట గ్రామంలో 14-2-1997 ఉదయం 11-00గంటలకు ఎ.చెన్నకేశవ రెడ్డి దుకాణంలో ఒక ప్రేలుడు సంభవించింది. ఆయన, తన సోదరుడు ప్రతాపరెడ్డితో "బోరుబావులు" "కంప్రెషర్" మెషీన్ వ్యాపారాన్ని నిర్వహిస్తూ, అనధికారికంగా, నిర్లక్ష్యంగా జెలాటిన్ స్టిక్స్, ఎలక్ట్రిక్ డెటొనేటర్లను నిల్వచేయడం వల్ల ఈ ప్రేలుడు సంభవించింది. ఈ ప్రేలుడు ఫలితంగా 7మంది వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా, మరో వ్యక్తి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించాడు. 25మంది గాయపడ్డారు. ఈ ప్రేలుడు వల్ల దుకాణం ఉన్న భవనం పూర్తిగా కూలిపోయింది. ఇంతేకాకుండా ఆ చుట్టు ప్రక్కల ఉన్న 35ఇండ్లు, దుకాణాలు, మూడు స్కూటర్లు, ఒక జీపు, రెండు లారీలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రేలుడు ఫలితంగా వెలువడ్డ పొగవల్ల, 7వజాతీయ రహదారిపై వెళ్ళుతున్న రెండు లారీలు ఎదురు ఎదురుగా గ్రుద్దుకున్నాయి.

ఆ భవనం యజమాని కొత్తకోటకు చెందిన బి.వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుపై కొత్తకోట మండలం, చెర్లపల్లి గ్రామ నివాసి, ఎ.చెన్నకేశవరెడ్డి, ఆయన సోదరుడు, ప్రతాపరెడ్డిలపై

ప్రేలుడు పదార్థాల చట్టంలోని 3, 4, 5 సెక్షన్‌ల క్రింద, ప్రజా ఆస్తి నష్టాల నివారణ చట్టంలోని 4వ సెక్షన్ క్రింద ఐ.పి.సి. 304వ సెక్షన్ క్రింద నేరం నెం.26/97గా కొత్తకోట పోలీసు స్టేషన్‌లో ఒక కేసును రిజిష్టరు చేశారు. హైదరాబాదులోని ప్రేలుడు పదార్థాల కంట్రోలరు, ఆ సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, 20నుండి 25కిలోల జలాటిన్ స్టిక్స్ ఎలక్ట్రిక్ డిటోనేటర్లను నిల్వ చేసినందువల్ల ప్రేలుడు సంభవించిందని అభిప్రాయపడ్డారు. నిందితులిద్దరూ పరారీలో ఉన్నారు. వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

ఇంతేకాకుండా, 18-2-1997 కొత్తకోట పోలీసులు, కొత్తకోటలోని తెలుగు శివన్న ఇంటిపై దాడి జరిపి ఎ.ప్రతాపరెడ్డి నిల్వ చేసిన 500కిలోల అమ్మోనియా 10 ఎలక్ట్రిక్ డెటోనేటర్లను, 600జలాటిన్ స్టిక్‌లను పట్టుకున్నారు. ప్రేలుడు పదార్థాల చట్టంలోని 3, 4 5 సెక్షన్ల క్రింద కొత్తకోట పోలీసు స్టేషనులో నేరం నెం.30/97గా మరో కేసును కూడా రిజిష్టరు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చంద్రశేఖర రెడ్డి, విఠల్‌రెడ్డి, కోదండరెడ్డి చాలా విషయాలు చెప్పారు. బాగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రిలో అన్ని వసతులు వున్నాయనే వుద్దేశంతో అక్కడకు షిఫ్ట్ చేయడం జరిగింది. కావలసిన ట్రీట్‌మెంట్, మెడిసిన్స్ యివ్వడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అనాథరైజ్డ్‌గా, లైసెన్సు లేకుండా డిటోనేటర్స్‌ను నిల్వ చేయడం వల్ల ఇలాంటి సంఘటన జరిగిందని మనవి చేస్తున్నాను. ఇలాంటి డిటోనేటర్స్‌ను గానీ, జెలెటిన్ గానీ స్టాక్ చేయాలనుకుంటే మ్యాగజైన్స్ ఏర్పాటు చేసుకొని అందులో స్టాక్ చేసుకోవాలి. దానికి కూడా లైసెన్సు వుండాలి. లైసెన్సు లేకుండా ఎక్కడ కొన్నారో, తెలియదు పబ్లిక్ ప్లేస్‌లో స్టాక్ చేయడం వల్ల ఇట్లాంటి సంఘటన జరిగింది. కోదండరెడ్డిగారు మాట్లాడుతూ వారి వెనుక సపోర్టు వుందని అన్నారు. అటువంటిది ఏమీ లేదు. విఠల్‌రెడ్డి గారు, చంద్రశేఖర రెడ్డిగారు చెప్పినట్లు అసలు నేరస్థులు దొరకనందువల్ల వారికి సంబందించిన వారిని జైలులో పెట్టారు. అసలు నేరస్థులు అరెస్టు కావడం కోసం, వారిపై ప్రెజర్ తీసుకురావడం కోసం కొందరిని ఆ విధంగా తీసుకువెళ్లి వుండవచ్చు. తప్పకుండా చట్టరీత్యా తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది.

11.00 ఉ|| శ్రీ కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ఏది అయితే నష్టం జరిగిందో దానికి నష్టపరిహారం వారి దగ్గరనుంచి వసూలు చేస్తే బాగుంటుంది అన్నారు. తప్పకుండా: ఎలాంటి చర్యలు తీసుకోవాలంటే, అలాంటి చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. యీరోజు రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ కొన్ని జిల్లాలలో ఎలాంటి లైసెన్సులు లేకుండా స్టాకు చేయడం వల్ల కొన్ని సంఘటనలు జరిగాయి అనేది వాస్తవం. దానిని అరికట్టవలసిన అవసరం వున్నదని గౌరవసభ్యులు చెప్పారు. తప్పకుండా తగిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. చనిపోయిన వారు పేదవారు; ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. బాగా గాయపడిన వారికి ఉచిత వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. 8మందిలో ఒకరు వాస్తవంగా వైట్ కార్డు హోల్డరు వున్నారు. కాబట్టి, అతనికి గానీ, మిగతావారికి గాని గౌరవ స్థానిక శాసనసభ్యుడు

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డిగారు, ఆ నియోజక వర్గానికి చెందినవారు, వారికి కావలసిన ఆర్థిక సహాయం చేయాలని అడిగారు. వారికి ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందనియీ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వపరంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి:- అధ్యక్షా చనిపోయినవారు చాలా బీదకుటుంబాలకు చెందినవారు. వారు నాకు చాలా సన్నిహితంగా తెలుసు సార్. చిన్నపిల్లలు 7మంది వున్నారు; మరో కుటుంబంలో అయితే ఎవరూ దిక్కులేని పరిస్థితి వున్నది. కనీసం వారికి లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని చేతులు ఎత్తి ప్రాధేయపడుతున్నాను. వారు చిన్నప్పటి నుంచీ తెలుసు. నా యింటి ప్రక్క వారు పోయారు. చాలా బీద కుటుంబం. ఇంతకంటె దారుణమైన దుర్ఘటన వుండదు. నిబంధనలను ప్రక్కకు పెట్టి మానవతా దృక్పధంతో వారికి ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి:- హోం మినిష్టరుగారు ప్రభుత్వం ముందుకు వస్తుందని చెప్పారు. ఆర్థిక సహాయం గురించి ఎన్ని డబ్బులు ఇస్తారు? ఏవిధంగా ఇస్తారో ప్రకటించడం లేదు. ఆర్థిక సహాయం గురించి ముందుకు వస్తారంటే, ఏమిటి? మీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వున్నది. మీరు స్పష్టంగా ప్రకటించవలసివున్నది. మీతో మనవి చేస్తున్నాను. వారు ఎవరు అయితే యజమానులున్నారో, దీనికి కారకులు ఎవరో వారి ఆస్తి ఎంత వున్నది; వివరాలు కూడా సేకరించవలసిన బాధ్యత హోం మినిష్టరుగారిపై వున్నది. నష్టపరిహారం చెల్లించడానికి, ఆర్థిక సహాయం చేయడానికి హోం మినిష్టరుగారు స్పష్టంగా ప్రకటించాలి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ విఠల్‌రెడ్డిగారు చెప్పింది ఏమిటి అంటే, వారికి ఆస్తులు ఉన్నట్లయితే రికవరి చేయాలని అన్నారు. ఆ విషయం పరిశీలించడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యులు శ్రీ చంద్రశేఖర రెడ్డి గారు ఆ నియోజకవర్గానికి సంబంధించిన వారు. చనిపోయిన వారు బాగా వెనుకబడిన వారని అన్నారు. అందులో వైట్ కార్డు హోల్డర్ కూడా వున్నారు. ఎందుకంటే, ఈ సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. అమాయకులు చనిపోవడం జరిగిందని యీ సందర్భంగా తెలియచేస్తున్నాను. వైట్ కార్డు హోల్డర్ ఉన్నారు. వారికి ప్రభుత్వపరంగా ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుంది. మిగతా వారికి 50వేల రూపాయలు చొప్పున యివ్వడం జరుగుతుందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- 35ఇళ్లు పోయిన వారికి ఏమి చేస్తారు? ఇళ్లు ధ్వంసం అయ్యాయి....

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి; పూర్తిగా దెబ్బ తినలేదు. షాపు, హోటల్ దెబ్బతిన్నాయి. 35ఇళ్లు పాక్షికంగా అక్కడక్కడ డామేజి అయ్యాయి. నష్టం రు.4 - 5లక్షలు జరిగింది.

శ్రీ కె. మధుసూధన రావు:- 14-2-97న వనపర్తి నియోజకవర్గంలో కొత్తకోట మండల కేంద్రంలో బాంబు పేలడం జరిగింది అధ్యక్షా. ఆ బాంబు పేలడంలో 8మంది అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. దాదాపు 25మంది ఆసుపత్రిపాలు కావడం జరిగింది. యీ దుర్ఘటన వల్ల ఆ కొత్తకోట మండల కేంద్రంలో వున్న దుకాణాలు దాదాపు 35పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంతకు ముందే యీ విషయం గురించి ఆ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డిగారు చెప్పారు. ఇది చాలా దురదృష్టకరం. ఆ సమయంలోనే అమాయకులు చనిపోయారు. మీ ద్వారా కోరేది ఏమిటంటే, చనిపోయిన వారికి 25వేల రూపాయలు యివ్వాలని: తక్కువ దెబ్బలు తగిన వారికి 10వేలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలని కోరుతున్నాను. ఈ సంఘటనకు కారకులు అయిన వారిపై తక్షణమే చర్య తీసుకుని శిక్షించేలా ప్రభుత్వం చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, యీ పేలుడు పదార్థాలు అక్కడ ఎందుకు వుంచారు? బాంబులు తయారు చేయడానికి ఎంగేజ్ చేశారా? రాయలసీమలో బాంబులు తయారు చేయడం ఒక కుటీర పరిశ్రమ అయింది. యీ కొత్తకోటలో అదేవిధంగా కుటీర పరిశ్రమలాగా బాంబులు తయారు చేస్తుంటే, పేలుడు సంభవించింది. పేలుడు పదార్థాలు వాడడం జరిగింది. వీటిని ఎవరి కొరకు వినియోగించడానికి మాన్యుఫాక్చరు చేస్తున్నారు? శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి గారు చీఫ్ విప్ అని అది యీ విధంగా ఎలా చేయవచ్చు? అసెంబ్లీలో 304గా తీసుకువచ్చారు. ఇంకొకటి 304మిర్చి రైతులు, పత్తిరైతుల గురించి వుండగా అది కాదని యిది ముందు పెట్టడం జరిగింది. ఇంత పక్షపాతం గవర్నమెంటుకు వున్నదని మీ దృష్టికి తెస్తున్నాను. వారికి ఆర్థిక సహాయం చేయడంలో అభ్యంతరం లేదు కాని మా యొక్క 304ను కాదని, మిర్చి రైతులకు సంబంధించి - శ్రీకన్నా లక్ష్మీనారాయణగారు లేవనెత్తబోతుంటే, శ్రీ అశోకగజపతిరాజు గారు యీ 304ను తీసుకోవాలని చెప్పారు. ఇప్పుడు చనిపోయిన వారికి మినిష్టరు గారు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. తయారు చేస్తున్న వారిని పట్టుకోవడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇటువంటి సంఘటన ఇంతకు ముందు జరిగినపుడు లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. చెల్లించాలని చెప్పండి. ఎక్కడ జరిగినా, ఎవరి నియోజకవర్గంలో జరిగినా, చెల్లించాలి. శ్రీ చంద్రశేఖర రెడ్డి గారి నియోజకవర్గంలో ఎం.ఎల్.ఏ గారి దగ్గర జరిగితే వారికి బీదవారు కనిపిస్తున్నారు. వారు చెప్పేవారే బీదవారా? మేము చెప్పేవారు బీదవారు కారా? నేను మనవి చేసేది ఏమిటంటే, ప్రభుత్వం యిటువంటి వాటిని ఎంకరేజ్ చేస్తున్నది. యిటువంటి సంఘటన ఎక్కడ జరిగినా అక్కడ ఎక్స్‌గ్రేషియా యివ్వాలని చెప్పండి? ఒక నిర్ణయం తీసుకోవాలని చెప్పండి? నక్సలైట్ల విషయంలో చనిపోయిన వారికి లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా రాష్ట్రం మొత్తం మీద ఇస్తున్నారు. యిది కూడా యిటువంటి వాటిలో చనిపోతే వారికి కూడా డబ్బులు యివ్వాలని ఎలా చేయాలని హోం మినిష్టరు గారికి మనవి చేస్తున్నాను. జవాబు చెప్పమనండి సార్....

(ఇంటరప్షన్స్)

వారికి కావలసిన వారికి ఇచ్చుకుంటూ పోతున్నారు. వేరే వారికి ఇవ్వకపోతే ఎట్లా సార్ యిది?

(మిస్టర్ డెప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(ఇంటరప్షన్స్)

11.10 ఉ॥ శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అనంతపూర్‌లో చనిపోవడం జరిగింది. నల్గొండలో జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది యాక్సిడెంట్.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- మీ ఇష్టం వస్తే యాక్సిడెంట్ లేకపోతే మర్డర్.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఇది యాక్సిడెంట్‌లో జరగవచ్చు. కానీ ప్రేలుడు పదార్థాలను లైసెన్సు లేకుండా వాళ్లు తెచ్చిపెట్టుకోవడం పెద్దనేరం. దీనికి చట్టప్రకారం, పీనల్ కోడ్ ప్రకారం శిక్ష విధించాలి. వారిపై కఠినంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకొని, శిక్షించాలి. ఎవరు చనిపోయినా, ఆస్థులు నష్టపోయినా, దుర్మార్గాలు చేసినా, దానికి సమాజం భరించాలని లేదు. కానీ ప్రభుత్వంలో వారు చెప్పినట్లుగా, ఒకవేళ నష్టపోయిన వారు చాలా పేదవారు, ఇబ్బందులలో గల వారు అయితే చట్టబద్ధంగా కాకపోయినా, వారిపైన హ్యూమన్‌టేరియన్ గ్రౌండ్‌తో సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి రు.1లక్ష, లేదా రు.50వేలు, లేదా రు.5లక్షలు ఇవ్వండి. అభ్యంతరం లేదు. కానీ ఇదే పద్ధతిలో ఇతర సందర్భాలలో కూడా జరిగితే, ఇదే రకంగా అందరికీ సహకరించే పద్ధతిలో చెప్పాలి. నిందితుల మీద చర్య తీసుకునే హక్కు మనకి లేదు. కోర్టు శిక్షిస్తుంది. ఇది జరిగిన వాస్తవం. చట్ట సభలో దీని గురించి మాట్లాడడం న్యాయం కాదు. చట్టం తెలిసి మాట్లాడాలి. సి.ఎం.రిలీఫ్ ఫండ్ లేదా మరొక దాని క్రిందనో ప్రభుత్వం ఉదారంగా పేదలకు సహాయం చేసే ఏర్పాట చెయ్యాలి. ఈ సంస్కారం, సాంప్రదాయం అందరికీ వర్తింపచెయ్యండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- హోం మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అక్కడ ఆ షాప్‌లో స్టాక్ చెయ్యడం నేరం. ఎటువంటి లైసెన్సు లేకుండా స్టాక్ చేశారు. గౌరవ సభ్యుల చంద్రశేఖర రెడ్డిగారు, కోదండరెడ్డిగారు, విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ చనిపోయిన వారు అమాయకులు, వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమన్నారు. ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా ఏ పార్టీ, ఏ సభ్యులు అనేది కాకుండా, ఇటువంటిది జరిగితే, సి.ఎం.రిలీఫ్ ఫండ్ నుంచి ఇచ్చేందుకు వారికి డిస్క్రిషన్ ఉంది. ఎవరికయినా ఇవ్వచ్చు. గౌరవ సభ్యులు ఎవరు అడిగినా ఎన్నో సార్లు ఇచ్చిన సంఘటనలున్నాయి. గౌరవ సభ్యులు అడిగితే, దానికి జనార్ధనరెడ్డిగారు రాజకీయంగా తీసుకువచ్చి, రాజకీయ లబ్ది పొందాలని చూడడం శోచనీయం. అయినా కూడా...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- రాజకీయ లబ్ధి పొందాలని చూసేది మేము కాదు. ప్రభుత్వమే. మేము ఇచ్చిన 304నోటీసు ముందు ఉంటే, దానిని ప్రక్కకు పెట్టి, దీనిని ముందుకు తీసుకువచ్చారు. మాది కాదు. రాజకీయ లబ్ధి పొందాలని వారే చూస్తున్నారు. ఏ పద్ధతిగా ఇస్తున్నారో ఇప్పుడు, అదే రకంగా ముందు ముందు కూడా ఇవ్వాలని చెబుతున్నాము.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- సి.ఎం.రిలీఫ్ ఫండ్ నుంచి ఇస్తున్నాము. ఎన్నో సందర్భాలలో, ఎన్నోసార్లు సభ్యులు అడిగినా, రాజకీయ నాయకులు అడిగినా, ప్రజలు అడిగినా, పరిస్థితులను బట్టి ఇచ్చారు. ఇది మొదటిసారి కాదు. ముందు ముందు కూడా ఇస్తారు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఆరకంగా ఇచ్చిన వాటిలో రెండు,మూడు కేసులు చెప్పమనండి. ఎప్పుడు ఇచ్చారు?

(ఇంటరప్షన్స్)

డా.డి.శివరాం (కందుకూరు) :- అధ్యక్షా, ఇంతకు ముందు కూడా ఇచ్చారు...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఆయనెవరు సార్ చెప్పడానికి. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు చెప్పండి. మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాము. వారు చెబుతారు. మాకు అనుమానం వస్తే అడగడం జరుగుతోంది.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ముందే మనవి చేశాను. చనిపోయిన వారికి వైట్‌కార్డ్ ఉన్నవారికి రు.1 లక్ష, మిగతా వారికి రు.50వేలు ప్రకటన చేశాము. సంతోషించాలి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీకు కావలసిన వారికి ఇచ్చి, సంతోషపడమంటారా? అందరికీ అదే పద్ధతిలో ఇస్తారా?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఉన్న పరిస్థితులను బట్టి... గౌరవ సభ్యులు అడిగారు. పరిస్థితులను బట్టి ఇచ్చారు. ఇది మొదటిసారి కాదు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇచ్చిన వాటిలో ఒక ఉదాహరణ చెప్పమనండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- కావాలంటే లిస్టు మొత్తం ఇస్తాము.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- నాకు ఒక్క నిమిషం ఇవ్వండి సర్.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- క్లారిఫికేషన్ అడగనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంతకు ముందే ఇచ్చాము. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా? నో క్లారిఫికేషన్. దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. తాడిపత్రిలో జరిగిన సంఘటన మీద స్పందించాలి. సందర్భం వచ్చింది. నాకు అవకాశం ఇవ్వండి, చెబుతాను. ఒక్క సెకెండ్ ఇవ్వండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వరా? ఒక్కసారి కూడా ఇవ్వరా? మా పార్టీ తరపున ఒకసారి ఇవ్వండి. చిన్న క్లారిఫికేషన్, ప్లీజ్.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి) :- తాడిపత్రిలో కూడా జరిగింది. ముగ్గురు చనిపోయారు. అది కూడా యాక్సిడెంట్. అది ఎట్లా జరిగిందో చెబుతాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఎన్.టి.ఆర్.తెలుగుదేశం పార్టీకి ఇవ్వద్దని ప్రభుత్వం చెప్పిందా?

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ముఖ్యమైంది సార్. ఇవ్వండి. ఇస్తే, ఇప్పటికి అయిపోయేది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సిగ్నేటరీస్‌కే ఇస్తాను.. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- దానికి సంబంధించిన క్లారిఫికేషనే అడుగుతాను. ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో.లేదు. కూర్చోండి. దయచేసి కూర్చోండి. నాన్ అఫీషియల్ బిజినెస్ గం.12.00కి ఉంది.

శ్రీఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, ఒక్కనిమిషం వినండి. ఇందులో మూడు విషయాలున్నాయి. ఒకటి నష్టపరిహారం. దాని గురించి రాజేశ్వరరావు గారు క్లియర్‌గా చెప్పారు. ఎవరయితే నష్టపోయారో, చనిపోయారో వారికి ఏకపక్షంగా నిర్ణయంచేసి చెప్పడం కాదు. దీనికి ఎంక్వయిరీ వెయ్యాలి. దీనిలో ఏముందో చూడాలి. సంబంధితుల మీద పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టామన్నారు. అంతమాత్రం చేత సరిపోదు. ఏ పోలీసుల నిర్లక్ష్యం వల్ల ఇంత పెద్ద సంఘటన జరిగిందో, ఈ కేసుని వారికే ఇస్తే ఎట్లా న్యాయం జరుగుతుంది. విషయం బయటకి రాదు. అనంతపూర్ జిల్లాలో ఈరకంగా చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? ముందు ముందు ఇస్తారా? స్పష్టంగా జవాబు రావాలి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఈ సంఘటనతో అక్కడి దానిని పోల్చడానికి లేదు. ఇది యాక్సిడెంట్. గౌరవ సభ్యులు అడిగారు. అక్కడ ముఠా తగాదాలు ఉన్నాయి.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి:- ఒకరికి ప్లాన్ చేస్తే, ఒకరికి జరిగింది. దానిలో కూడా పేదలు ఉన్నారు. పేదలు చనిపోయారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అనంతపూర్‌లో ముఠా తగాదాలతో ఎంతమంది చనిపోయారో తెలిసిందే. ఇప్పుడు ఇచ్చేది సి.ఎం.రిలీఫ్ ఫండ్ నుంచి ఇస్తున్నాము.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి:- మంత్రిగారు క్లారిఫై చెయ్యాలి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- దానిమీద ఎంక్వయిరీ పెడతారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అనంతపూర్‌లో వారి గవర్నమెంట్‌లో ఎంతమంది నష్టపోయారు. ఎంతమందిని పొట్టన పెట్టుకున్నారో మనకి తెలిసిందే. హత్యా రాజకీయాలతో, ముఠా తగాదాలతో ఎట్లా జరిగిందో తెలిసిందే. ఈ సంఘటనతో మానవతా దృష్టితో నష్టపరిహారం ఇస్తే, దానిని కూడా రాజకీయం చెయ్యడం చాలా శోచనీయం.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, వారికి కావలసిన వారికి ఇస్తారు. అట్లాగే వేరే వారు అడిగినా కూడా ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- అధ్యక్షా, నన్ను ఫ్లోర్‌పై చెయ్యనివ్వండి. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అవకాశం ఇవ్వండి. ఇది న్యాయం కాదు. వారు నా పేరు ఎత్తారు. నా ప్రస్తావన తెచ్చారు. నా నియోజకవర్గం వ్యవహారం మాట్లాడారు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- 304నోటీసులో మా పేరు ముందు ఉంది.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- 304 మీద మేము నాలుగు రోజుల క్రితమే ఇచ్చాము. మాపేర్లు ముందు లేకుండా వారికి ఎట్లా ప్రయారిటీ ఇచ్చారు? ఇది అన్యాయం. మొదట కాంగ్రెస్ వారికి ఎట్లాపోయింది. సమాధానం చెప్పండి.

11.20 ఉ॥ **Mr. Deputy Speaker:-** Now, I will take up the next matter under rule 304.

**"Crash in whole-sale prices of Chillies, Cotton and Tobacco in the State."**

(at this stage Sri B.Venkateswara Rao wanted to speak first on the Subject)

నిన్న వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దాని మీద వారికి అవకాశం ఇచ్చాను. 304మీద మాట్లాడండి.

(2) రాష్ట్రంలో మిరప, ప్రత్తి, పొగాకు టోకు ధరలు పడిపోవుటను గూర్చి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి రైతులమీద ఎంత శ్రద్ధ ఉన్నదో ఇవాళ 304లో తెలుస్తున్నది. గుంటూరు, ఆంధ్ర రాష్ట్రంలో మిర్చి, పత్తి, పొగాకు పండించిన రైతులంతా ఒక ప్రక్క పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని అలో లక్ష్మణా అని పండించిన పంటంతా కూడా మార్కెట్ యార్డులకు తీసుకు వచ్చి రోడ్డు మీద వారి గోడు కూడా వినే వాడు లేకుండా రాస్తారోకో కార్యక్రమం చేసి ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే నిన్న డక్కన్ క్రానికల్‌లో చూశాము. పత్తి పండించిన రైతులు ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని, విద్యాధరరావు గారు అగ్రికల్చర్ మినిస్టర్ ఢిల్లీలో చెప్పారు. ఇంత సీరియస్ ఇష్యూపైన కాంగ్రెస్ పార్టీ తరఫున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి దగ్గర దగ్గర రైతుల సమస్యల మీద మాట్లాడవలసిన

అవసరం ఉందని ఒక గంటసేపు హౌస్‌ని స్టాల్ చేయవలసిన పరిస్థితి ఏర్పడితే ఈరోజున 304 క్రింద కన్వర్ట్ చేస్తానని స్పీకర్ గారు దయతో అంగీకరించారు. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఈరోజున ఎక్కడో ఇల్లీగల్‌గా ప్రేలుడు పదార్థాలు అనుమతి లేకుండా, లైసెన్సు లేకుండా దాచిపెడితే అవి పేలి కొంతమంది చచ్చిపోతే వారి మీద చర్య తీసుకోవలసిన ప్రభుత్వం రైతుల సమస్యను పక్కన పెట్టి రైతుల సమస్యలు తరువాత మాట్లాడుకుందాము. ముందు...

శ్రీ కె. విద్యాధరరావు :- ఐయామ్ ఆన్ ఎపాయింటాఫ్ ఆర్డర్ సర్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మీరు చెప్పండి. నేను కూర్చుంటా.

శ్రీ కె.విద్యాధరరావు:- ఐయామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్..సర్స్ చైర్ రూలింగ్ మీద తీసుకున్నారు. with a prior understanding of all the Floor Leaders...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సభా వ్యవహారాల మంత్రి గారు లేచి చెప్పారు.

శ్రీ కె.విద్యాధరరావు:- నన్ను పూర్తి చేయనివ్వండి. ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్. ఐ యామ్ నాట్ ఈల్డింగ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్ గారు ఆల్‌రెడీ పర్మిషన్ ఇచ్చారు.

శ్రీ కె.విద్యాధర రావు:- ప్రతిపక్షాల వారందరిని కన్‌సల్ట్ చేసి అది పది నిమిషాలలో అయిపోతుంది ఇది సుదీర్ఘంగా చర్చించాలనే ఉద్దేశంతో చైర్ రూలింగ్ మీద తీసుకుంటే, ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదనడం, మట్లాడడం ఎంతవరకూ సమంజసం? పత్తి రైతులు చనిపోయారన్నారు. చనిపోయింది జనవరిలో. ఇవ్వాళ వారు వచ్చి మాట్లాడతారా? వారికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో తెలుస్తున్నది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఈరోజు వారి ప్రభుత్వ చీఫ్‌విప్ నియోజక వర్గంలో జరిగింది. ఇల్లీగల్‌గా జరిగిన దానికి ఈ రాష్ట్రం సొమ్మును వీరి స్వంత జాగిర్‌లాగ ఇస్తూంటే మాకు అభ్యంతరం లేదు. ఇందాక పెద్దలు నాగేశ్వరరావు గారు చెప్పారు. సి.ఎం.రిలీఫ్ ఫండ్ నుంచీ ఇచ్చుకోండి మాకు అభ్యంతరం లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ అని, ఇంకో పేపర్ అని ప్రజల మీద కొన్ని వేల కోట్ల రూపాయలు పన్నులు రుద్దితే వారి స్వంత జాగిర్‌లాగా రాష్ట్ర ప్రజల ఫండ్స్ ఇల్లీగల్ మైనింగ్ జరిగినా అక్కడ చర్య తీసుకోవలసింది పోయి వారి పార్టీ పరంగా పంచడానికి ఈజిట్ దైర్ గ్రాండ్‌ఫాదర్స్ ప్రాపర్టీ? ఇచ్చుకుంటే మాకు అభ్యంతరం లేదు.

ఈ ప్రభుత్వానికి రైతుల మీద చిత్తశుద్ధి ఉండా అంటే ఎంత కోపమో, ముఖ్యంగా నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ కూడా రైతును చచ్చిపోయే దాకా దెబ్బ మీద దెబ్బ కొడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 1989నుంచి 94వరకూ 13గంటల పాటు ఈ రాష్ట్రంలో రైతుకు కరెంటు ఇస్తున్నాము. 18గంటలపాటు కరెంటు ఇవ్వాలని చెప్పి చొక్కాలు చించుకుని బజారులో అరిచారు, ఈరోజు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా. కాని అధికారంలోకి వచ్చిన తరువాత 13గంటల నుంచి 9గంటలకు కుదించి రైతుకు పెద్ద సేవ చేస్తున్నామన్ని నేను ధైర్యంగా ఒప్పుకుంటానని చెబుతున్నారు. ఈ ప్రభుత్వంలో రు.50లకు హెచ్.పి. కరెంటు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రు.50నుంచి 275, 300,

400 దాకా ఇష్టం వచ్చినట్లు రైతుల మీద వేశారు. పెద్దలు రాజేశ్వర రావు గారు, వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ చెప్పారు. కొంత రాయలసీమలో 10హెచ్.పి. వేసుకుంటే తప్ప గ్రౌండ్ వాటర్ బయటకు వచ్చే పరిస్థితి కాదు. అటువంటిది రీజిన్ వైజ్ డిస్క్రిమినేషన్ లేకుండా ఇన్‌డిస్క్రిమినేటింగ్‌గా రాష్ట్రం మొత్తం కలిపి అబ్‌నార్మల్‌గా రేట్లు ఇంక్రీజ్ చేశారు.

అలాగే నీటితీరువా, చిత్తూరు మొదలుకొని శ్రీకాకుళం దాకా రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు మనం చూశాము. ఇదే అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. నేను చేసుకున్న పుణ్యం వల్లనే ఈ రాష్ట్రంలో పొంగి పొరులుతున్నాయి అన్నారు. ఎవరు చేసుకున్న పుణ్యమో తెలియదు కాని ఈ సంవత్సరం 1996-97లో ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రంలో ఉన్న రైతులందరు నీటిలో మునిగి కొట్టుకుపోయారు. అయినా కూడా వారి మీద దయాదాక్షిణ్యం లేదు. నీటితీరువా పెంచారు. కావలసిన సౌకర్యం కల్పించవలసింది పోయి పోయిన అసెంబ్లీలో చెప్పిన తరువాత కూడా మళ్లీ వారి మీద నీటి తీరువా పెంచిన సంఘటన. ఆర్డినెన్స్ ఇచ్చారు. పేపర్లో చూశాము.

ఫెర్టిలైజర్స్ రేట్లు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు సార్లు ఫెర్టిలైజర్స్ రేట్లు పెరిగిన తరువాత మళ్లీ ఇంకోసారి మొన్న కూడా యూరియా రేట్లు పెంచారు. కాబట్టి రాష్ట్రంలో ఉన్న అసెంబ్లీ సభ్యులమందరమూ కూడా దీనిని అపోజ్ చేసి రిజల్యూషన్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిన బాధ్యత మన అందరిమీద ఉంది. ఆంధ్ర రాష్ట్ర రైతులను పెరిగిన ధరలను వ్యతిరేకించవలసిందిగా కోరుతున్నాను. 1994లో ఒకసారి రేట్లు పెరిగాయి. మొత్తం గగ్గోలు పెట్టారు. కేంద్రంలో ఆరోజున ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు రు.75లు ప్యాడీ మీద సపోర్టు ప్రైస్ బస్తాకి పెంచిన తరువాత టన్‌కి రు.1000లు ఫెర్టిలైజర్ రేటు పెంచితే బజారున పడి, వీధిన పడి గగ్గోలు పెట్టారు. కాని ఈరోజున ఈయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటికి మూడుసార్లు ఫెర్టిలైజర్స్ రేట్లు పెరిగినా మళ్లీ ఇప్పుడు పెంచుతున్నా కూడా ఈ ముఖ్యమంత్రికి స్పందనలేదు. పార్టీ నుంచి కూడా స్పందన లేదు.

అలాగే డీజిల్ రేట్లు ఒక్కసారి అబ్‌నార్మల్‌గా పెంచారు. దాని వల్ల రైతుకు ట్రాక్టర్లపైన ఎకరానికి రు.150నుంచి 200వరకూ పెరిగింది. ఈరోజున ఎకరానికి రు.400పెడితే తప్ప రైతు దున్నించుకునే పరిస్థితి లేదు. మనం ఒక పక్క అగ్రికల్చర్ మెకనైజ్డ్ సిస్టం అని చెప్పుకుంటూ ఇంకో పక్క రైతు వాడే డీజిల్ పెంచుతున్నాము. మళ్లీ ఇప్పుడు ధర పెంచక తప్పదని కేంద్ర మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ చూశాము. భూమి శిస్తు ఇందాక చెప్పాను.

అలాగే బ్యాన్ ఆన్ అగ్రికల్చర్ కనెక్షన్స్. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అగ్రికల్చర్ కనెక్షన్ల మీద బ్యాన్‌పెట్టారు. కాని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. ఇల్లీగల్ కనెక్షన్లు లీగలైజ్ చేస్తున్నామన్నారు. ఆ ఫెసిలిటీ గవర్నమెంట్ ఇచ్చామన్నారు. ఆ ఇల్లీగల్ కనక్షన్లు లీగలైజ్ కాలేదు. దాని పేరుతో పెద్ద స్కామ్ జరుగుతోంది. ఈ రాష్ట్రంలో ఫ్రెష్ కనెక్షన్లు తప్ప ఇల్లీగల్ కనెక్షన్లు ఎక్కడా లీగలైజ్ చేయలేదు. ఈరోజున ఈ రాష్ట్రంలో ప్రత్తి, మిర్చి, పొగాకు పండించిన రైతు పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.

11.30 ఉ॥ ఒక ప్రక్క ఈ నేచురల్ కెలామటీస్‌ను తట్టకొంటూ ఇంకో ప్రక్క......

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ 304 నోటీసు చిల్లీ, కాటన్, టొబాకో ధరలకు సంబంధించి. ఆయన జనరల్ సిచ్యుయేషన్ క్రింద రెయిజ్ చేస్తున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నేను రైతులకు సంబంధించి తప్ప ఇక వేరే మాట్లాడడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సమాచారం వుండాలిగదా?

శ్రీ కె.విద్యాధర రావు:- అన్ని పాయింట్స్‌కు కాదు రిప్లయ్ ఇవ్వడానికి నాకు అవకాశం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304నోటీసు కాదని మీ దగ్గర సమాచారం వుండాలి గదా?

శ్రీ కె.విద్యాధరరావు:- అలా అంటే ఎలా? అవకాశం యివ్వమంటున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వాలు అయినా, ప్రజలకు ఏ రకమైన కష్టం వచ్చినా కూడా మానవతా దృష్టితో ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది. 1989వ సంవత్సరం నుంచీ 1994వ సంవత్సరం వరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నోసార్లు రైతుకు వచ్చిన ఇబ్బందుల్లో, గిట్టుబాటు ధరల విషయంలో, ఆఖరుకు ఆనియన్స్ విషయంలో కూడా, ఆరోజున ఆనియన్స్ ధర రు.40లు వుంటే మార్క్‌ఫెడ్ ద్వారా రు.400లకు కొని కృష్ణలో పోశాము. అలాగే ప్రొద్దుతిరుగుడు పువ్వు, వేరుశెనగ, ప్రత్తి విషయానికి వచ్చినప్పుడు పెద్దలు విజయభాస్కర రెడ్డిగారు కేంద్ర అగ్రికల్చర్ మంత్రితో మాట్లాడి రాష్ట్రంలో వున్న ప్రత్తి రైతులను ఆదుకోడానికి మార్క్‌ఫెడ్ మరియు సి.సి.ఐ. మధ్య ప్రాఫిట్‌షేర్, ఆ బేసిస్ మీద సి.సి.ఐ.ని ఒప్పించి మార్క్‌ఫెడ్ ద్వారా 40వేల బేళ్లు కొని ఎక్స్‌ఫోర్ట్ చేశారు. అలాగే మిర్చి విషయంలో ఆరోజున క్వింటాల్ రు.750లు వుంటే మార్క్‌ఫెడ్ 50శాతం సి.సి.ఐ. 50శాతం లాస్ భర్తాయించేటట్లు క్వింటాల్‌కు రు.1500ల చొప్పున ఆరోజున రైతు దగ్గర వున్న మిర్చిని కొన్నాము. భారత దేశ చరిత్రలోనే ఇది ఒక ఇన్సిడెంట్. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈరోజు వరకు కూడా ఎక్కడా కూడా ఇలాంటి సంఘటన జరగలేదు. అలాగే పొగాకు పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినప్పుడు అప్పుడున్న గౌరవ అధ్యక్షులు శ్రీపాదరావు గారి నేతృత్వంలో,ముఖ్యమంత్రిగారిని పొగాకు రైతులతో బాటు మేమందరం కలిశాము. అప్పుడు పెద్దలు విజయభాస్కరరెడ్డిగారు ఆరోజున కూడా ప్రధానమంత్రిగారిని ఒప్పించి రు.100కోట్లు రష్యాకు పెట్టుబడి పెట్టించారు. భారత దేశంలో వున్న వాళ్లు ఎవ్వరు కలలో కూడా అనుకోలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గం॥ 12-00లకు నాన్ అఫీషియల్ రిజల్యూషన్ వున్నది. మీరు ఒక్క ఇష్యూ మీదనే ఇంత సమయం తీసుకొంటే కష్టం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సీరియస్ ఇష్యూ సర్. దీనికి టైమ్ లిమిట్ చేస్తే అయ్యేది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిబేట్ మీద మాట్లాడండి. బడ్జెట్ మీద కూడా మీరు మాట్లాడవచ్చు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రు.100కోట్లు రష్యా ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టించి రైతుల దగ్గర వున్న పొగాకు కొనిచ్చారు. కానీ దురదృష్టవశాత్తు 1994వ సంవత్సరంలో ప్రజలను, రైతులను అయితే రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన ఈ తెలుగుదేశ ప్రభుత్వం 1996-97వ సంవత్సరంలో ప్రత్తి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేదంటే ఈ రాష్ట్రంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు రైల్‌రోకో, రాస్తారోకో చేశారు. కేంద్ర ప్రభుత్వంలో అప్పుడున్న పి.వి.నరసింహారావుగారి నాయకత్వంలో ప్రభుత్వం మొట్టమొదట 40వేల బేళ్లు కాని ఎక్స్‌పోర్ట్ చేయండని ఆర్డర్ ఇస్తే ఆ ఆర్డర్‌ను క్రింద వేసుకొని కూర్చొని-మరల రైల్‌రోకో, రాస్తా రోకోలు ఎందుకు చేశారో తెలియదు. ఇది ఎంత మోసం అంటే రైతులను ఎంత పచ్చిగా మోసం చేశారంటే ఈ రాష్ట్రం మంత్రులు ఎవ్వరు కూడా ఒక్క నిమిషం కూడా మంత్రులుగా వుండడానికి అసలు అర్హత లేదు. 40వేల బేళ్లు కేంద్ర ప్రభుత్వం ఆర్డర్ ఇస్తే క్రింద వేసుకొని వారు రాస్తారోకో, రైల్‌రోకోలు చేస్తారు. ఒక లక్ష బేళ్లు కొనమని చెబితే 20వేల బేళ్లు కొన్నారు. 1996-97వ సంవత్సరంలో రాష్ట్ర రైతులను ఆదుకోడానికి 20వేల బేళ్లు కొన్నారు. ఈ సంవత్సరం కేంద్రంలో వారి ప్రభుత్వం అధికారంలో వున్నది. అయినా సి.సి.ఐ.ని ఒప్పించలేకపోయారు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి కన్వీనర్‌గా వుండి సి.సి.ఐ.ని ఒప్పించలేకపోయారు. కానీ ఆరోజున వున్న ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి గారు ఒప్పించారు. 50శాతం షేర్ రాష్ట్ర ప్రభుత్వానికి సి.సి.ఐ. నుంచి వచ్చేటట్లు రెండు సార్లు సి.సి.ఐ.తోటి ఇప్పటి ముఖ్యమంత్రిగారు చర్చలు జరిపారు. మరి రిజల్ట్ ఏమిటి? మేము ఒప్పించామని చెబుతున్నాం. 50శాతం షేర్ మార్క్‌ఫెడ్‌కు వచ్చేలాగా ఒప్పించి సి.సి.ఐ. చేత 2లక్షల 75వేల బేళ్లు ప్రత్తి ఈ రాష్ట్రంలో కొనిపించామని ఈ సంవత్సరంగా చెబుతున్నాను. అలాగే ఈ సంవత్సరం 60వేల బేళ్ళు ఎక్స్‌పోర్ట్ చేశారని చెప్పారు. కానీ వాళ్లు ఇచ్చిన జవాబులో వరంగల్, ఆదిలాబాద్, గుంటూరు మరియు ప్రకాశం జిల్లాల్లో ప్రత్తి ఎంత పండుతుందనేది ఇచ్చారు. కానీ ఈ రోజున మార్క్‌ఫెడ్ ద్వారా ఒక్క వరంగల్‌లో ప్రత్తి కొంటున్నందున తతిమ్మా చోట్ల ఎక్కడయితే ప్రత్తి బాగా పండుతోందో అక్కడి రైతులు గొడవ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304మీద ఇంతసేపు మాట్లాడితే ఎలా? బడ్జెట్ మీద మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ఇంకా మిగతా మెంబర్స్‌కు కూడా అవకాశం రావాలి గదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ముఖ్యమైన విషయం సర్. ఈ రాష్ట్రంలోని రైతుల గోడు అసెంబ్లీలో చెప్పుకుందామన్నా చెప్పుకోలేని పరిస్థితి ఇక్కడ వున్నది. ఇక మేము మాట్లాడవద్దని చెప్పండి. మాట్లాడకుండా కూర్చుంటాము. చెప్పండి. ఏమిటిది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బి.ఎ.సి.మీటింగ్‌లో ఏమి మాట్లాడుకొన్నామనేది ఒక్కసారి గౌరవ సభ్యులను కూడా అడగండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఏమి బి.ఎ.సి.మీటింగ్ సర్.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మొదలే రైతుల సమస్య. సమయం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేనుకాదనలేదు. త్వరగా కానియ్యండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మొదలు పెట్టినప్పటినుంచీ బెల్ కొడుతున్నారు. ఇప్పుడు గుంటూరు, ప్రకాశం ఇవన్నీ వదిలివేసి ఎందుకు వరంగల్‌లోనే ప్రత్తి కొంటున్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రత్తి పండించిన రైతులు, రైతులు కాదా? మరి చిల్లీస్ విషయంలో ఈ రోజున రాష్ట్రంలో బాగా పండిన మాట నిజమే. మార్కెట్ యార్డుకు చిల్లీ తీసుకొని వస్తే కొనే దిక్కులేక, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దర్శి ఎన్నికల ప్రచారానికి వెళ్ళేప్పుడు 3-2-97వ తారీఖున 45 నిమిషాల సేపు ముఖ్యమంత్రిని రైతులు ఘెరావ్ చేయడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రులు వాళ్ళకు ఎస్యూరెన్స్ ఇచ్చారు. వాళ్ళకు సరైన గిట్టుబాటు ధర లభించేటట్లు, అలాగే ట్రేడర్స్ చేత పండించిన పంటను కొనేటట్లు ఇమీడియట్‌గా చర్య తీసుకొంటానని 3-2-97న ఎస్యూరెన్స్ ఇచ్చారు. కానీ ఈ రోజు 21-2-97వ తారీఖు. ఈ రోజు రాష్ట్ర అసెంబ్లీలో చర్చకు వస్తే మంత్రిగారు ఇచ్చిన సమాధానం చైనాలో పంట బాగా పండిందట, మన రాష్ట్రంలో వున్న రైతులు పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడారు. కాబట్టి అంతకన్నా మేము చేయగలిగింది ఏమీ లేదని చెప్పారు. చెప్పకనే వాళ్ళ చేతకానితనాన్ని ఈ ప్రభుత్వం యొక్క చేతకానితనాన్ని రిటెన్ ఆన్సర్‌లోనే ఈ రాష్ట్ర మంత్రిగారు ఒప్పుకొన్నారు. రైతులు పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడుతూ వుంటే డిపార్ట్‌మెంట్ కళ్ళు మూసుకొన్నదా? మరి ఆ డిపార్ట్‌మెంట్ ఎందుకు వున్నది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నాగేశ్వరరావుగారు మాట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- ఇదేమిటండీ. తమరు మా హక్కులను కాపడడం కోసం మాట్లాడుతున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- చాలా సమయం అయిపోయింది. ఇంత సేపు 304 మీద మాట్లాడితే ఎలా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- తమరు ప్రభుత్వం యొక్క ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం సభను నడుపుతున్నారా? లేక మా హక్కులను కాపాడడం కోసం మాట్లాడుతున్నారా మాకు అర్థం కావడంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- లక్ష్మీనారాయణగారు నేను కాదని అనలేదు. 304 నోటీసు మీద చాలా మంది సభ్యులు మాట్లాడే వారు వున్నారు. సమయం ఎక్కువ తీసుకోకండి. ఈ ఇష్యూ మీద తమరు ఒక్కరే కాదని అన్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- బాధ్యత కలిగిన మంత్రిగారు ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదంటే, పెస్టిసైడ్స్ ఎక్కువ వాడారు. మేము ఏమి చేయలేకపోయామని ఆన్సర్ ఇస్తున్న దాని మీద మాట్లాడకుండా తమరు కూర్చోమంటే కూర్చుంటాము. చెప్పండి. ఈ డిపార్ట్‌మెంట్ ఏమీ చేస్తున్నదని అడుగుతున్నాను.

11.40 ఉ॥ శ్రీ కె. విద్యాధరరావు :- వారు కంగారు పడితే ఎట్లా? భుజాలు తడుముకుంటే ఎట్లా? వారిని మాట్లాడమనండి. జవాబు చెబుతాను.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- వారు ఆ పోర్ట్ ఫోలియోలో ఎందుకు వున్నట్లు? రైతులు ఆకలి చావులు చస్తూ వుంటారు. ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చిన తరువాత ఏమి చేయలేము అని చేతులు దులుపుకుంటే విని కూర్చోమంటారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు చెప్పేదేదో చెప్పండి. మంత్రిగారు జవాబిస్తారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- ఊరికే వారు చెప్పేది విని కూర్చోమంటారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇక మీ యిష్టం. త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, వారు ఇచ్చిన సమాధానాన్ని బట్టి సమస్య మీదనే మాట్లాడుతున్నాను. సమస్యకు పరిష్కారం ఎక్కడా ఇవ్వలేదు. చైనా మార్కెట్‌లో ఎక్కువ పంట ఉండడటంవల్ల మన రాష్ట్రంలో పండిన పంట విషయంలో రైతులు పెస్టిసైడ్‌ను రాంగ్‌గా యూజ్ చేయడంవల్ల, మన రాష్ట్రంలో పండిన పంటకు ఇంటర్నేషనల్‌గా మార్కెట్ లేదని, అందుకని మేము ఏమీ చేయలేక పోయినామనీ మంత్రిగారు అన్నారు. అంతే కదండీ! ఈ రకంగా రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పొగాకు పరిస్థితి వచ్చేసరికి ఏమి చేస్తారో చెప్పలేదు. పొగాకు మార్కెట్‌లోకి వస్తోంది. టొబాకో బోర్డు వారు 16వ తేదీ నుండి కొంటారని అన్నారే తప్ప పరిష్కారం ఏమిటో చెప్పలేదు. 3.2.97 నాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఎస్యూరెన్సు యిచ్చారు. 21వ తేదీ నాడు రాష్ట్ర శాసనసభలో చర్చ చేస్తూ వున్నాము. ఈ 18 రోజులుగా ఏమి చేశారని అడుగుతున్నాను. నడి రోడ్డు మీద రాష్ట్ర ముఖ్యమంత్రిని రైతులు గంటసేపు నిలబెడితే అక్కడ ఎస్యూరెన్సు ఇచ్చి వచ్చారు. ముఖ్యమంత్రిగారి ఎస్యూరెన్సు వల్ల రైతులకు ఒరిగింది ఏమీ లేదు. 18 రోజుల తరువాత రాష్ట్ర శాసనసభలో రైతుల గోడు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వడంలేదు. దొంగతనంగా డిటొనేటర్స్ దాచిన వారిని సపోర్టు చేస్తూ, రక్షించడానికి ప్రభుత్వం పూనుకుంటే తప్ప రైతుల సమస్యలను గురించి చర్చించడానికి, మాట్లాడడానికి టైము ఇవ్వడంలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక పూర్తిగా ప్రజలను, రైతులను మరచిపోయారు. ముఖ్యంగా రైతుల నడ్డి విరిగేదాకా, కాదు చనిపోయేదాకా ఈ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి కనబడడంలేదు. రాష్ట్ర రైతులను, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో మిర్చి, పత్తి, పొగాకు పండించే రైతులను ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందో చెప్పవలసిన అవసరం ఉంది. సభాముఖంగా జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య పంటలు పండించే రైతాంగం విపరీతమైన మనస్థాపానికి గురి అయిన పరిస్థితిలో, గిట్టుబాటు ధరలు లేక, ప్రతి సంవత్సరం అధిక వ్యవసాయ పెట్టుబడులు పెట్టవలసిన పరిస్థితి వచ్చిన తరువాత, పండిన పంటను సక్రమమైన ధరకు అమ్ముకోలేక అప్పుల పాలైన పరిస్థితిని మనమంతా ఆందోళనకరంగా

చర్చిస్తూ వున్నాము. ఇక్కడ పార్టీ రహితంగానే ఈ అంశాలను చర్చించాలి. వీలైనంతవరకు ఏదయినా పరిష్కారమార్గం వైపు ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో నేను మాట్లాడదలచుకున్నాను. కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు మిర్చిని కొనిపించారు. అలాగే రష్యా వారికి మనం చాలా బాకీలు ఉన్నాము. రు.100 కోట్లు అడ్వాన్సు ఇచ్చి పొగాకు కొనిపించారు. సంతోషం. మనం దాన్ని కాదనవలసిన అవసరంలేదు. ఈనాడు ప్రభుత్వం ముందున్న అంశం పత్తికి సంబంధించినది. పంట ఒక లక్షా 26 వేల టన్స్ పండుతూ వుందని చెబుతున్నారు. నేను ఒక మాట అంటున్నాను. నిజమే, చీఫ్ మినిస్టర్ సి.సి.ఐ. కార్పొరేషన్ ఛైర్మన్‌తో మాట్లాడారు. కేంద్రానికి ఉత్తరాలు వ్రాశారు. స్పందిస్తున్నారు. మేము ఏమీ అనడంలేదు. అల్టిమేట్‌గా వచ్చే రిజల్ట్ ఏమిటి? అధ్యక్షా, విద్యాధరరావుగారు సపోర్ట్ ప్రైస్ గురించి చెప్పి, అంతకంటే బాగానే ఉంది కనుక తృప్తి పడండి అని చెబుతున్నారు. తమ జవాబులో మన ప్రత్తి రకాలను బట్టి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రు.1290 నుండి రు.1420 వరకు ఉంది అని సపోర్ట్ ప్రైస్ కంటే ఎక్కువే ధర వస్తోందని అంటున్నారు. వరంగల్ జిల్లా మార్కెట్‌లో రు.1600 నుండి రు.1700 వరకు వుందని అంటున్నారు. సపోర్ట్ ప్రైస్ కంటే అదనంగా ధర వుంది కనుక తృప్తిపడండని చెబుతున్నట్లుగా ప్రభుత్వ ధోరణి కనపడుతోంది. ఇది సరియగు విధానం కాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. వరంగల్ మార్కెట్‌లో సి.సి.ఐ. ద్వారా కొనిపిస్తున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా 35 వేల క్వింటాల్స్ బదులు మరో 65 వేల క్వింటాల్స్ కొనడానికి అవకాశం యిచ్చారు. వీలైతే అన్ని చోట్లా కొనండి. లక్ష్మీనారాయణగారు అన్నట్లు గుంటూరులో కూడా పర్చేజింగ్ సెంటర్ పెట్టండి. అందువల్ల కూడా సమస్య పరిష్కారం కాదు. సి.సి.ఐ. ద్వారా 5 లక్షల బేళ్ళ ప్రత్తిని కొనిపించే పరిస్థితి లేకుండా, కనీసం రు.2 వేల పై చిలుకు ధర పలికేటట్లు ఏర్పాటు చేయకుండా సమస్య పరిష్కారం కాదు. సి.సి.ఐ. 5 లక్షల బేళ్ళు కొనే పరిస్థితి వచ్చే విధంగా ఒత్తిడి చేయాలి. అవసరమైతే శాసనసభ ద్వారా తీర్మానం చేయాలి. గత అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించాము. ధరలు పలకక ప్రత్తిరైతులు విపరీతమైన ఇబ్బందులను గురియగుచున్నారు. సపోర్ట్ ప్రైస్ చాలా తక్కువగా ఉంది. సి.సి.ఐ.ని ఎలెర్ట్ చేసి మార్క్‌ఫెడ్ ద్వారా, రైతాంగాన్ని ఆదుకోవడం కోసం, పర్చేజింగ్ సెంటర్స్ పెట్టి కొనవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అధ్యక్షా రైతుకు పెట్టుబడి రు.15 వేల నుండి రు.20 వేల వరకు అవుతోంది. ఎరువుల ధరలు పెరుగుతున్న మాట వాస్తవం. పురుగు మందుల ధరలు, కరెంటు చార్జెస్ పెరుగుతున్నాయి. ఈ రకంగా ఇన్‌పుట్స్ ధరలు పెరుగుతున్నాయి. ధరలు మాత్రం తగ్గుతూ వున్నాయి. ఈ రకంగా పరిస్థితులు ఉంటే, పండించిన వాణిజ్య పంటల మీద గిట్టుబాటు ధరలు రావడంలేదు. వాణిజ్య పంటల మీద విదేశీ మారకద్రవ్యం కూడా వస్తుంది. టొమేటోల విషయంలో మనకు ఫారిన్ ఎక్స్ఛేంజ్ వస్తోంది. అందుకని దీన్ని ప్రత్యేక అంశంగా భావించి ఆదుకోవడానికి ప్రయత్నం చేయకపోతే, ప్రత్తిరైతులు గతంలో మాదిరిగా ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రత్తి రైతుల ఆత్మహత్యలు, కాల్పులు మొదలగు ఘటనలు మనం గతంలో చూశాము. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా, ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతాంగం యొక్క సమస్యలకు పరిష్కారం మార్గం చూపే ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా మిర్చి కూడా వాణిజ్య పంట. మిర్చి పంట ఎక్కువగా పండింది. చైనా కూడా మార్కెట్‌లోకి ఎంటర్ అయింది. మన పంటకు పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడడంవల్ల నాణ్యత తగ్గింది. ఈ రీజన్స్ చెప్పి రైతులను ఈనాడు మరొక మార్గం వైపు ప్రయాణం చేయించే ఆలోచన జరుగుతోంది. నాకు తెలిసినంత వరకు గత సంవత్సరం, అంతకు ముందు సంత్సరం కూడా చైనా మార్కెట్‌లో ఉంది. మలేషియాకు, సింగపూర్‌కు, శ్రీలంకకు మనం గతంలో మిర్చి ఎగుమతి చేశాము. లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు కొన్ని సందర్భాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా కొని నిల్వ ఉంచి కష్టనష్టాలను భరించాము. మన ఏరియాలో పండిన మిర్చి విషయంలో కూడా నాణ్యతలో లోపం లేదు. ఇప్పుడు మనం ఎగుమతి చేయడం కోసం ఆ దేశాలకు మన తరఫున ఎవరినైనా పంపుదాము. ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఏయే అవకాశాలు వుంటే వాటినన్నింటిని వాడుకొని ఎక్స్‌పోర్ట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. సపోర్ట్ ప్రైస్ పెట్టడమే కాకుండా మిగతా వాణిజ్య పంటల విషయంలో పెట్టినట్లుగానే చిల్లీస్ బోర్డు పెట్టండి. సెంట్రల్ గవర్నమెంట్‌ను యింప్రెస్ చేయడానికి ప్రయత్నం చేయండి. సి.సి.ఐ., టొబాకో బోర్డు వున్నాయి. విత్తనాలకు ఒక బోర్డు వుంది. ఆంధ్ర రాష్ట్రంలో మిర్చి ముఖ్యమైన వాణిజ్య పంట. లక్షలాది మంది రైతాంగం, పేద ప్రజలు దీనిపై ఆధారపడి బ్రతుకుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎగుమతుల కొరకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. వారు చెప్పిన లెక్కల ప్రకారమే ఏటా ప్రైస్ తగ్గుతూవచ్చి 1993లో ఏ ప్రైస్ ఉందో, ఆ దశకు పోతున్నాము. ఖమ్మం మార్కెట్‌లో రు.2,200 వుందన్నది వాస్తవం కాదు. ఇతర చోట్ల రు.2,100 వుంది. కొన్ని చోట్ల రు.1800కి కొంటున్నారు. నోట్‌లో గుంటూరులో రు.3000 చిల్లర, ఖమ్మంలో రు.2,200, వరంగల్‌లో ఇంకా కొంచెం తక్కువ వుందని వ్రాశారు. ఇది వాస్తవం కాదు. మీ జవాబు వాస్తవాలను ప్రతిబింబించడం లేదు. మార్కెట్లో ధర చాలా తక్కువగా వుంది. మిర్చి రైతులు ఆందోళన చేసి సదస్సులు పెడుతున్నారు. ఈ రోజు పత్రికల్లో చూశాను. చాలా చోట్ల ఆందోళన జరుపుతున్నారు. మార్క్‌ఫెడ్ యిమిడియేట్‌గా మార్కెట్లో ఎంటర్ అయి కనీస మద్దతు ధర రు.2000కు పైన ప్రకటించితే తప్ప వచ్చే సంవత్సరం రైతు వ్యవసాయం చేసే వైపుకు ప్రయాణం

11.50 ఉ॥ చేయలేడు అని తమ ద్వారా మంత్రిగారికి తెలుపుతున్నాను. కొన్ని అయాచితమైన సలహాలిస్తున్నారు. ఏదో గోడౌన్‌లో స్టాకు చేసుకొని కొంత కాలం ఆగమని, అగితే ధర వస్తుందని, అయితే అలా ఆగి, తక్కువ ధరకు అమ్ముకున్న దశ కూడా చూశాం. సపోర్టు ప్రైస్ మీరు ఇచ్చి, గోడౌన్స్‌లో పెడితే 75 శాతంవరకూ అడ్వాన్సు చేస్తామని చెబుతున్నారు. అన్ని చోట్లా శీతలీకరణ గిడ్డంగులు లేవు. గిడ్డంగులు ఉన్నచోట అటువంటి ఆలోచన చేద్దాం. మీరు పరపతి సౌకర్యం యిస్తే చేద్దాం. కాని సపోర్టు ప్రైస్ ఇస్తేనే గ్యారంటీ వుంటుంది. లేకపోతే ఇబ్బందులు కలుగుతాయి.

అధ్యక్షా, ఇక మూడవది టుబాకో, టుబాకోను డీప్ సౌతులో కొనుగోలు ప్రారంభించారు. కనిగిరి, పొదిలి ప్రాంతాలలో అయితే ఇంకా సౌత్‌కు రాలేదు. అట్లాగే నార్త్ ఏరియా ఉంది. ఖమ్మం, వరంగల్, ఉభయగోదావరి జిల్లాలు, జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలలో యింకా కొనుగోలు ప్రారంభించలేదు. నాకు తెలిసినంతమేరకు గత సంవత్సరం కంటే పెట్టుబడి పెరిగింది. రైతు పెట్టిన పెట్టుబడి పెరుగుతూ వస్తోంది. వారు ఎక్కువ రేటు పెట్టి కొన్నారు.

రెండు మూడుసార్లు తుఫాను వస్తే సీడ్‌బేస్ పోతే రెండు మూడుసార్లు రీప్లాంటేషన్‌ను పరిస్థితి వచ్చింది. అందువల్ల పెట్టుబడులు పెరుగుతున్నాయి. గత సంవత్సరం మార్కెట్ లేక టుబాకో వుందని చెబుతున్నారు. ఇంకా నార్త్, సౌత్ ఏరియాలలో బయ్యింగ్ పాయింట్స్ ఓపెన్ చేయలేదు. డీప్‌సౌత్‌లో గత సంవత్సరం రేటు బాగానే వుందని తృప్తికరమైన సమాధానం చెప్పడం సరైంది కాదు. ఖమ్మం, వరంగల్, కృష్ణా జిల్లా కంచికచెర్ల, ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లాలో తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉంది. మీరు కొద్దిగా టుబాకో బోర్డును ఎలర్టు చేసి, టుబాకో బయ్యింగ్ పాయిట్స్‌ను ఓపెన్ చేయించి, కనీస మద్దతు ధర రైతుకు వచ్చేటట్లు, ప్రొడక్షన్ ఖర్చును దృష్టిలో వుంచుకుని, కొనుగోలు చేసేటట్లు చూడాలి. బయ్యర్సు తక్కువ మంది వచ్చారని చెబుతున్నారు. ఐ.టి.సి. మీద దాడి జరిగేక ఐ.ఎల్.టి.డి. వాళ్ళు కొనుగోలు చేస్తారో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఐ.ఎల్.టి.డి. వారికి నచ్చచెప్పి అయినా సరే మార్కెట్‌లో వాళ్ళచేత బయ్యింగ్ పాయింట్స్ పెట్టించి, మీరు కూడా మార్కెట్‌లోకి ఎంటరై, ఎవరైతే గత సంవత్సరం కొనుగోలులో ఉన్నారో వారిని పిలిచి, సపోర్టు ప్రైస్‌కు ప్రయత్నం చేయకపోతే, మిర్చి, కాటన్, టుబాకో రైతులు ఇబ్బందులు పడతారన్న వాస్తవాన్ని అంగీకరించి, సపోర్టు ప్రైస్ రావడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. అవసరమైతే ఢిల్లీకి వెళ్ళి, అవసరమైతే శాసనసభలో తీర్మానం చేసి, చిల్లీస్ బోర్డును ఏర్పాటు చేసి, అదే విధంగా సి.సి.ఐ. నుంచి అదనపు కొనుగోళ్ళు ప్రారంభింప చేయడం టుబాకో బోర్డును ఎలర్టు చేయడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. భారతి :- అధ్యక్షా, నాకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు అనేక విషయాలు సభ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం రైతుల పరిస్థితి చాలా అగమ్యగోచరంగా ఉంది. రైతులు పండించే వ్యాపార పంటల విషయంలో ప్రభుత్వానికి ఒక అవగాహన అసలు లేనట్లు కనబడుతోంది. గత సంవత్సరం అంతా ప్రత్తి పండించిన రైతులు రాస్తారోకోలు, ఆందోళనలు, ధర్నాలు, నిరాహారదీక్షలు చేసి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే విధంగా తమ ఆవేదనను వ్యక్తపరిచారు. గత సంవత్సరం అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఈ సంవత్సరం ఏరకంగానూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. గత సంవత్సరం మేము రైతు సంఘంగా 15 లక్షల బేళ్ళు విదేశీ ఎగుమతుల కోసం లైసెన్సులు కావాలని కోరివున్నాం. కాని 5 లక్షల బేళ్ళు ఎగుమతులు అయినాయని, మనకు అర్డర్సు వచ్చాయని చెప్పడం జరిగింది. 3 లక్షల బేళ్ళు మాత్రం కొన్నారని చెప్పారు. గత సంవత్సరం రైతుల ఆందోళనను గమనించి ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యలు ఏవీ తీసుకోలేదు. ఈ సంవత్సరం కౌలు రైతు ఎకరా ఒక్కింటికి ప్రత్తి పండించినందుకు రు.15 వేల నుంచి రు.20 వేల వరకూ ఖర్చు పెట్టడం జరిగింది. అతడు వాడే ఎరువులు, పురుగుల మందులు వాటి ఖర్చులు పెరిగిపోతున్నాయి. వాటిని కంట్రోల్ చేసే పరిస్థితి మన ప్రభుత్వ దృష్టిలో లేదు. అదే విధంగా దిగుబడులు కూడా కొన్ని సంవత్సరాల నుండి చూస్తే ఈ సంవత్సరం తగ్గేయి. ఎకరా ఒక్కింటికి 8 నుంచి 12 క్వింటాళ్ళ అంటే అది చాలా కష్టసాధ్యమైన విషయం. కొనుగోళ్ళు కూడా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసేవరకూ సి.సి.ఐ. ఎక్కడా తమ సెంటర్సును తెరవని పరిస్థితి ఉంది. అందుకని

సి.సి.ఐ.ని ఇందుకోసం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అనేక సందర్భాల్లో మేము అభ్యర్థించడం జరిగింది. అయినప్పటికీ సి.సి.ఐ. ప్రైవేటు వ్యాపారులు కొన్న తరువాతనే కొనుగోలు చేస్తోంది. అలా కాక సరాసరి సి.సి.ఐ. సెంటర్స్‌ను ఏర్పాటు చేసి. వాటి ద్వారానే రైతుల నుంచి సరాసరి కొనుగోలు చేయాలని మేము ఆందోళన చేయడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రభుత్వం చెప్పే లెక్కలన్నీ అవాస్తవాలు. ప్రత్తి కొనుగోళ్ళు 1200 నుంచి 1500 రూపాయలకు మించి లేదు. కాని ఇప్పుడు రు.1750, రు.1850 ఉన్నదని చెబుతున్నారు. ఇది మాత్రం వాస్తవం కాదు.

మిర్చి విషయానికొస్తే ఈ సంవత్సరం రైతు రు.20 వేల నుంచి 25 వేల వరకూ పెట్టుబడులు పెట్టాడు. ఎకరా ఒక్కింటికి అంత చొప్పున పెట్టాడు. గత సంవత్సరం నష్టాలు పూడ్చుకోడానికి పేద రైతులు కౌళ్ళక తీసుకుని రు.6 వేల నుంచి 8 వేల వరకూ కౌలు ముందుగానే చెల్లించి, అదనపు పెట్టుబడులు పెట్టి మిర్చి పండిస్తే, మిర్చిని కొనే దిక్కులేదు. మొన్న జరిగిన ఎన్నికలలో ముఖ్యమంత్రిగారు అనుకోకుండా మార్కెట్‌యార్డుకు వచ్చేసరికి వేలాది మంది రైతులు వారిని ఘెరావ్ చేశారు. ఆ రోజు మార్కెట్ యార్డు నుండి వారొక ప్రకటన చేశారు. రు.1800 లకు మిర్చి కొంటామని, మీరంతా మార్కెట్ యార్డుకు తీసుకురమ్మని అన్నారు. తీరా తెచ్చాక రు.1200 లేక రు.1300 అడిగేరు. మాకు గుంటూరులో కూడా రు.1200 రేటు లేదు. అందుకనే తక్కువ స్థాయి మిర్చిని రు.600కు అడుగుతున్నారు. 1200 నుంచి 600 మించి ఎవరూ మిర్చి కొనడంలేదు. ప్రైవేటు వ్యాపారులు కొని నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం యిస్తోంది. మేముకొనే ఏర్పాటు చేస్తామని, కనీసం రు.1800, రు.2000, రు.2100లకు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. కాని ఆచరణలో ఆ చర్యలు జరగలేదు. కాని ప్రైవేటు వ్యాపారులు మాత్రం కొని నిల్వ చేసుకుంటున్నారు. గిడ్డంగులు, శీతలీకరణ గిడ్డంగులలో నిల్వ చేసుకోమని చెబుతున్నారు. కాని చరిత్ర చూస్తే, గత సంవత్సరం ఇదే హౌస్‌లో నేను ఆందోళనతో ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. రు.10 కోట్ల విలువైన మిర్చిని శీతలీకరణ గిడ్డంగులలో నిల్వ చేస్తే ఒకే ఒక సంస్థ రైతాంగాన్ని మోసం చేసింది పదే పదే. అదే సంస్థ గత సంవత్సరం కూడా అక్కడ ఉన్న సరుకును వేరే చోటుకు తరలించి, ఖాళీ గిడ్డంగులకు నిప్పు పెట్టారు. ఆ నిప్పు ఇప్పటికీ చల్లారలేదు. ఇప్పటి వరకూ మండుతూనే ఉంది.

12.00 మ॥ ఆ విధంగా శీతల గిడ్డంగులను ఖాళీ చేసి ఆ గిడ్డంగులను తగులపెడితే ఇంతవరకు ఏ రకమైన నష్టపరిహారాన్ని వారి నుండి వసూలు చేయలేదు. అటువంటప్పుడు ఏ నమ్మకంతో తమ ఉత్పత్తులను గిడ్డంగుల్లో, నిలువ చేసుకోవడానికి రైతులకు ధైర్యం ఉంటుందని అడుగుతన్నాను. ఇంతవరకు ఈ రైతులకు ఏ రకమైన నష్టపరిహారం ఇవ్వడంగాని, లేద ఆ సంస్థ ద్వారా ఇప్పించడానికిగాని పూనుకొన్న పరిస్థితి లేదు.

మరొక విషయం ధాన్యం గురించి తుపాను కారణంగా మా జిల్లాలో నాట్లు లేటుగా పడ్డాయి. సరిగ్గా కోతలు కోసేసమయంలో వారం, పది రోజులపాటు తుఫాను వల్ల కోసిన ధాన్యం తడిసి, రంగు మారిపోయింది. కోయకుండా నిలువ ఉంచిన ధాన్యం, బ్రైమ్

మించిపోవడంవల్ల, పొట్టలు విరిగిపోయాయి. అందుకని రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో హౌస్‌లో మంత్రిగారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. అంతేకాకుండా, మిర్చి రైతుల విషయంలో మధ్యదళారీలు రైతుల్ని దగా చేస్తున్నారు. కాబట్టి మధ్యదళారీల నుండి రైతుల్ని కాపాడటానికి ప్రభుత్వం ఏ కరమైన చర్యలు తీసుకొంటుందో కూడా ప్రభుత్వం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా పత్తిని సరైనటువంటి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకొంటారో మంత్రిగారు ఈ హౌస్‌లో హామీలివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రమేష్‌బాబు (వరంగల్) :- అధ్యక్షా, వాణిజ్య పంటల విషయంలో రైతులు ఆందోళన చెందుతున్న మాట వాస్తవమే. మా వరంగల్ మార్కెట్‌లో పత్తి రైతులు గత నెల, రెండు నెలల నుండి చాలా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొని వచ్చినప్పుడు రు.1800లు అని చెప్పి, తరువాత ఒక్కసారే రు.1600, రు.1700 ల ఆ విధంగా 100, 200 రూపాయలు ఒకేసారి తగ్గింది. వ్యాపారస్తులు కొనుగోలు చేయడం జరుగుతున్నది. రైతులందరూ ఒకేసారి తమ సరుకును మార్కెట్‌కు తీసుకొని రాగానే ఇమ్మిడియట్‌గా రేటు పడిపోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మా వరంగల్ మార్కెట్‌ను స్తంభింపచేశారు. రైతులందరూ కూడా ఆందోళన చేశారు. మార్కెట్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. దీని విషయంలో వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులందరం కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అయ్యా, మా దగ్గర ఉన్న రైతాంగం ఆందోళనతో ఉన్నది, దానికి ప్రత్యామ్నాయంగా ఏదో ఒకటి చేయకపోతే రైతులు నష్టపోతారని ముఖ్యమంత్రిగారితో చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ఈ నెల 10వ తారీఖున వరంగల్ జిల్లాకు చెందిన రైతు సేవా సమితి నాయకులను, వ్యవసాయ శాఖ మంత్రి విద్యాధరరావును, కడియం శ్రీహరిని, మార్కెటింగ్ శాఖ మంత్రి ఎల్లారెడ్డిని, తరువాత మార్కెటింగ్ శాఖాధికారులను పిలిపించి చర్చించడం జరిగింది. ఆనాటి సమావేశంలో కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి. నాయకులందరూ కూడా వచ్చారు. సుమారు గంటన్నర సేపు ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది. ఏ రకంగా ధరల్ని నిలకడగా ఉంచి, రైతులకు న్యాయం చేయాలన్న దాని మీద వివరంగా డిస్కస్ చేయడం జరిగింది. ఆనాటి సమావేశంలో సి.సి.ఐ.కి చెందిన కొంత మంది అధికారులు రాలేదు కాని మార్క్‌ఫెడ్‌కు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. పత్తి రైతులు ఆందోళనను రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా ఢిల్లీలో జాలప్పగారితో చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండే 75 వేల బేళ్ళ పత్తిని కొనుగోలు చేయవలసిందిగా ముఖ్యమంత్రి జాలప్పగారిని కోరి, ఆ విధంగా పర్మిషన్ తీసుకోవడం జరిగింది. సి.సి.ఐ. అధికారులకు ఈ విషయంలో ఖచ్చితమైన ఆదేశాలివ్వడం జరిగింది. ముఖ్యంగా వరంగల్‌కు సంబంధించి ఖచ్చితంగా 1850 రూపాయలకు తగ్గకుండా కొనాలని ఆదేశించడం జరిగింది. దాని ఫలితంగా ఫిబ్రవరి 10వ తేదీన మీటింగ్ జరిగిన నాటి నుండి ఈ 21వ తేదీ వరకు సుమారు 23 వేల బేళ్ళ పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గతంలో నేను మూడుసార్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా

ఉన్నాను. సి.సి.ఐ. వాళ్ళు కొనుగోలు చేసేటప్పుడు వారికి సరైన యంత్రాంగం [illegible] కాటాలను పెట్టుకొని పని చేసే వారు కూడా చాలా తక్కువగా ఉన్నారు. ఒకే రోజు [illegible] వేల బేళ్ళ పత్తి వస్తే మూడు, నాలుగు వేల వరకు మాత్రమే నామినల్‌గా కొనుగోలు చేయడం జరుగుతున్నది. ఒక పక్కన సి.సి.ఐ. వాళ్ళు రు.1850లు పెట్టి కొనుగోలు చేస్తూ ఉంటే, మరొక పక్క వ్యాపారస్తులు రు.1800లు, రు.1750లకు కొనుగోలు చేస్తున్నారు. దానివల్ల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు, [illegible] మంత్రిగారు సి.సి.ఐ. వాళ్ళకు ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. సరుకు మొత్తం ఎంత ఎక్కువ వస్తే, అంత కొనుగోలు చేసి, అప్పటివరకు ఒకే రేటును అమలు చేయవలసిందిగా [illegible] కోరుతున్నాను. అదే విధంగా సి.సి.ఐ., మార్క్‌ఫెడ్, వ్యాపారస్తుల మధ్య రేట్లు తేడా లేకుండా చూసేందుకు ఒక అఖిలపక్ష కమిటీని వేసి, అందులో అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్ళను వేసి, ఏ రకంగా రైతులకు న్యాయం చేయగలుగుతామో ఒకసారి విచారించి రైతులకు న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టర్‌గారూ, రిప్లయ్ ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సార్, ఇంకా కొంత మందిని మాట్లాడనీయండి. ఇది ఇంపార్టెంట్ సార్.

శ్రీ కె. విద్యాధరరావు :- సార్, క్లారిఫికేషన్స్ అడగమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- పార్టీకి ఇద్దరు చొప్పున ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లేదండి. టైమ్ అయిపోతోంది. కాశిరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- పార్టీకి ఒకరికి ఇవ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అటు (తెలుగుదేశం) వైపు అయిపోయింది కదండీ. ఇప్పుడు ఇటు (కాంగ్రెస్ వైపు) నుండి రెండవసారి ఛాన్స్ ఇవ్వండి

శ్రీ వంకా సత్యనారాయణ :- సార్, చిన్న సబ్మిషన్ అండి. మీరు టైమ్ ఫిక్స్ చేయండి. ఇవాళ నాన్-అఫీషియల్ డే. మాకు ఉన్న హక్కు అది. అయితే ఇప్పుడు చర్చిస్తున్నది కూడా ప్రజల సమస్య కాబట్టి మీరు ఎంత మంది మాట్లాడాలో నంబర్ ఫిక్స్ చేయండి. టైమ్ ఫిక్స్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కాశిరెడ్డిగారూ, ఫైవ్ మినిట్స్ తీసుకోండి.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :- అధ్యక్షా, ప్రత్తి, పొగాకు, మిర్చి రైతాంగం చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసినందువల్ల రెండు, మూడు పంటలు వేసినందువల్ల కూలిరేట్లు పెరిగిపోయి, ఎరువుల కానివ్వండి, పెట్టుబడులు పెట్టడం కానివ్వండి ఎక్కువగా పెట్టడం జరిగింది. ముఖ్యంగా పొగాకు పండించేటటువంటి

ప్రకాశం జిల్లా రైతాంగం చాలా దారుణమైన పరిస్థితిలో ఉంది. ఎకరానికి 13, 14 వేల రూపాయలు ఖర్చువుతున్నది. 81.4 మిలియన్ కేజీల పొగాకును పండించాలని బోర్డు నిర్ణయించినప్పటికీ, ఈ రోజుకి 135 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి ఉన్నందువల్ల రైతులకు బ్యారల్స్ చాలక, క్యూరింగ్ చేయకుండానే వేస్ట్ అయిపోయింది. క్యూరింగ్ చేసిన పొగాకులో కూడా నూటికి అరవై శాతం మాడు వచ్చినందు వల్ల ఎందుకూ పనికిరాని పరిస్థితులు ఏర్పడ్డాయని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఐ.ఎల్.టి.డి. సహకారంతో పొగాకు కొనుగోలు కేంద్రాలు తెరిచి నప్పటికీ, రైతులకు లాభసాటి రేటు రాని పరిస్థితి ఉన్నది. ఈ పొగాకు ద్వారా సెంట్రల్ ఎక్సైజ్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి సాలీనా నాలుగు వేల కోట్ల రూపాయల ఆదాయం ఈ వేళ వస్తున్నప్పటికీ, కేంద్రం నుండి ఏ విధమైన రక్షణ రైతులకు లభించే పరిస్థితి లేదు.

12.10 మ॥ కేవలం పొగాకు బోర్డు మధ్యవర్తిగా పొగాకు కొనుగోలు చేసే కేంద్రంగా ఉంది తప్ప అంతకు మించి పొగాకు బోర్డు పొగాకు రైతులు అదుకొనే పరిస్థితిలో లేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో మన పొగాకు నాణ్యతగల పొగాకుగా మంచి పేరుంది. గతంలో కొంత మంది పెద్దమనుషులు పొగాకు బేళ్ళలో అరటి ఆకులు పెట్టిచేయడం వలన మనకున్న రెప్యుటేషన్ పోయింది. ఇప్పుడున్న పరిస్థితిలో మనం రష్యాకు 3000 కోట్లు రీపేమెంట్ చేయాలి. ఇటువంటి పరిస్థితిలో ఈ ఉత్పత్తికి అధికమయిన ఆర్డర్లు తెచ్చి, ఉత్పత్తి పెంచి పొగాకు కొనుగోలు భారీగా జరిగే విధంగా రైతులను ఆదుకోవచ్చనే 1984లో పొగాకు గ్రోయర్స్ అసోసియేషన్‌ని ఎన్.టి. రామారావుగారు ఏర్పాటు చేశారు. అదే పొగాకు గ్రోయర్స్ అసోసియేషన్‌ను ఉపయోగించి వ్యాపారస్తులు, ట్రేడర్స్ యూనిఫారంగా ఫామ్ అయి రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారు. అటువంటి రైతులను ఆదుకోవడానికి టుబాకో గ్రోయర్స్ అసోసియేషన్‌కు 10 కోట్లు అప్పుకు సెక్యూరిటీగా ఉండి ప్రభుత్వం ఈ రంగంలో వారిని రక్షించడానికి చాలా ప్రముఖమయిన పాత్ర వహిస్తున్నదా? గతంలో రైతులు ఇబ్బందిలో ఉండి, నష్టాల ఊబిలో కూరుకుపోయి ఉంది. అప్పులబారి నుండి తప్పించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడినపుడు టుబాకో గ్రోయర్స్ అసోసియేషన్ చాలా ప్రముఖమయిన పాత్ర వహించింది. ముఖ్యమంత్రిగారు సి.సి.ఐ.ను రంగంలోకి తేవడానికి కేంద్ర ప్రభుత్వంలో సంప్రదింపులు జరిపారు. టుబాకో గ్రోయర్స్ అసోసియేషన్‌కు తప్పకుండా 10 కోట్ల రూపాయల అప్పుకు హామీగా ఉండి అప్పు ఇప్పించాల్సిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి కామర్స్ మినిస్ట్రీని రంగంలో దించి రష్యన్ గవర్నమెంట్‌కు మొదటి ప్రయారిటీ ఇచ్చి పొగాకుకు ఎక్కువ మొత్తంలో ఆర్డర్స్ తెచ్చే ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మన మంత్రిగారి మీద, ముఖ్యమంత్రిగారి మీద ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఉన్న రేటుచాలా తక్కువ కనుక రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే వారు వ్యాపారస్తుల దోపిడీకి గురై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంది. ఇటువంటి దిక్కుతోచని పరిస్థితిలో రైతాంగం ఉందని మనవి చేస్తూ, మిర్చి రైతులను కూడా నేషనల్ ఫెడరేషన్ ద్వారా కొనుగోలు చేసి ఆదుకోవాలని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :- అధ్యక్షా, పత్తి, మిర్చి, పొగాకు విషయం సంక్షోభంలో ఉన్న పరిస్థితి మనం చూస్తున్నాము. కానీ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రిగారు ఈ

విషయంలో చాలా బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారు. అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇంత దారుణంగా రేటు తగ్గినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పరిష్కార మార్గం కనుగొనవలసింది పోయి మన రాష్ట్ర మంత్రిగారు, న్యూస్ పేపర్లో చెప్పే పరిస్థితి వాస్తవం అయితే, రసాయనిక ఎరువులు వేసినందున, రసాయనిక పురుగు మందులు వాడినందున ఎక్స్‌పోర్ట్ చేయడానికి వీలులేకుండా పోతుంది కాబట్టి బయోటెక్ ఫెర్టిలైజర్లు, పెస్టిసైడ్స్ వేయాలని చెప్పారు. కానీ ఇది అసాధ్యం. ఇది కేవలం 10, 20 సంవత్సరాల తరువాత సాధ్యపడుతుంది తప్ప లేటెస్ట్ టెక్నాలజీ అమెరికా, బ్రిటన్‌లో ఉన్న టెక్నాలజీ తెచ్చి ఇప్పుడు ప్రవేశపెడితే అమ్ముకుంటాము. లేకపోతే లేదు అనడం హాస్యాస్పదం. కాటన్‌కు సంబంధించి సి.సి.ఐ. ఛైర్మన్ లాల్‌గారు చెప్పిన విషయం, పెద్ద వ్యాపార సంస్థలలో ఇదొక వ్యాపార సంస్థగా ఉంటుంది తప్ప కేంద్ర ప్రభుత్వం స్థాపించిన సంస్థగా అనిపించదు. రైతులకు రేటు తగ్గినప్పుడు సహాయం చేయాలనే పరిస్థితి లేకుండా చాలా మంది వ్యాపారస్తులలో ఒక వ్యాపారస్తుని మాదిరిగా సి.సి.ఐ. వ్యవహారం చేస్తుంది. వాళ్ళు చెప్పింది ఏమిటంటే ఇజ్రాయిల్‌లో 12 వందల కిలోలు హెక్టారుకు, పాకిస్తాన్‌లో 600 కిలోలు పండుతుంటే భారతదేశంలో కేవలం 300 కిలోలు మాత్రమే పండుతోంది. కాబట్టి ఉత్పత్తి ఎక్కువ చేస్తే తప్ప లాభం లేదని అన్నారు. మనం ఏర్పాటు చేసుకొని, ఉత్పత్తి ఎక్కువ చేసుకొని, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించుకొని వారు కొనేవారకు రైతులు బ్రతికి ఉండరు. ఇటువంటి పరిస్థితిలో రైతులను ఆదుకొందామని లేకుండా అవాస్తవమయిన పరిస్థితులతో బేరీజు వేస్తామంటే ప్రభుత్వం దురవస్థను ఎదుర్కొంటుంది అని మనవి చేస్తున్నాను. పూర్వం 'ప్రొక్యూర్ ఆర్ పెరిష్' అని ఉంటే ఇప్పుడు 'ప్రొడ్యూస్ అండ్ పెరిష్' అనే పరిస్థితి ఉంది. ప్రస్తుతం రైతుల పరిస్థితి చాలా దారుణంగా వుంది. మనం ఎక్కువ శాతం గ్రామ ప్రాంతాలలో ఉండే వారి ద్వారానే ఎన్నికయ్యాము. భారతదేశంలో అత్యున్నతమయిన, ఆర్థికపరమయిన విషయాలు శాసించే ప్లానింగ్ కమిషన్ కూడా agricultural economy has been sustaining 75% of the population living in rural areas. అని వారు అంగీకరించిన సత్యం. అటువంటి ప్రమోషన్ కలిగిన అగ్రికల్చర్ ప్రొడక్ట్ అమ్ముకోడానికి రైతులకు ఏ విధంగా చేస్తున్నాము అంటే, నిజంగా ఈ రోజు ఈ సంఘటన వలన కళ్ళు తెరిపించినట్లు అయింది. మంత్రిగారు చెప్పినట్లు ఇద్దరు ఆత్మహత్యలు చేసుకొన్నారు. 1987లో దాదాపు 40, 50 మంది ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. వారికి ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. ఎక్కడో బాంబులు వేస్తే 1 లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఆ విధంగా చనిపోయినా బాగుండేదనే పరిస్థితి అక్కడ ఉంది. అక్కడ దిక్కుమొక్కులేని పరిస్థితి ఉంది. క్రాపింగ్ సీజన్‌లో అప్పుఇస్తే, వాటికి వడ్డీలకు వడ్డీలు పెరిగి కట్టలేని పరిస్థితి ఉంది. ఇది కాక సైక్లోన్ దెబ్బలు, ఇంతకష్టపడి పంట పండిస్తే సరైన రేటురాకపోతే ఏమి చేయాలి? కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడితేవాలనే పరిస్థితి వదిలిపెట్టి ఈ విధంగా మాట్లాడడం, ఈ అంకెలు కూడా ఎట్లా ఉందంటే, మధ్యదళారులు కొని పరిస్థితిని ఈ విధంగా చేస్తుంటే, ఆ దళారులే ఆఫీసర్స్‌ను కంట్రోల్ చేస్తుంటే, ఆ ఆఫీసర్స్ ప్రజాప్రతినిధులను కంట్రోల్ చేసే పరిస్థితి ఉంది తప్ప, వారి లెక్కలు మాత్రమే ఇస్తున్నాము తప్ప వాస్తవమయిన లెక్కలు ఏమిటి అనే మాట మనకు అర్థం కావాలి.

అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్ చెరకుకు రు.1290, రు.1400 లు అని రేటు నిర్ణయం చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కొంత కలిపి చెరకురైతుకు ఇచ్చే పరిస్థితి ఉంది. కాటన్‌కు కూడా ఇవ్వాలి. మిర్చి కూడా అదే విధంగా ఎందుకు ఇవ్వరు? మిర్చికి సంబంధించి కూడా మన భారతదేశంలో గుంటూరు మార్కెట్ చాలా ప్రశస్తమయినది. ఎకరానికి 20 వేల నుండి 30 వేల వరకు ఖర్చుపెట్టి పండిస్తే, మన మిర్చి గురించి పెద్దలు చెప్పిన విషయాలు కూడా ఇక్కడ గుర్తు చేసుకోవాలి. మన మిర్చి మేలైన రకం మిర్చి అని ప్రపంచంలోనే పరిగననలోకి వచ్చింది. India has emerged as one of the good quality produced country in the international market and its products are deserved for highest cost in the foreign countries. మన మిర్చి గల్ఫ్ దేశాలలో మాత్రమే కాక శ్రీలంక, బంగ్లాదేశ్, దక్షిణ కొరియా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము. అటువంటి నాణ్యమయిన మిర్చిని బ్రిటన్‌లో వాళ్ళు దిగుమతి చేసుకొన్నప్పుడు 95లో క్వింటాలు 5 వేలకు అమ్మడం జరిగింది. అటువంటిది ఇప్పుడు మూడు వేలు కూడా లేని పరిస్థితి ఉంటే ఏమీ చేయాలి? వాడు ఏమైపోతాడు? ఇటువంటి స్థితిలో ఇంత ఖర్చు పెట్టి పండించిన వాడిని ఆదుకోవడం ఎలా అనే పరిస్థితి వచ్చినపుడు మీరు ఒక పని చేయవచ్చు. లోగడ మీరు 'నాఫెడ్' చేత కొనిపించినట్లుగానే ఈసారి కూడా నాఫెడ్‌చేత కొనిపించండి. గతంలో అలా కొనిపించినపుడు రాష్ట్ర ప్రభుత్వానికి రు.12.00 కోట్ల నష్టం కూడా వచ్చింది. వస్తే వచ్చింది, ఈసారి రు.15.00 కోట్లు నష్టం వచ్చినా, రు.20.00 కోట్లు నష్టం వచ్చినా, ముందు రైతు రక్షించబడతాడు. అందుచేత మీరు నాఫెడ్ సి.పి.ఐ.ల మీద గట్టిగా వత్తిడి తీసుకువచ్చి కనిపించవలసిన అవసరం ఎంతైనా వుంది. పైగా మన మార్క్‌ఫెడ్‌కు లక్షలాది రూపాయలు ఇచ్చామని చెబుతున్నారు. ఇప్పుడు వారు పూర్తిగా రంగంలోకి దిగి కొనే పరిస్థితి కనపడడంలేదు. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ రెండు విషయాలలో చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. పొగాకు విషయంలో రైతుల సమాఖ్య కూడా ఉంది. మన రాష్ట్రంలో దాని ద్వారా కాని, ఎస్.టి.సి. ద్వారా కాని కొని పొగాకు రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

12.20 మ॥

శ్రీ. కె. సుబ్బరాజు :- అధ్యక్షా, మన రాష్ట్రంలో మునుపెన్నడూ లేని రీతిలో పొగాకు. ప్రత్తి, మిర్చి ధరలు పడిపోయి ఒక అసాధారణమైన పరిస్థితి ఏర్పడినటువంటి విషయం మనందరి ముందూ వున్నది. అలాగే ఈనాడు అందుకు కారణం చెప్పారు. ధరలు పడిపోవడానికి కారణం అధికంగా వర్షాలు వచ్చాయని, పంటలు గణనీయమైన రీతిలో పెరిగాయని, పొరుగు రాష్ట్రాలలో ఉన్న మార్కెట్ ఇక్కడకు తరలి వస్తున్నది కాబట్టి ఈ రకమైన నష్టం వచ్చిందని చెప్పిన కారణం సరియైనది కాదు. ఈ రోజు రైతాంగం తీవ్రమైన కష్టనష్టాలకు గురవుతున్న పరిస్థితులలో ప్రభుత్వం వారిని ఆదుకోవడానికి కావలసిన కొన్ని నిర్దుష్టమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజు మనం చూస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. ఇతర సంఘాలు, ఈ విషయంపైన తీవ్రమైన ఆందోళన చేయడానికి కావలసిన కార్యక్రమం రూపొందించాయి. రైతాంగం కనుక ఆగ్రహిస్తే పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రోజు

రాష్ట్ర ప్రభుత్వం వారిని పిలిపించి, చర్చించి రైతాంగానికి ఊరట కల్పించడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వ్యవసాయ మంత్రిత్వ శాఖ దాదాపు రు.2000 కోట్ల వరకు గతంలో అనేక రాయితీలు కల్పించిన సందర్భం ఉంది. ఈ రకమైన అసాధారణమైన పరిస్థితులు ఏర్పడ్డ దృష్ట్యా రైతులకు కావలసిన సహాయాన్ని వారి నుంచి పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. మనకు రకరకాలైన బోర్డులున్నాయి. పత్తికి, పొగాకుకు, కోకొనట్‌ను, వీటన్నిటికీ బోర్డులున్నాయి. మిర్చి ఒక ప్రధానమైన పంట. మిర్చికి సంబంధించి ఏ రకమైన బోర్డు ఏర్పాటు చేయబడలేదు. మిర్చికి ఒక బోర్డును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడానికి సరియైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో రైతు బ్రతుకుకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని ముందర గుర్తించవలసిన అవసరం ఉంది. మేము చెప్పేది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ఆత్మహత్యలు స్టార్ట్ అయి ఈ రోజు వరకూ కొనసాగుతున్నాయి. అందరి గురించి తీవ్రంగా ఇక్కడ చర్చిస్తున్నాము. కాని అందరికీ అన్నం పెట్టే రైతు రక్షణ లేకుండా ఆత్మహత్య చేసుకుంటుంటే, అటువంటి దౌర్భాగ్యపు పరిస్థితి గురించి రాష్ట్రంలో అధికారులు కాని, ప్రభుత్వం కాని ఆలోచన చేయడంలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చిన్న రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వవు, ప్రభుత్వం పట్టించుకోదు. వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పులు తీసుకొచ్చి, ప్రభుత్వం అన్ని రకాల వస్తువుల ధరలు ఎంత పెంచినా భరించి ఆ భూమిలో పోసి పంట పండిస్తే, చివరకు రైతు తన కుటుంబాన్ని ఈదలేని పరిస్థితి ఏ విధంగా వుందో ప్రభుత్వం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు తెలుసు. ఈ రోజు వారు మార్కెట్‌కు సరుకు తీసుకువస్తే చిన్న రైతుల ఇళ్ళు మొత్తం ఖాళీ అయిపోయేంతవరకూ వ్యాపారస్తులు కుమ్మక్కవుతారు. అయినా ప్రభుత్వమూ పట్టించుకోదు. అధికారులూ పట్టించుకోరు. ధనిక వర్గాల గురించి, లేక వ్యాపార వర్గాల వారి గురించి ఇన్ని తంటాలూ, ఈ చర్చలూ జరుగుతున్నాయి. తప్ప చిన్న రైతుల పంట మొత్తం ఖాళీ అయిపోయేంతవరకూ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదు, ఎందుకు చర్చించడంలేదని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నుంచి నేను ఎన్. రామమోహన్‌రావు, ఎం.ఎల్.ఎ.గారు ఢిల్లీకి వెళ్ళి పత్తి ధర, మిర్చి ధర గురించి అక్కడ కేంద్ర మంత్రిత్వ శాఖతో మాట్లాడడం జరిగింది. నాణ్యమైన సరుకును విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తే, సరుకు పోయిన తరువాత తమ వ్యాపారాలకు గ్యారంటీ ఉండదు కాబట్టి ప్రభుత్వం మీద, అధికారుల మీద పెద్ద వ్యాపారస్తులు ఒత్తిడి తీసుకొచ్చి 2 మాసాలపాటు ఎక్స్‌పోర్టులు ఆపివేయించడానికి నిర్ణయం తీసుకున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. అప్పుడు ఎవరూ కామెంట్ చేయలేదు. ఇతర దేశాలకు ఎగుమతులు కావలంటే ఇంకా కొంత టైమ్ పడుతుంది. ఈ లోగా చిన్న వ్యాపారస్థులు పెద్ద వ్యాపారస్తుల దగ్గరకు పోవలసి ఉంటుంది. లాభాలన్నీ వారికే రావాలి. అప్పుడే ప్రభుత్వం వారికి సహకరిస్తుంది. ఇది వాస్తవం అవునా కాదా అని నేడు అడుగుతున్నాను.

ఎవరైనా రాజకీయాల కోసం డిఫెండ్ చేసుకునే విషయం వేరు. కాని వాస్తవంగా గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నదేమిటని అడుగుతున్నాను. ఈ రోజు చిన్న, సన్నకారు రైతులందరూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ప్రారంభమైంది. ఇంతక్రితం కనీసం రు.2500 మద్దతు ధర ఉండాలని మనవి చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారితో మీటింగు పెట్టి పత్తి ధర గురించి చర్చించితే మార్క్ఫెడ్ ద్వారా రు.50 ఎక్కువ చేశారు. ఈ రోజు రు.1800ల ధర పలుకుతోంది వరంగల్లో. ప్రక్కన ఉన్న మహారాష్ట్రలో రు.2,100/- వుంటే మన దగ్గర ఆ పరిస్థితి లేదు. రంగారెడ్డి జిల్లాలో ఇద్దరు చనిపోయారు.

రెండవ ప్రధానమైన పంట మిర్చి, పోయిన సంవత్సరం 5,000రూ॥ల వరకూ మద్దతు ధర ఉంది. ఆ విధంగా కనీసం ఇట్లా అయినా వుంటే బ్రతికేస్తామని ఆశతో వారున్నారు. వారు సమాజాన్ని బ్రతికిస్తున్నవారు. కొంతవరకూ అయినా కుటుంబాన్ని ఈదవచ్చని వారనుకుంటే.... 3రోజుల క్రితం నేను చెప్పాను. వరంగల్లో మిర్చి రు.1900 హయ్యాస్ట్ రేటు వుంటే రు.600/- లోయస్ట్ రేటు వుంది. ఇంత తేడాయా? మొత్తం మీద సగటున రు.1000/-గా ఉంది. వందల కొలది రూపాయల తేడా వుంది. దానిని ఎవరు కంట్రోలు చేస్తారు? మిర్చికి ప్రభుత్వం గిట్టుబాటు ధర నిర్ణయించలేదని, నిర్ణయించడం సాధ్యం కాదని అంటున్నారు. మిర్చికి గిట్టుబాటు ధర లేకుండా వుంటే ఎట్లా వారిని ఆదుకుంటారు? ఇంత ప్రధానమైన పంట మిర్చికి గిట్టుబాటు ధర లేని పరిస్థితి వుంటే వారు ఎట్లా బ్రతుకుతారు? మీ కందరికి గుర్తుండే వుండాలి. పోయినసారి కంటే ఈ సంవత్సరం పెట్టుబడి బాగా పెరిగిన సంగతి తెలుసు. క్రితం కంటె ఈ సంవత్సరం మందులు, ఎరువుల ధరలు బాగా పెరిగాయి. నకిలీ మందులు అమ్మారు. నకిలీ విత్తనాలను అమ్మాడు. వారిమీద కేసులు పెట్టలేదు.

ఇన్ని భరించి పంటలు వేస్తే, పోయిన సంవత్సరం కంటే నాలుగింతలు తక్కువ రేటు పెడితే రైతులు ఎట్లా బ్రతకాలి? అసెంబ్లీలో అందరూ ఆలోచించాలి. నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరికీ ఇన్సూరెన్సు వుంది. రైతుకు ఇన్సూరెన్సు ఎందుకు లేదు? రైతు చనిపోయినా, కుటుంబం ములిగిపోయినా రైతును ఆదుకునే పరిస్థితి లేదు. అందుకని నేను విజ్ఞప్తి చేసేదేమంటే మిర్చి రైతుకు కనీసం రు.2,500/- నిర్ణయించాలి. కేంద్రంతో మాట్లాడండి. మిర్చిబోర్డు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయండి. ఈరోజు నేను చెప్పే ప్రధానమైన పాయింట్ ఏమిటంటే సి.సి.ఐ. వ్యాపారస్తులతో కుమ్మక్కయిపోయిన సంస్థ తప్ప, గవర్నమెంటులో కంట్రోలు లేదు. అలాగే ఎఫ్.సి.ఐ.వుంది. అది ఇప్పుడు చర్చ కాదు. అంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి లేదు. ఆ ఎఫ్.సి.ఐ.లెక్కలు తీసి చెప్పండి, సి.సి.ఐ. లెక్క తీసి చెప్పండి. ఇక్కడ అధికారులు వున్నారు. రైతుల నుంచి ఎవరూ కొనరు. మార్క్ఫెడ్ వారికి నేను మనవి చేస్తున్నాను. మార్క్ఫెడ్ వారిని ఎంటర్ చేయించి కాటన్ వరకూ పర్మిట్ ఇచ్చారు. మిర్చికి కూడా వ్యాపారస్తులకు పోటీగా మీరైనా కొంత ఎయిడ్ ఇచ్చి క్వింటాలు రు.2,500/-లకు కొనే పరిస్థితి తీసుకురండి. ఆవిధంగా చిన్న, సన్నకారు రైతులను బ్రతికించండి. అన్నదాత అని చెప్పుకునే రైతులు ఆత్మహత్యలకు గురికాకుండా వారిని ఆదుకుని రక్షించాలని ప్రత్యేకంగా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ఈనాడు రైతులు పండించే పంట గురించి, ముఖ్యంగా ప్రత్తి, మిర్చి, పొగాకు గురించి ధరలు పడిపోతున్నాయి. రైతులు నష్టపోతున్నారని తీవ్రమైన ఆందోళనతో 304 క్రింద నోటీసు ఇవ్వడమే కాకుండా గౌరవ సభ్యులు పార్టీలకు అతీతంగా చాలా ఆందోళనకరమైన భావాలను వ్యక్తపరిచారు. నిన్న కూడా ఏవిధంగా కొంతమంది శాసనసభ్యులు అలజడి లేవదీశారో మనం చూశాము. కాని నేను ఒక్కటి చెప్పదలచుకున్నాను. ఈ సభకు, సభ ద్వారా రైతాంగానికి కూడా. ఈ ప్రభుత్వం రైతాంగం సమస్య వచ్చేసరికి దేనికీ రాజీపడే ప్రశక్తి లేదని స్పష్టంగా నిర్మొహమాటంగా చెప్పదలచుకున్నాను. మన ముఖ్యమంత్రిగారు పదే పదిసార్లు చెప్పడం జరిగింది. "నేను యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ అయినప్పటికీ రాష్ట్ర సమస్యలు వచ్చేసరికి "When it comes to the interest of the State-I will not sacrifice the interest of the State" అని స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం నేను దేనికైనా సిద్ధమని పదిసార్లు చెప్పడం జరిగింది. అదే విధంగా నిన్న అగ్రికల్చర్ మినిస్టర్స్ కాన్ఫరెన్సు ఢిల్లీలో జరిగినప్పుడు మన రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం నిర్మొహమాటంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని, లోటుపాట్లను ఎత్తిచూపడం
12.30 మ॥ జరిగింది. ఈనాడు ఒక ప్రక్క రైతులు అధిక పంటలు పండించాలని వారిని ప్రోత్సహించడం కోసం అనేక రకాలయిన బెక్వాలజీని ఇస్తున్నాము. రకరకాల ఇన్‌పుట్స్ ఇస్తున్నాము. ధర నిర్ణయించేసరికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా-అగ్రికల్చరల్ మినిస్ట్రీ అధికారంలో లేదు. ఇదంతా ఇంటర్ కనెక్టెడ్‌వేస్. ధరలు నిర్ణయించే విధానం కామర్స్ మినిస్ట్రీ. ఫుడ్ మినిస్ట్రీ, టెక్స్‌టైల్ మినిస్ట్రీ, ఫైనాన్స్ మినిస్ట్రీలో ఉంది. వీరందరి సమన్వయ లోపం వల్ల ఈనాడు రైతాంగానికి అన్యాయం జరుగుతోంది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలంటే ఈ మినిస్ట్రీల సమన్వయం ఉంటే తప్ప రైతులకు న్యాయం జరగదని అగ్రికల్చరల్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో చెప్పాను. కొంత మంది సోదరులు చెప్పారు. పత్తి రైతుల దరలు పడిపోతే గత సంవత్సరం నుండి ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది. పట్టించుకోవడంలేదని సభ్యులు అన్నారు. చాలా దురదృష్టం అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించాలి కాబట్టి ఆరోపణలు చేయాలనే పెద్దలు సాంబయ్యగారు అన్నారు. తప్ప వాస్తవంగా వారికి అంతా తెలుసు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయాలు తీసుకుందో, ఏ చర్యలు గైకొందో వారికి తెలుసు.

మొట్టమొదటి సారిగా కామర్స్ అండ్ టెక్స్‌టైల్స్ మినిస్ట్రీ అవలబించిన విధానం పారిశ్రామిక విధానానికి అనుకూలంగా ఉంది, రైతులకు అనుకూలంగా లేదని వేలెత్తి చూపించింది ఈ తెలుగుదేశ ప్రభుత్వమే.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- విజయభాస్కరరెడ్డిగారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు :- మా మిత్రులు లక్ష్మీనారాయణగారు ఇది తెలియజేయాలి. విజయభాస్కరరెడ్డిగారు ఏమి ప్రకటనలు చేశారో, ఏమి చేశారో. వారు సాధించిన ఫలితాలు ఒక్కసారి తెలియజేయాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఇప్పుడు ఇప్పుడు వీరు సాధించిన ఫలితాలు ముందుకు వస్తాయి.

శ్రీ కె. విద్యాధరరావు :- ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా తృప్తి లేదు. ఓపికగా వినమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మీకు ప్రజలు...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- మొట్టమొదటిసారిగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఈ టెక్స్‌టైల్ మినిస్టర్‌కి వ్రాయడం జరిగింది. పంట దిగుబడి తక్కువ ఉన్నా కొరత ఉన్నా ఇండస్ట్రియలిస్ట్ ఫ్రిహోల్‌సెల్‌కి ఇచ్చి ఇంపోర్ట్ చేయడానికి అనుమతి ఇస్తున్నారు. అధికంగా పంటున్నప్పుడు ఫ్రీ హోల్‌సేల్‌కి ఇవ్వకపోవడంవల్ల ఈనాడు రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. మన దేశంలో 165 లక్షల బేల్స్ పంట పండితే మనకు అవసరమయినది 140 లక్షల బేల్స్ అయితే 10 బేల్స్‌కి గాను ఎగుమతికి అనుమతి ఇస్తే, మిగతా 15 లక్షల బేల్స్ అదనంగా ఉన్నాయని, ఇప్పటికయినా మాకు కావలసిన ధర దొరుకుతుందని ట్రేడర్స్ రైతులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఇది న్యాయం కాదు. ఫ్రీ హోల్‌సేల్ ఇవ్వాలని ఈ రోజు మా ప్రభుత్వం వత్తిడి తీసుకురావడం జరిగింది. అదే విధంగా, ఈ సంవత్సరం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో గత సంవత్సరం 25,000 బేల్స్ మార్క్‌ఫెడ్‌కి ఎగుమతికి అనుమతిస్తే అది సరిపోదని, 35,000లకు పెంచారు. ఇంకా సరిపోదని ఈనాడు మార్కెట్‌లో సక్రమంగా లేదని ప్రైవేటు వ్యాపారస్తులు రైతులు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారని ముఖ్యమంత్రి పట్టుపట్టడంతో మరొక లక్ష బేల్స్ వరకూ ఈ రోజు మార్క్‌ఫెడ్ ఎగుమతి చేయడానికి అనుమతి వచ్చింది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 5 లక్షల బేల్స్ ఎగుమతికిస్తే ఈ సంవత్సరం 10 లక్షల బేల్స్‌కి ఇచ్చారు. మూడు లక్షల బేల్స్ సి.సి.ఐ.కి ఇవ్వడం జరిగింది. మాకు ప్రయోజనం లేదు. మా రాష్ట్రం కొనుగోలు చేసిన పత్తి లక్ష బేల్స్ ఎగుమతి చేస్తే తప్ప మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ సక్రమంగా జరగదని ముఖ్యమంత్రిగారు పట్టుపట్టడం జరిగింది. దాని మీద సి.సి.ఐ.కి ఆదేశాలు ఇచ్చి ముఖ్యమంత్రి దగ్గరకు పంపించనప్పుడు సి.సి.ఐ. హామీ ఇచ్చింది. ఈరోజు మన రాష్ట్రంలో 26 లక్షల బేల్స్ పంట పండుతోందని ఎస్టిమేట్ ఉంటే 20 శాతం అంటే 5 లక్షల బేల్స్ కొంటామని ముఖ్యమంత్రి వద్దకు వచ్చారు. హామీ ఇచ్చారు. 7వ తారీఖున జరిగిన సభలో ఈ విధమయిన చర్య తీసుకున్నారు. 10వ తేదీన రైతు ప్రతినిధులను పిలిచారు. ఆనాడు మా సి.పి.ఎం. సోదరులు శాసనసభ్యులు రెడ్డిగారు ఉన్నారు. వారితో ఇంటర్‌యాక్ట్ అయినాము. వరంగల్ రైతు సేవా సంఘం ఆందోళన చెందకుండా ఉండడం కోసం రైతుల సమస్యలను పరిష్కారం చేయడం కోసం మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ చేయడం వల్ల సి.సి.ఐ. మార్క్‌ఫెడ్ తరువాత చురుకుగా కొనుగోలు చేయడంవల్ల అక్కడ ప్రైవేటు వ్యాపారస్తుల కన్నా ప్రభుత్వ సంస్థలు ఎక్కువ ధరకు కొన్నాయి. అది బహుశా వరంగల్ శాసనసభ్యులు అంగీకరిస్తారు. పరిస్థితి ఈ విధంగా ఉంటే, పెద్దలు సాంబయ్యగారు, లక్ష్మీనారాయణగారు రాజకీయం చేయడం కోసం

ముఖ్యమంత్రి రెండవ తేదీన గుంటూరు నుండి దర్శి వెళుతూ ఉంటే వారిని ఆపారని అన్నారు. కాదనడం లేదు. దేనికి ఆపారనేది ప్రశ్నిస్తున్నాను. ఇది కేవలం మార్కెట్‌లో సక్రమంగా కొనుగోలు జరగడంలేదని ఆపడం జరిగింది. ఆనాడు వ్యాపారస్తులు కొనుగోలు చేయకుండా మార్కెట్‌ను స్తంభింపచేశారు. అందుకే ఆపారు. అది ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు వస్తున్నారనే ఉద్దేశ్యంతో వ్యాపారస్తులు వ్యాపారం చేయకుండా కమర్షియల్ టాక్స్ వారు నోటీసులు ఇచ్చారని అసైన్‌మెంట్ లెక్కలు చెప్పమని ఇవ్వడం జరిగిందని అందుకు ఏదో జరుగుతుందని ఆపడం జరిగింది. రైతాంగం అంతా పంట తీసుకుని వచ్చారు. కొనుగోలు ఆపారు. అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తెస్తూ, ముఖ్యమంత్రి తీసుకున్న చర్యపట్ల రైతులు జేజేలుపలికి జిందాబాద్ అని సాగనంపారు. పత్రికలలో చెప్పడం జరిగింది.

(అంతరాయం)

దాని పర్యవసానమే ప్రజలు దర్శి నియోజకవర్గ ఎన్నికల్లో చూపించారు. అది ఇంకా మర్చిపోలేదా? ఇది ప్రత్తి విషయంలో ఉండే వాస్తవం. ఇక మిర్చి విషయానికి వస్తే, ఉన్న వాస్తవ పరిస్థితులు చెప్పారు. కెమికల్ ఫర్టిలైజర్స్‌తో పంట ఎక్కువ పండుతుంది. ఇతర చోట్ల పంట ఎక్కువగా పండుతుంది. కాబట్టి మనకు కొనుగోలు తగ్గిపోయింది. ధర పడిపోయిందని అన్నారు. దానిపై ఏమి చర్యలు తీసుకోబోతారో చెప్పలేదని కన్నా లక్ష్మీనారాయణ ఆరోపణ చేశారు. కాని ఏ చర్య తీసుకున్నారనేది లిఖిత పూర్వకంగా ఇవ్వనట్లయితే అది నా లోపమే. కాని వాస్తవ పరిస్థితులు తెలియజేయవలసిన బాధ్యత నా మీద ఉంది. ఇది ఇంటర్నేషనల్ కాన్సెప్ట్. ప్రపంచ వ్యాప్తంగా ఉంది. సాంబయ్యగారికి తెలుసు. అయినా వారు ప్రస్తావించారు. ఎక్కడయితే ఎక్కువగా కెమికల్ రెస్యూ ఫెస్టిసైడ్స్‌లో ఉంటుందో ప్రాడక్ట్ అయినా సరే యూరోపియన్, ఇతర దేశాల్లో దాన్ని దిగుబడి చేసుకోవడంలేదు. దానికి ఈ రోజు మార్కెట్‌లో స్పష్టంగా వేర్వేరు ధరలతో అమ్ముతున్నారు. కెమికల్ ఫెస్టిసైడ్స్ వాడిన వాటికి ఒక ధర. బయో ఆర్గన్ ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ వాడిన పంటకు అదనం ధరతో మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఈ పరిస్థితి తెలియడం కోసం ఇందులో వ్రాశాను. ఇది ఒకటే కారణమని కాదు. ఈనాడు ఈ ప్రభుత్వం మిర్చి రైతులకు ఆందోళనకరంగా ఉందని గుర్తించడం జరిగింది. కాదనడం లేదు. ఈరోజు మార్కెట్ ప్రారంభమయినప్పటి నుండి ఇప్పటికి గణనీయంగా ధర పడిపోయింది. గత నెలకు, ఇప్పటికి దాదాపు రు.1,000/- పడిపోయింది. ఆ మాట వాస్తవం కాదనడం లేదు. దీని కోసం మిర్చి రైతులను ఆదుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన అగ్రికల్చరల్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో స్పష్టంగా పోరాడడం జరిగింది. రాష్ట్ర రైతాంగం కోసం ఈనాడు స్టాట్యుటరీ పవర్ కావాలని పట్టుబట్టాం. స్పైసెస్ బోర్డు ఉంది. దానివల్ల మాకు మిర్చి విషయంలో రైతులకు న్యాయం జరగడంలేదు. చిల్లీ బోర్డు అవసరం అని చెప్పాను. స్టాట్యుటరీ ప్రైస్ అన్ని కమాడిటీస్‌కి ఉంది, చిల్లీకి లేదని, చిల్లీస్‌కి కూడా కావాలని అడిగాము. ఈ మధ్య స్టాట్యుటరీ ప్రైస్ నిర్దేశించినప్పుడు అవుట్‌డేటెడ్ పద్ధతిలో ఉంది. ఉన్న డేటా ప్రకారంగా న్యాయమయిన ధర ఇవ్వడం లేదు.

స్టాట్యుటరీ ప్రైస్ తీసుకునేటప్పుడు ఆ పంట ఏ ఏ రాష్ట్రాల్లో పండిస్తున్నారో చూసి, కనీసం ఖుది రాష్ట్రాలయినా తగ్గకుండా అక్కడుండే రేట్స్ తెప్పించుకుని ఇంటర్‌యాక్ట్ అయి రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించుకుని స్టాట్యుటరీ ప్రైస్ నిర్ణయించాలి. అప్పుడే ప్రకటించాలని ఇష్టం వచ్చినట్లుగా కాదని, న్యాయం జరగాలని స్పష్టంగా హెచ్చరించడం జరిగింది. ఇలా అగ్రికల్చరల్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగింది. ఈ మిర్చి రైతాంగాన్ని ఆదుకోడానికిగాను గతంలో నాఫెడ్ కొన్నారు.

12.40 మ॥ ఆవిధంగా చిల్లీ బోర్డ్ పెట్టారనేది కాకుండా, ఈ ప్రభుత్వం మిర్చి రైతాంగాన్ని ఆదుకోడానికి నాఫెడ్‌తో సంప్రదించడం జరిగింది. గతంలో విజయభాస్కరరెడ్డి గారి టైమ్‌లో 50 : 50 నాఫెడ్ మరియు ఎస్.టి.సి. కలిపి కొన్నారు. నేను కాదనడం లేదు. ఆనాటి కుంభకోణాల గురించి నేను చెప్పనక్కరలేదు. చేసింది ఎంత వ్యాపారం, రైతులను ఆదుకొంది ఎంత? అందరికీ తెలుసు. తిరిగి 8 కోట్ల రూపాయల నష్టం చూపించారు. 1993-94వ సంవత్సరపు ధరలు మీకిచ్చాను. ఆ ధరలతో పోలిస్తే ఈనాడు ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ ఉన్న వాస్తవాలను గుర్తించాలి. 1994-95, 1995-96కంటే మిర్చికి మంచి ధరే వచ్చింది. దానితో పోలిస్తే ఈనాడు ధరలు పడిపోయాయి. దీనికి గల కారణాలు గుర్తించాలి. ఈనాడు మన రాష్ట్రంలో, దేశంలో అగ్రికల్చరల్ పాలసీలో మార్కెట్ ఇంటలిజన్స్, మార్కెట్ సర్వే అనేవి లేకపోవడం వల్ల, రైతాంగానికి సరైన సలహాలు, సూచనలు ఇవ్వకపోవడం వల్ల ఏ ప్రాంతములో ఎంత పంట వేయాలో స్టాట్యుటరీ పవర్స్ లేకపోవడం వల్ల, ప్రొడక్షన్ ఎంత? అవసరమెంత ఉందనే కో-రిలేషన్ లేకపోవడం వల్ల, ఈ సంవత్సరం ధర బాగా ఉంది కాబట్టి వచ్చే సంవత్సరం అదే పంట వేయడం, తీరా చూస్తూ వచ్చే సంవత్సరం ఆ ధర పడిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ జరిగిన సంఘటనలు గుర్తించాల్సి ఉందని తెలియజేస్తున్నాను. 1994-95, 1995-96లో చైనాలో పంట దెబ్బతినడం వల్ల అలాగే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో కూడా పంట కొంత మొత్తంలో దెబ్బతినడం వల్ల మన రాష్ట్రంలో పండిన పంటకు అవకాశం వచ్చి ఎక్కువ ధర వచ్చింది. కానీ ఈ సంవత్సరం 50వేల మెట్రిక్ టన్నులనుండి 15వేల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. దీనివల్ల రేటు దెబ్బతింది. మన మార్కెట్‌లోకే చైనా కూడా ఎంటర్ అవడం వల్ల అక్కడ పంట ఎక్కువగా పండం వల్ల మన మార్కెట్ పడిపోయింది. దీని వల్ల దెబ్బతింది. దీని గురించి నాఫెడ్ ద్వారా గానీ, మార్క్‌ఫెడ్ ద్వారా గానీ, ఎస్.టి.సి. ద్వారా గానీ, కేంద్ర ప్రభుత్వంతో పట్టుబట్టి ఆదుకోడానికి గాను మన ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లారు. ఈ విషయం ప్రస్తావించి తగు ఆదేశాలు తీసుకోడానికి కృషి చేస్తున్నామని చెప్పడం జరిగింది. మార్కెట్ కమిటీ గోడౌన్‌లో ప్రొడక్ట్ పెట్టుకొన్న వారికి ప్రొడక్ట్ యొక్క 75శాతం విలువ, 50వేల రూపాయలు ఏదైతే తక్కువ ఉందో అది ఇస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ మార్కెట్ గోడౌన్లో పెట్టుకుంటే క్వాలిటి దెబ్బతినే ప్రమాదం ఉంది. రంగు మారే ప్రమాదం ఉంది. అప్పుడు ధర తగ్గుతుంది. గుంటూరు కోల్డ్ స్టోరేజి గోడౌన్లు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ రైతులు తమ ప్రొడక్ట్ పెట్టుకోడానికి ముందుకు వస్తే వారికి ఎంతవరకు ఈనాడు అసిస్టెన్స్ ఇవ్వాలో ఇచ్చి పెంచి అందరికి ఫైనాన్స్ చేయడానికి కిలోన్ క్రింద ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

టొబాకోకి ఈనాడు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో మంచి ధర ఉంది. మన రాష్ట్రం 12వ తేదీ నుంచి నాలుగు ప్లాట్‌ఫాంలలో కొనుగోలు ప్రారంభమైనదని మీ కందరకూ తెలుసు మన రాష్ట్రంలో పొగాకు పంట ఎక్కువగా ఉంది. అందువల్ల 15నుంచి 20ప్లాట్‌ఫాంలకు పెంచడం జరిగింది. నాలుగు ప్లాట్‌ఫాం లలో ప్రకాశం, నెల్లూరులలో కొనుగోలు ప్రారంభించారు వాస్తవ ధరలను టొబాకో బోర్డు నుంచి తెప్పించాము. 33రూపాయలు గత సంవత్సరం ఇవ్వగా ఈనాడు 38రూపాయల వరకు ఇస్తున్నారు. మా శాసనసభ్యులు శ్రీ శివరాం ఇది వాస్తవం కాదంటున్నారు. వారు లిఖిత పూర్వకంగా తెప్పించి ఇస్తామన్నారు. అటువంటి సమాచారం వస్తే తగు చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. ఇదే కాకుండా టొబాకోకి మార్కెట్‌లో వేరియేషన్ రాకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. ఈనాడు ఎక్స్‌పోర్ట్ ఆర్డర్ కాటన్‌కి ఏవిధంగా అయితే తెప్పించుకొన్నామో అదే విధంగా కామర్స్ మినిస్ట్రీతో టొబాకో గ్రోయర్స్ అసోసియేషన్స్‌తో గానీ, ఎస్.టి.సి.తో గానీ, ఎక్స్‌పోర్ట్ ఆర్డర్ రష్యన్‌తో ఆ మార్కెట్‌కి సరిపడ, ప్రపోర్షనేట్‌గా ఎక్స్‌పోర్ట్ ఆర్డర్ తెప్పించుకొని చేస్తాము. ఇక్కడ సదరన్ సాయిల్ టొబాకో రష్యాకి వెళుతుంది. నార్దరన్ సాయిల్ టొబాకో ఇంగ్లాండ్‌కి వెళుతుందని తెలియ జేస్తున్నాను. టొబాకో గ్రోయర్స్ అసోసియేషన్, కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ద్వారా 10కోట్ల రూపాయలు, కాకపోతే ఎంతవరకు అవసరమో అంతవరకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇచ్చి ఎస్.టి.సి. టొబాకో గ్రోయర్స్ అసోసియేషన్‌కి పెట్టుబడి పెట్టి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రైతులను ఆదోకోవాలన్న ఉద్దేశ్యం ఉందని మనవి చేస్తున్నాను. ఇకపోతే, మిత్రులు కన్నా లక్ష్మీనారాయణ గారు అవకాశం వచ్చింది కాబట్టి కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతుల ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ రైతులను కోసి రంపాన వెడుతున్నట్లు చెప్పారు. 1986-87లో ఆనాడు గోదావరి వరదలు వచ్చినప్పుడు కేంద ప్రభుత్వం కెలామటీ రిలీఫ్ ఫండ్ క్రింద రెండు కోట్ల రూపాయలు ఇస్తే ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం ,పార్టీ తరపున 24లక్షల రూపాయలు రైతాంగానికి ఆర్థిక సహాయం అందిస్తే డైవర్సిఫికేషన్ ఆఫ్ ఫండ్స్ అని చెప్పి ఆరోపణ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీరు అదే రామారావు గార్ని ఇంటికి పంపించారు.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధరరావు:- అదే విధంగా సైక్లోన్ రిలీఫ్ ఫండ్ క్రింద మొట్టమొదటి సారిగా ఆంధ్రరాష్ట్ర చరిత్రలో హార్టికల్చర్ క్రాప్స్ దెబ్బతిన్నాయని 63కోట్ల 50లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వ మంజూరు పొంది రిలీజ్ చేయించబోతున్నాము. వీరి (కాంగ్రెస్) హయాంలో ఆ ఆలోచన చేయలేదు. రైతులను ఆదుకోడానికి ధ్యానం పంట పండించిన వారికి 28కోట్ల 25లక్షల రూపాయలు మంజూరుచేస్తే ఇప్పటికి 22కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ రకంగా రైతులను అన్ని రకాల ఆదుకొంటూ ఉంటే ఈనాడు వీరు (కాంగ్రెస్) చౌకబారు విమర్శలు చేస్తున్నారు.

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- అన్నీ కథలు చెపుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధర రావు:- కథలు(నేను చెప్పానో) నీవు చెప్పావో ప్రజలే తేలుస్తారు. ఈ రోజు కరెంటు మేము 13గంటలు ఇస్తే 18గంటలు కావాలని కోరారు. ఈనాడు 9గంటలే ఇస్తున్నారని అన్నారు. మీరు 13గంటలు ఇస్తామని చెప్పి టిప్పింగ్ ద్వారా ఎన్ని గంటలు ఇచ్చారు? మెదక్, తెలంగాణా....

(శ్రీ జి.అప్పల సూర్యానారాయణ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(అంతరాయం)

శ్రీ ఎం.కోదండరెడ్డి:- ఆ రోజుల్లో రైతులెవ్వరూ కంప్లయింట్ చేయలేదు.

(అంతరాయం)

ఛైర్మన్:- మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మంత్రి గార్ని తరియ తరిమి కొట్టారు.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధర రావు:- ప్రజలను మోసగించకూడదు. ఈనాడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి బట్టి దూరదృష్టితో మొదటి నుంచి చివరి వరకు ఇచ్చి పంటలు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నాము. మా ప్రభుత్వం 9గంటల వరకే కరెంటు ఇచ్చే పరిస్థితి ఉంది. ఎక్కువ పంటలు వేయకండి. నష్ట పోకండని చెప్పాము. 18గంటలు ఇస్తామని చెప్పి 9గంటలు ఇవ్వలేదు. 9గంటలు మాత్రమే ఇస్తామని చెప్పాము. ఇటీవల, ఉదాహరణకు థర్మల్ పవర్ బ్రేక్ డౌన్స్ వచ్చాయి. అలా రావడం వల్ల హైడల్ పవర్‌ని ఇంక్రీజ్ చేసి రెక్టిపై చేయడానికి, స్ట్రీమ్‌లైన్ చేయడానికి మా ముఖ్యమంత్రి గారు మానిటరింగ్ చేస్తున్నారు. దగాకోరు విధానంగా రైతాంగాన్ని మోసము చేయలేదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీ జిల్లాకి వెళ్లి వద్దాము. పదండి అక్కడ 9గంటలసేపు కరెంటు ఇస్తున్నారేమో చూద్దాము.

(అంతరాయము)

శ్రీ కె.విద్యాధర రావు:- పాపం కన్నా లక్ష్మీనారాయణగారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు మర్చే పోతున్నారు. తెలుగుదేశం పార్టీ పైన ఉన్న కోపముతో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఎరువుల ధరలు మూడు సార్లు పెంచామని అన్నారు. మీరు సపోర్ట్ చేస్తున్న పార్టీ కాదా అని అడుగుతున్నాను. వారు ఒక విషయం మర్చేపోయారు.

(అంతరాయం)

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- మీ ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధరరావు:- మా ముఖ్యమంత్రి గారు కేంద్రం పైన తుఫాను సహాయ నిధికి ఇంకా ఎక్కువ డబ్బులు కావాలని పోరాడుతున్నారు. రాష్ట్రం గురించి...... మేము చెప్పే మాటలు వినండి. గుమ్మడి కాయల దొంగెవరు అంటే భుజాలు తడుముకొంటున్నారు.

(అంతరాయం)

12.50 మ॥ అధ్యక్షా, మా ముఖ్యమంత్రి గారు తుఫాను సహాయ నిధికి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బుతో సంతృప్తిపడక యింకా డబ్బు కావాలని వారిని అడుగుతూ పట్టుమీద వుంటే గౌరవ కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఆరోపణలు చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం.కోదండ రెడ్డి:- తుఫాను కోసం సేకరించబడిన బియ్యం రెండు మాసాలు దాచుకున్నారు. దొంగతనం ఎవరు చేశారో తెలుసు.

చైర్మన్:- క్లారిఫికేషన్ యిస్తున్నారు. యివ్వనీయండి.

శ్రీ కె.విద్యాధరరావు:- మన ముఖ్యమంత్రిగారు రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం కేంద్రం నుండి నిధి ఎక్కువ కావాలని పట్టుపడితే, కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని కాంగ్రెస్ వారు ఆరోపణలు చేశారు.....

(గౌరవ కాంగ్రెస్ సభ్యులో సభలో నిలబడి అంతరాయం కల్పించారు)

నన్ను కంప్లీట్ చేయనీయండి. నన్ను కంప్లీట్ చేయనీయండి

చైర్మన్ :- వారిని కంప్లీట్ చేయనీయండి

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, పాయింటాఫ్ ఆడరండి. మంత్రిగారు చాలా కష్టపడి ఏదో చెబుతున్నారు. I have got evey sympathy. We have raised pertinent points regarding remunerative prices. అయితే రెమ్యునిరేటివ్ ప్రైజస్ గూర్చి అడిగితే పొలిటికల్ పాయింట్స్‌తో వాళ్ళేదో అన్నారు. మేము సమాధానం ఇస్తాము అనడం. వారలా అంటూ పొలిటికల్ పాయింట్స్‌తో కొట్టడం కాదు. ఆంధ్రదేశంలో రైతులు పడుతున్న బాధలకు పరిష్కార మార్గం ఉందా లేదా అన్నది ఈ హౌస్‌లో చర్చజరపాలి. సమాధానం చెప్పాలి. మీరూ మీరూ ఈ విధంగా పరస్పర సమాధానలు చెప్పుకుంటూ వుంటే In between, we are here. రైతులు బయట నుంచి చూస్తున్నారు. వాళ్ళు ఇబ్బందుల్లో వున్నారు. డైవర్షన్స్ లేకుండా ఏమి చేస్తామన్నది చెప్పండి.

శ్రీ కె. విద్యాధర రావు :- పెద్దలు నాగేశ్వరరావు గారంటే నాకు చాలా గౌరవం. కన్నా లక్ష్మీ నారాయణగారు మా మీద ఆరోపణలు చేస్తూ వుంటే, మమ్ములను తూర్పారపడుతూ వుంటే, మరి అప్పుడు మీరు ఎందుకు అబ్జెక్షను పెట్టలేదు? ఎందుకు ఒప్పుకున్నారు?

(అంతరాయం)

క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో మీకు కూడా తెలుసు. ఈ శాసనసభలో మీరు కూడా ఉన్నారు. మనం అప్పుడు మండలం యూనిట్‌గా పెడితే రైతులకు న్యాయం జరగదనీ, విలేజ్ యూనిట్‌గా చేసుకోవాలనీ, ఇది క్రాప్ ఇన్సూరెన్స్ కాదు, క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ అనీ అది కావాలని పదే పదే చెప్పాము. ఒప్పుకున్నారు. ఆరోజు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెసు ఉంది. ఈనాడు మన ముఖ్యమంత్రి చొరవ తీసుకుని అగ్రికల్చరల్ పాలసీలో Crop Insurance should be reduced to Gram Panchayat level. All crops raised by the small and marginal farmers irrespectiive of taking cooperative loans should be covered. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ పెట్టారు. మన ముఖ్యమంత్రి గారు దానికోసం కృషి చేస్తున్నారు. రైతాంగం కోసం ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా శ్రద్ధతో వుంది. ఆందోళన చెందుతోంది.

అలాగే సి.సి.ఐ. మార్కెటు కొనుగోలు గూర్చి కూడా తమకు తెలుపుతున్నారు. సి.సి.ఐ. (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) గత సంవత్సరం 40వేల బేల్స్ కొన్నారు. ఈ సంవత్సరం 97వేల బేల్స్ కొనడం జరిగింది. 5లక్షల 34వేల రూపాయల విలువగల కాటన్ యిప్పుడు కొన్నారు. కావాలంటే బ్రాంచ్ వైజ్‌గా యిస్తాను. మార్క్‌ఫెడ్ 87వేల క్వింటాల్స్ కొన్నారు. 17వేల బేల్స్ యిప్పటికి పూర్తిచేశారు. ఇంకా రెండు మాసాలు వుంది, దానిని తప్పకుండా పూర్తి చేయడం జరుగుతుంది. ఇప్పటికి 50శాతం కాటన్ కొనుగోలు పూర్తి చేయడం జరుగుతుంది. ఇప్పటికి 50శాతం కాటన్ కొనుగోలు పూర్తి అయిపోయింది. మిగతాది కొనుగోలు చేయడం జరుగుతుంది. అయితే వరంగల్‌లో బయట కొనుగోలు చేస్తూ వుంటే అలా బయట కొనుగోలు చేయకూడదని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు యిచ్చారు. ఈవిధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా, అన్ని విధాలుగా రైతులను ఆదుకొనేందుకు సిద్ధంగా వుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకకు పోయే పరిస్థితి లేదు. ఉత్తిమాటలు కాదు, చేతలలో చూపుతామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్ రెడ్డి:- మంత్రిగారు ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధి గూర్చి పెద్ద ఉపన్యాసం యిచ్చారు. నిజంగా ముఖ్యమంత్రి గారికి రైతులు సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే వారు యిచ్చిన సమాధానంలోనే తెలుస్తుంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పర్స్యువేట్ చేసి మార్క్‌ఫెడ్‌ను ఎంటర్ చేసి ఈనాడు వున్న లక్షలాది బేళ్లను కొనిపిస్తున్నామని చెప్పారు. అయితే వారు గమనించవలసింది ఒకటి వుంది. ఈరోజు మార్కెటులో రేటు 1650రూపాయళ నుంచి 1700, 1800 రూపాయల వరకు వుంది. మీరు ప్రైవేటు ట్రేడర్స్ కంటే ఒక 50 రూపాయలో,

100రూపాయలలో ఎక్కువగా క్వింటాలుకు కొనిపిస్తున్నారు. అయితే మన ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్ర ప్రభుత్వం కాటన్ ఫెడరేషన్ ద్వారా తమ కాటన్ ఉత్పత్తి [illegible] క్వింటాల్ 2100రూపాయలకు కొంటున్నారు. మన రాష్ట్రంలో కాటన్ [illegible] పొందుతున్నారు. మన ప్రక్క రాష్ట్రంలోని రైతు దాదాపు 300 రూపాయలు ఎక్కువ [illegible] మరి మన ముఖ్యమంత్రిగారు కూడా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే [illegible] క్వింటాలు 2100 రూపాయలకు కొనిపించండి.

ఇకపోతే చిల్లీస్ విషయం చూడండి. మూడవ తారీకున గుంటూరులో రైతులు టాక్స్ గూర్చి ఆందోళన చేస్తే, ముఖ్యమంత్రిగారు వాళ్లకు సపోర్టింగుగా 2వేల రూపాయల ధరను ప్రకటించారు. అది అమలు చేశారా? లేదా అన్న విషయం మాకు చెప్పండి. ఇప్పటికి ప్రకటన చేసి 18రోజులు గడిచింది. ఇంతవరకూ దానిని అమలు చేయలేదు. ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులపై ప్రజలపై చాలా భారం పడుతున్నది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి వున్నతేడాను గమనించండి. తెలుస్తుంది. మిర్చి ధరను 2వేల రూపాయల నుండి 2వేల 500 రూపాయలకు పెంచాలి.

(అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్షాలకు అవకాశం కల్పించేటువంటి ఈ నాన్-అఫిషియల్ డేలో మేము అప్పుడే గంట సమయం త్యాగం చేయడం జరిగింది. కాని ఇందులో ఎందుకూ పనికిరాని ఎక్స్‌ప్లనేషన్స్‌తో సమయం గడచిపోతోంది. దానివల్ల ఎటువంటి బిల్లు రాదు. తీర్మానం చేయలేము. ఇక్కడ క్లారిఫికేషన్స్ ఇవ్వాలి తప్ప ఈ అసెంబ్లీలో స్పీచెస్ డైవర్ట్ చేయకండి.

(అంతరాయం)

1.00 మ॥ అధ్యక్షా, వారికి ఎంత ఆందోళన ఉన్నదో అంతకంటే మాకు ఎక్కువ ఆందోళన ఉంది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆందోళన చేశాము. ఈ పరిస్థితి రావడానికి ఇవాళ వారే కారణం. ఈ సమస్య విషయంలో ఒప్పుకున్నాము టైము తీసుకొన్నారు. చక్కగా మాట్లాడారు, సమస్యలు అన్నీ ప్రభుత్వం ముందుకు వచ్చాయి. నాన్-అఫీషియల్ బిల్లుకు కనీసం ఒక గంట అయినా అవకాశం ఇవ్వమని నేను మిమ్ములను కోరుతున్నాను. Why does not he understand? They are responsible for it. ఇంతకాలం రైతాంగం దివాళా తీయడానికి కాంగ్రెస్ పార్టీ విధానం కారణం అని నేను మనవి చేస్తున్నాను. They are responsible for it.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడ ప్రత్తి రైతులను ఆదుకోవడం కొరకు మహారాష్ట్ర ఇండియన్ ఫెడరేషన్ ద్వారా 2100/- రూపాయలు మద్దతు ధర ఇచ్చి కొనిపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే 2100/- రూపాయలు మద్దతు ధర ఇచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా కాని, కాటన్ కార్పోరేషన్ ద్వారా కాని

కొనిపించండి. మిర్చికి రెండు వేల రూపాయల మద్దతు ధర ఇస్తామని ప్రకటన చేశారు. ఈ రోజు వరకు, 18రోజులు గడచింది, ఇంతవరకు అమలులోకి రావడంలేదు. కాబట్టి మీరు చేసిన ప్రకటన అమలు చేయండి.

(అంతరాయం)

**Chariman:-** I have given opportunity. I have given sufficient time. Jeevan Reddy garu, please co-operate.

శ్రీ పి.నాగేశ్వరరావు:- అధ్యక్షా, రైతులు పడే బాధల గురించి 304 ఇచ్చాము. ప్రజలు ఎవరెవరికి బుద్ధి చెప్పాలో సమయం వచ్చినపుడు సందర్భం వచ్చినప్పుడు చెబుతూ వుంటారు. మేము ప్రతిపక్షం, మీరు మిత్రపక్షం అంటున్నారు. మేము మిత్ర పక్షమైనా, ప్రతిపక్షమైనా ప్రజల పక్షంగానే ఉన్నాము. We are for the people's issues. We are quarreling with the Government.

1955ఎసన్షియల్ కమాడిటీస్ యాక్టు క్రింద ఏదైనా వ్యవసాయ దారుడు పండించిన దానికి కొన్ని ఆంక్షలు పెట్టారు ఆనాడు. ఇప్పటికి 42సంవత్సరాలు అయిపోయింది. ఈ ఎసన్షియల్ కమాడిటీస్ యాక్టులో మార్పు తీసుకురావడం కోసం మీరు సెంట్రల్ గవర్నమెంటుకు ప్రతిపాదనలు చేస్తారా? Whaterver is being produced in agriculture sector can be exported. ఎవరైనా కొనుక్కోడానికి రిస్ట్రిక్షన్సు ఉండడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు రావడంలేదు. మార్కెటు, డిమాండు, సప్లయి కాదు, డిమాండు ఉన్నా కూడా తక్కువ రేటుకు కొన్న పరిస్థితులు ఉన్నాయి. ఓపెన్ జనరల్ లైసెన్సు ద్వారా ఎవరైనా సరే మార్కెటులోకి ఎంటరై కొనుక్కోడానికి అవకాశం వస్తే రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది. ఈ సంవత్సరం ముఖ్యమంత్రి గారు సపోర్టింగ్ ప్రయిస్ ప్రకటన చేశారు. We are very happy. ఇప్పటికి 15, 18రోజులు అయిపోయింది. ప్రత్తికి మినిమమ్ సపోర్టింగ్ ప్రయిస్ 2వేల రూపాయలు, మిర్చికి 2500/- రూపాయలకు కొనడానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తారా? చట్టానికి ఏమైనా సవరణలు చేస్తారా? Are you going to change your mind?

శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, మహారాష్ట్రలో 2100/-లకు క్వింటాల్ ప్రత్తి కొంటున్నారని మన రాష్ట్రంలో ఆ విధంగా కొనుగోలు చేయడం లేదని శ్రీ జీవన్ రెడ్డిగారు అడిగారు. Maharastra is a typical case. భారతదేశంలోని ఒక్క మహారాష్ట్ర కాటన్ కార్పొరేషన్ పెట్టుకొని They are totally autonomous in their State. మహారాష్ట్ర ప్రభుత్వమే ప్రత్తి కొనాలి మరొకరు కొనడానికి వీలులేదు. ఆ విధంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా మహారాష్ట్రకు పర్మిషన్ ఇచ్చింది. 1993-94లో మార్కెట్‌లో క్వింటాల్ ప్రత్తి 2400/- రూపాయలు ఉంటే వాళ్ళు 1900/- రూపాయలకే కొన్నారు. రేటు ముందే వారు డిసైడ్ చేస్తారు. Profit or loss is not the criterion.

(అంతరాయం)

This is typical about Congress friends to divert the issue. మహారాష్ట్ర రైతులు అక్కడ నుంచి ఆదిలాబాదు మార్కెటుకు పత్తి తీసుకొచ్చి అమ్ముకొంటున్నారు. Their marketing is not in relation to the international market or marketing forces in India, The total cost of Cotton is not paid. He gets only 2/3rds of the Cotton price. తరువాత లాభనష్టాలు చూసుకొని ఆ సంవత్సరానికి పరిస్థితిని బట్టి చెల్లించడం జరుగుతుంది. గత సంవత్సరంలో మహారాష్ట్ర కాటన్ కార్పొరేషన్‌కు 800 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి, పేద వాళ్ళకు మరొక రకంగా సబ్సిడీలు అందిస్తున్నది. They are financing the Cotton Corporation of India మహారాష్ట్రలో కాటన్ రైతులు నష్టపోయారు. రు.2400 మార్కెట్ ఉంటే 1900/- రూపాయలు ఇస్తే అంతా కూడా మన రాష్ట్రానికి వచ్చిపడితే మనం విక్రయించాము. 1955 ఎసన్షియల్ కమాడిటీస్ యాక్టును ఎమెండు చేయడానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియాని అడుగుతారా అని శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు అడిగారు. ఈనాడు కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ చతురానంద మిశ్రాగారు ముందు వారి కామ్రేడు, తరువాతనే మా మిత్రపక్షం. వారు కూడా సజెషన్ ఇవ్వవచ్చు. The Chief Minister is not going to sacrifice the interests of the State, He has written letter to the Government of India. పత్తి కొరత వస్తే దిగుమతి చేసుకోడానికి మీరు పారిశ్రామికవేత్తలకు పర్మిషన్ ఇస్తారు. అదనంగా పండినపుడు ఒ.సి.ఎల్. మీరు ఎలా చేయడం లేదు. ఓ.సి.ఎల్. ఎలా చేయమని స్పష్టంగా అడగడం జరిగింది. We have written to Government of Inida. We are brining pressure on Government of India to see that the Ministry of Agriculture should not dictate the rates of the commodities.

(Interruptions)

**Chairman :-** Let him complete.

**Sri K. Vidyadhara Rao :-** Sir, it is dominated by the Commerce Ministry, Ministry of Food and the Textile Ministry. There is no question of letting down the interests of the farmers of Andhra Pradesh. In the interests of the famers of our State this Government is prepared to take all sorts of ventures to got to their reserve and the future will prove itself.

1.00 మ॥ **Sri T. Jeevan Reddy :-** Sir, one thing.

**Chairman :-** I have given sufficient time. Please co-operate.

(అంతరాయం)

(శ్రీ. టి. జీవన్‌రెడ్డి, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి తరువాత ఇరువురు వారికి కేటాయించిన సీట్ల వద్దకు వెళ్ళారు).

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :- స్టాట్యుటరీ అబ్లిగేషన్ ఉంది. ప్రైవేటు మెంబర్స్ బిల్ కావాలి. దానిని కేవలం ఇంట్రడ్యూస్ చేసినా వచ్చే వారము డిస్కస్ చేయవచ్చు. మిగిలిన సమయంను ఉపయోగించుకొందాము. మంత్రిగారు సుదీర్ఘమైన ఉపన్యాసం చెప్పారు. కేంద్రమంత్రులు చతురానన్‌మిశ్రా, దేవగౌడలు మహారాష్ట్ర ఇంట్రెస్ట్‌ను, కర్ణాటక ఇంట్రెస్ట్‌ను కాపాడుకొంటున్నారు. మన రాష్ట్రానికి వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు కేటాయించుకున్నారు. జెజేలు కొట్టించుకున్నారు. శాసనసభలో వారు చెప్పినటువంటి రిప్లైలో ఎంతవరకు పేమెంట్ చేస్తాము. ఏ విధంగా రైతులను తృప్తిపరుస్తామో చెప్పకుండా అసంపూర్ణంగా ముగించారు. మంత్రిగారు శాసనసభలో ఈ విషయమై క్లియర్‌గా ఒక ఎస్యూరెన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అవసరమైతే సి.సి.ఐ.తో కూడిన డెలిగేషన్‌ను కూడా ఒకటి కేంద్రానికి తీసుకుపోండి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనం కాపాడవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. మా సభ్యులు మాట్లాడినపుడు ఈ విషయం మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. మహారాష్ట్రలో ప్రత్తి రు.2,100/-లు అంటున్నా లెక్కకు తీసుకోకపోవడం జరుగుతుంది. దేశ ప్రధానమంత్రి కర్ణాటక ప్రధాన మంత్రిగా వ్యవహరిస్తూ ఆ రాష్ట్రానికి ప్రభుత్వం నుండి అన్ని రకాలైన ఫండ్స్ రిలీజ్ చేస్తున్నారు. అదే విధంగా మహారాష్ట్రను వ్యవసాయ శాఖా మంత్రి అభివృద్ధి చేస్తున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు నలుగురు అక్కడకు వెళ్ళి వారి పనులు చేసుకుంటున్నారే తప్ప, రాష్ట్ర అభివృద్ధి గురించి పట్టించుకోవడంలేదు. ఆ రోజు కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడు రిజల్యూషన్ పాస్ చేయమన్నారు. ఆ గవర్నమెంట్‌ని ఈ రోజు రిజల్యూషన్ పాస్ చేయమనండి. అన్నీ నీతులు చెబుతున్నారు. దీనివల్ల ఫలితం ఏమీ వచ్చింది? మార్కెటింగ్ శాఖా మంత్రిని మాట్లాడమంటే వ్యవసాయ శాఖా మంత్రి మాట్లాడటం జరిగింది. కేబినెట్ జాయింట్ రెస్పాన్సిబులిటీ ఉంది కదా. ఆయన ఇష్టం.........

(అంతరాయం)

చంద్రబాబు నాయుడుగారు గుంటూరు జిల్లా మరియు దర్శి వెళ్ళినపుడు అక్కడి రైతులు సేల్స్‌టాక్స్ వారు కూడా తమను ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం జరిగింది. గవర్నమెంటే కాకుండా గవర్నమెంట్ అధికారులు కూడా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారిని ఘెరావ్ చేస్తే రు.2,000/-లకు కొనుగోలు చేస్తామని చెప్పి జేజేలు కొట్టించుకున్నారు. జేజేలు చెప్పించుకుని ఇక్కడకు వచ్చి మరచిపోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారి పద్ధతే అంత. రైతులను మోసము చేయడం. ప్రజలను మోసము చేయడం. రామారావుగారి పేరు చెబుతున్నారు. రామారావుగారిని నిండా ముంచి మాట్లాడితే వారి పేరు చెబుతున్నారు. రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా సపోర్ట్‌గా ఒక రిజల్యూషన్ పెట్టమనండి. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏమి చేసింది? లైవ్ టి.వి.లో ప్రజలంతా చూస్తున్నారు. రిజల్యూషన్ పెట్టండి.

1.20 మ॥ శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అనధికార బిల్లు ఉన్నది. తీర్మానం ఉన్నది. చర్చించడానికి వీలు లేదు. మీరు సమాధానం చెప్పడానికి వీలు లేదు. ఏమిటండీ ఇది?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- సార్, చాలా వింతగా ఉంది. జనార్ధన్‌రెడ్డిగారి ఆరోపణ చూస్తే మార్కెటింగ్ మినిస్టర్ గారు మాట్లాడలేదు. అగ్రికల్చర్ మినిస్టర్ గారు మాట్లాడుతున్నారని అంటున్నారు. నిన్న నోటీసు అగ్రికల్చర్ మినిస్టర్ గారికి ఇచ్చారండీ దానికి కంగారు పడితే ఎలా అధ్యక్షా? నాకు అర్ధం కావడంలేదు. ఆ విధంగానే రెండవది. ఇక్కడ రెండు విషయాలు ప్రధానంగా లేవనెత్తారు. వారికి నేను సమాధానం చెప్పవద్దా? Don't you want the Government version to go on record. I take a strong objection....

అధ్యక్షా. ఈనాడు విద్యాసాగర్ రావుగారు, జనార్ధన్‌రెడ్డిగారు చెబుతూ వచ్చారు. ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. కర్ణాటక, మహారాష్ట్ర ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటు వల్ల, దేవెగౌడ గారు కర్ణాటకకు ప్రధాన మంత్రిగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రిగారు గవర్నర్ ప్రసంగానికి సమాధానం ఇచ్చేటప్పుడు చెప్పడం జరిగింది. కర్ణాటకకు 800 కోట్ల రూపాయలు ప్లాన్ అసిస్టెన్స్ ఇస్తే మన రాష్ట్రానికి 2100 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు. అని స్పష్టంగా చెప్పడం జరిగింది. The maximum assisted State in the country is Andhra Pradesh. It was due to the efforts of the Hon'ble Chief Minister and Chief Minister alone. They cannot deny that. రెండవది అధ్యక్షా, మహారాష్ట్రలో రు.2100 లు ఇచ్చారు కాటన్‌కు అని చెప్పారు. నేను ఇందాకే చెప్పాను. అధ్యక్షా. The Maharastra Cotton Corporation has got permission from the Government of India to be autonomous. వాళ్ళు తప్పితే ఇంకో కంపెనీ పత్తి కొనుగోలు చేయడానికి వీలులేదు. కాని వాళ్ళే వాళ్ళయొక్క ధరను నిర్ణయిస్తారు. 1993-94లో ప్రత్తి మార్కెట్ ధర రు.2400. రు.1900కొన్నారు. రైతులు రు.500నష్టపోయారు. ఈనాడు రు.2100లకు కొనుగోలు చేస్తున్నారు. మనం రు.1800లకు కొనుగోలు చేస్తున్నాము. Maharastra pays only 2/3rd of the value today. They pay only 2/3rd of the value of the cotton today. The remaining 1/3rd is paid after the accounts are settled after one year. తిరిగి బ్యాలన్స్ పే చేయరు. అందుకే ఈనాడు మహారాష్ట్ర రైతులు మన మార్కెట్లో అమ్ముతున్నారు ప్రత్తి. ఎందుకని? ఒకసారి ఆలోచించండి. మీరు ఎంతకు కొనుగోలు చేస్తున్నారో చెప్పాలని విద్యాసాగర్ రావు గారు చెప్పారు.

(అంతరాయం)

నా రిప్లైలో స్పష్టంగా ఉంది అధ్యక్షా. ప్రత్తి ధరలు ఏవిధంగా స్టెబిలైజ్ చేశామో చెప్పాము అధ్యక్షా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు ఎంత కొనుగోలు చేశారో చెప్పాము అధ్యక్షా, 5,34,000క్వింటాళ్ళని చెప్పాం. మార్క్‌ఫెడ్ 97వేల క్వింటాళ్ళు కొన్నదని చెప్పాము. Yes, I have given particulars. You can see it. వరంగల్‌లో రు.1850వరకు ఈనాడు మార్క్‌ఫెడ్ కొన్నది. రు.1826ల వరకు సి.సి.ఐ.కొంది. గుంటూరులో.....

శ్రీమతి పి.భారతి:- గుంటూరులో అంత ధరకు కొనడం లేదు. వారు చెప్తున్నది రైతుల దగ్గర....

(Interruptions)

శ్రీ కె.విద్యాధర రావు:- నేను చెప్పానమ్మా:....

(అంతరాయం)

నో, ఇటీజ్,....సార్, సి.సి.ఐ.. మార్క్ ఫెడ్ ఇంటర్‌వెన్షన్ గుంటూరు మార్కెట్లో. జరిగాకే ఈనాడు పత్తి ధర వందరూపాయలు పెరిగింది.. నేను గుంటూరు వెళ్లినప్పుడు రైతులే నాకు స్వయంగా చెప్పారు. ఇక్కడ పెద్దలు సాంబయ్యగారు ఉన్నారు. చెప్పమనండి. సిసి.ఐ. కొనుగోలు మొదలుపెట్టాక అక్కడ 50నుంచి 100రూ.లు పెరిగింది. దయచేసి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మార్క్ ఫెడ్ ఇంటర్‌వెన్షన్‌తోనే సి.సి.ఐ. ధరలు స్టెబిలైజ్ అయింది. అదివాస్తవం. ఎవరూ కాదనలేరు.

(అంతరాయం)

ఛైర్మన్:- వంకా సత్యనారాయణ గారు.....

(అంతరాయం)

ఇందాక ప్రొటెస్ట్ అన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రొటెస్ట్ అంటున్నారు.

శ్రీ కె. విద్యాధర రావు:- రైతులకు సపోర్టు ప్రైస్ ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఈ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. We have already voiced it in the All India Agriculture Ministers' Conference. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కూడా కొత్త వ్యవసాయ విధానంలో పెట్టింది కదా. ఇంకా ఎందుకండీ మీకు అనుమానాలు?

ఛైర్మన్:- వంకా సత్యనారాయణ గారూ...

(Smt. N.Lakshmi Parvathi wanted to speak)

**Chairman :-** Your name is not in the list please. I am not allowing.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా....

(Interruptions)

**Chairman:-** I am not allowing anybody.. Now non - official resolution... Vanka Satyanarayana Garu...

**Sri K.Vidyadhara Rao:-** Sir, I will draft a resolution and come to the House. They can pass it. I am prepared for it. I have no objection.

(Interruptions)

**Sri T. Jeevan Reddy:-** When?

**Chairman:-** I have given sufficient time..

**Sri K. Vidyadhara Rao:-** I have taken permission form the Hon'ble speaker to be away on Monday. On Tuesday I will introduce the resolution.

**Chairman:-** Verygood... Now VankaSatyanarayana Garu...

శ్రీ పి.జనార్థన రెడ్డి:- సార్, తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మహారాష్ట్ర గవర్నమెంటు ఏరేటుకు కొనుగోలు చేస్తుందో అదే రేటుకు మన రాష్ట్రం కూడా పర్చేజ్ చేయాలి. ప్రత్తికి రు.2100లు టన్నుకు, మిర్చి రు.2000లు టన్నుకు. ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేశారు రిజల్యూషన్ పెట్టడానికి. కర్నాటక వాళ్లు అన్ని అవకాశాలు తీసుకుంటున్నారు. మహారాష్ట్ర వాళ్లు వాళ్ల అగ్రికల్చర్ మినిష్టర్ ఉన్నందుకు వాళ్లు తీసుకుంటున్నారు. మన రాష్ట్రానికి నలుగురు మంత్రులున్నారు. దండగ. ముఖ్యమంత్రిగారు యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్‌గా ఉండిఏమీ చేయలేకపోతున్నారు. సిగ్గుచేటు.... రైతులకు గాని, రాష్ట్రానికి గాని ఏమీ చేయలేనందుకు మాకు సిగ్గుచేటుగా ఉంది. తలవంచుకోవాలి. రాష్ట్రాన్ని కుదువ పెట్టేశారు. అన్ని విషయాల్లో కూడా. ఆల్మట్టి విషయంలో కూడా అదేవిధంగా చేయడం జరిగింది. రైతుల విషయంలో కూడా ఈ ప్రభుత్వం వారి హక్కులను కుదువ పెట్టడం జరిగింది. రైతులకు సపోర్ట్ ప్రైస్ కోసం ఈ గవర్నమెంట్ కేంద్రంతో మాట్లాడకపోతే ఎలా? ఇది గవర్నమెంటు అసమర్థత. రాష్ట్రం వెనుకబడిపోతోంది.

ఛైర్మన్:- వంకా సత్యనారాయణ గారూ...

(అంతలో గౌరవ బి.జె.పి. శాసనసభ్యులు శ్రీ సి.హెచ్ విద్యాసాగర రావు గారుమాట్లాడసాగారు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- స్పీకర్ సార్.. ఒక సజెషను. మంత్రిగారి దగ్గర ఉంది. మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు అధ్యక్షా. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు రిజల్యూషన్‌కు వారిచ్చినటువంటి సమాధానాన్ని ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని ప్రతిపాదించారు.

1.30 మ॥ శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, జనార్థనరెడ్డిగారు అడిగింది ఏమిటి మరి విద్యాసాగర్ రావుగారు అడిగింది ఏమిటి?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అనుమతి యివ్వకుండా ఉపన్యాసం యిస్తే, ప్రొసీడింగ్స్‌లో పోవడానికి వీలు లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, యిది న్యాయం కాదు.

శ్రీ సి.హెచ్.విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, మై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈజ్.... ఈ హౌస్‌ను మీరు కంట్రోలు చేయాలి. మీరు పర్మిషన్ యిస్తేనేనేను మాట్లాడుతున్నాను. మీరు అనుమతి యిస్తేనే మంత్రిగారుమాట్లాడారు. కేంద్రంలో చతురానన్ మిశ్రా కానివ్వండి..... యిది సరైన పద్ధతి కాదు.....

(అంతరాయం)

**Chairman:-** Nothing should go on record.

శ్రీ పి.అశోకగజపతి రాజు:- అధ్యక్షా, మనం రూల్స్‌లో పెట్టుకున్నాం. ప్రతి శుక్రవారం నాన్ అఫీషియల్ బిజినెస్ కోసం పెట్టాము. మనకు అదృష్టం లేదు. నాన్ అఫీషియల్ బిల్స్, రిజల్యూషన్స్ గాని మనం చర్చకు తీసుకోలేకపోయాం. గౌరవసభ్యులు మంచి అవకాశం పోగొట్టుకుంటున్నారు. అధ్యక్షా, చాలా సమస్యలున్నాయి. సమస్యలపైన స్పందించవలసిన ఆవశ్యకత, అవసరం వుంది. అవకాశాలు తమరు యిస్తూనే వున్నారు. కొందరు సభ్యులు అంతరాయం కల్గిస్తున్నారు. యితర బిజినెస్‌లు కాకుండా వున్నాయి. ఐ మూవ్ ఎ క్లోజర్ మోషన్ ఆన్ దిస్.

(అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, వీరు డెమోక్రటిక్ ప్రిన్సిపల్ అమలుపరచరు. రూల్స్ అక్కర్లేదు. ఎన్నిసార్లు యిస్తారండి అవకాశాలు? అధ్యక్ష మహాశయా, యిపుడు కాంగ్రెస్‌వారు ఆకలితో వున్నారు. వారికి ప్రజాస్వామ్యం లేదు, మన మాట వినరు, రూల్, రైమ్ వుండదు.....

ఛైర్మన్:- ఐ యామ్ గివింగ్ ఆపర్చ్యూనిటీ మూవ్.

(అంతరాయం)

**Chairman:-** Nothing should so on record.

శ్రీ సి.హెచ్.విఠల్‌రెడ్డి:- గౌరవ సభ్యులు నాలుగుసార్లు చెప్పారు. నాలుగుసార్లు ఉపన్యాసం యిచ్చారు.

1.40 ము॥ శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, ప్రొటెస్ట్ మా అధికారం.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మమ్మల్ని ప్రొటెస్ట్ చెయ్యనివ్వండి.

(ఇంటరప్షన్)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నేను అడ్జర్న్ మెంట్ మోషన్ ఇచ్చాను. రైతులకి గిట్టుబాటు ధర లేదు. ప్రత్తికి కానీ, మిర్చికి కానీ లేదు. రైతులంతా ఇబ్బందులకు, బాధలకు గురి అవుతున్నారు. మేము దీని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానికి స్పీకర్ గారు 304 నిబంధన క్రింద

అంగీకరించారు. దీనిలో ప్రభుత్వం ఏమైనా సొల్యూషన్‌తో వస్తుందా అంటే అదీ లేదు. మేము రెజల్యూషన్ పెట్టాము. మహారాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా మిర్చి, కాటన్‌లను పర్చేజ్ చేస్తుందో అదే రేటుకి మనం చెయ్యాలని రెజల్యూషన్ పెట్టమంటే రేపో ఎల్లుండో పెడతామని, దానికి సరైన జవాబు లేకుండా ఈ గవర్నమెంటు వెనక్కి పోతోంది కనుక నాన్ అఫిషియల్ రెజల్యూషన్ శుక్రవారం ఉండాలని, చర్చ జరగాలని అంటూ రైతుల సమస్యలు వస్తే కాలరాస్తున్న విధానం. రైతులకు వ్యతిరేకంగా ఈ విధంగా సి.పి.ఐ., సి.పి.యం. వారు చెయ్యడం బాగా లేదు.

(సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం) పార్టీలకు చెందిన సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

ఈ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా పోతోంది కనుక, ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, రైతు వ్యతిరేక ముఖ్యమంత్రి కనుక ఈ ప్రభుత్వ వైఖరి పట్ల నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వాకవుట్ చేశారు.)

చైర్మన్:- వంకా సత్యనారాయణ గారూ....

(ఇంటరప్షన్)

నేను అవకాశం ఇస్తాను. అందరూ కూర్చోండి. వెంకటేశ్వరరావుగారూ మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- మేము ప్రొటెస్ట్ చేస్తాము. మాకు ఇవ్వండి.

చైర్మన్:- ఇస్తాను. కూర్చోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమరు దయచేసి ఫాలో కండి. రైతుల మీద వారొక్కరికే ప్రేమ ఉన్నట్లు కాదు. పనిని సాగించకుండా చెయ్యాలనే తప్ప, కాంగ్రెస్ వారికి ప్రేమ లేదు. ప్రత్తి రైతుల ఆత్మహత్యలు కాంగ్రెస్ హయాంలోనే, జనార్ధనరెడ్డిగారి హయాంలోనే జరిగాయి. పొగాకు ఎక్స్‌పోర్ట్ విషయంలో చూస్తే, చైనా వారిని చూస్తే, అమెరికా వారు భయపడతారు. దుర్మార్గం ఏమంటే, మన దేశం వ్యాపారులను చూసి చైనా వారు భయపడే పరిస్థితి వచ్చింది. ఈ పాపాలకు ఎవరు కారకులు? మంత్రిగారు తీర్మానం పెడతామన్నారు. ఆ తీర్మానానికి కావాలంటే సవరణ పెట్టచ్చు. మేము చెప్పినట్లే తీర్మానం పెట్టాలనడం ఏమిటి? వారికి రైతుల పట్ల ప్రేమ లేదు. మొండి వైఖరే తప్ప కాంగ్రెస్ వారికి ప్రేమ లేదు. మాకు రైతుల పట్ల ప్రేమ ఉంది. మంత్రిగారు అన్నట్లు సోమవారం నాడు తీర్మానం పెట్టాలి. కావాలంటే సవరణ పెట్టచ్చు. కాంగ్రెస్ వారికి ఒక్కరికే దయ ఉన్నట్లు, మాకు లేనట్లా?

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇంత వరకూ కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పరిపాలించింది. అందుకే రైతులను దివాళా తీయించారు. మల్టీ నేషనల్స్‌తో మిలాఖత్ అయి, బడా వ్యాపారులతో మిలాఖత్ అయి, ఈనాడు దేశాన్ని ఈ స్థితికి తెచ్చారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల వారం మొదటి నుంచీ గిట్టుబాటు ధర ఇవ్వాలని పోరాడుతూ ఉన్నాము. ఇప్పటికీ పోరాటం చేస్తున్నాము. వారు వేరే దారి లేక మా మీద నిందవేసి వాకవుట్ చేశారు. కాంగ్రెస్

ఎంతో కాలం దేశాన్ని పరిపాలించింది. దేశాన్ని అవినీతిలోకి, దుర్వినియోగంలోకి, బహుళజాతి సంస్థల చేతిలోకి తోసి, దేశాన్ని కొల్లగొట్టినవారు కాంగ్రెస్ వారు. వారి వల్లనే వచ్చింది. కాంగ్రెస్‌కు అంతిమ దినం వచ్చింది. దేశంలో కాంగ్రెస్‌కి ఇక స్థలం లేదు. నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. రైతులకు శాస్త్రీయ పద్ధతులలో ధరలు ఇవ్వాలని కోరుతున్నాము. మనది వ్యవసాయ రాష్ట్రం. మా కమ్యూనిస్టుల మీద వారు నిందవేసి వాకవుట్ చేశారు. కాబట్టి మేము ఆ వాకవుట్‌ని ఖండిస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ వైపు నుంచి చప్పట్లు)

శ్రీ సి.హెచ్.విద్యాసాగర రావు:- అక్షరాలా విఠల్ రెడ్డి గారు అన్నట్లు కాంగ్రెస్ పార్టీనే దేశాన్ని సర్వనాశనం చేసినదనడంలో వేరే మాట లేదు. కానీ ఆ కాంగ్రెస్‌తోనే కలిసి సహజీవనం చేస్తున్నారు కేంద్రంలో వీరు. తెలుగుదేశం పార్టీ వారు కూడా. ఈనాడు మేము మా పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాము. మిమ్మల్ని వేడుకుంటున్నాము. ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో పదే పదే కమ్యూనిస్టు పార్టీలు అడ్డ తగులుతున్నారు కనుక వారికి సీట్లు వేరే కేటాయించండి. రిజల్యూషన్‌ని వెంటనే మూవ్ చేసి, కర్నాటకలో, మహారాష్ట్రలో రైతులకు ఏవిధంగా మిర్చికి, టొబాకోకి ధరలు ఇస్తున్నారో, అదే విధంగా ఇవ్వాలి. తక్కువ అయితే కేంద్రం నుంచి సబ్సిడీ అడగాలి. అక్కడ మీరే ఉన్నారు. విఠల్‌రెడ్డిగారిని తీసుకుపొండి. కావలసిన సబ్సిడీ పొందాలి. తక్కువ అయితే కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చుకుంటే అప్పుడే కాంగ్రెస్ పార్టీని రెండు తిట్లు, రెండు రాళ్లు వేసే నైతిక హక్కు వీరికి ఉంటుంది తప్ప, లేకపోతే కాంగ్రెస్‌కి, వీరికీ భేదం లేదు. ఒకవైపున కర్నాటక, మహారాష్ట్రలలో ధరలు తగ్గితే ఇక్కడ ఆంధ్ర రైతులని ఒకవైపు ఆల్‌మట్టితో, ఇంకోవైపు ఈ ధరలతో దోచుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే రిజల్యూషన్ పాస్ చెయ్యడం లేదు. ఇందుకు నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(బి.జె.పి. పార్టీకి చెందిన గౌ.సభ్యులు వాకవుట్ చేశారు.)

(ఇంటరప్షన్)

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా, ప్రధానమైన రైతుల సమస్య....

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. నేను మాట్లాడాలి.

ఛైర్మన్:- వారు ప్రొటెస్ట్ చేస్తారట. చెప్పనివ్వండి. మీకూ ఇస్తాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ప్రధానమైన సమస్య అని మాట్లాడడానికి ఎన్నిసార్లు రిక్వెస్టు చేయడం జరిగింది. కానీ పర్మిషన్ ఇవ్వలేదు. వాదోపవాదాలకు ఎక్కువ సమయం ఇచ్చి, విలువైన సమయాన్ని అంతా ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారు. ఒకే ఒరలో ఉన్న వారిద్దరూ కూడా ఈ ఆరోపణలు చేస్తుంటే, వారికి సమయం ఇస్తూ, అసలైన ప్రతిపక్షంగా ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీకి మాట్లాడడానికి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం.

(అధికార పక్షం నుండి అంతరాయం)

అక్కడ కేంద్రంలో సపోర్ట్ చేస్తారు. ఇక్కడ అసెంబ్లీలో తప్పుకుంటారు. ఇది ప్రజలు సమ్మక లేదు. రెండూ రెండే అని ప్రజలు గుర్తిస్తున్నారు. ఈరోజు అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్కి తగిన గౌరవం ఇవ్వకుండా, రైతుల సమస్యలు కాపాడటానికి ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదు.

చైర్మన్:- మీ పేరు లేకపోయినా ప్రొటెస్ట్ చేస్తారంటె ఇచ్చాను

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఎప్పుడూ ఇవ్వలేదు. రెండు 304 అంశాల మీద మాట్లాడాలని అడిగినా ఇవ్వలేదు. పేరు వ్రాసి ఇచ్చాను. చూడండి. ఏదేమయినా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొంటోంది. ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం జరగదు. దాదాపు రు.1200 కోట్లు మేరకు పన్నుల భారం వేశారు.

(ఇంటరప్షన్)

ఉండండి. ఊరికే మాట్లాడతారు." ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజల సమస్యలను మరిచిపోయి. ప్రజా సమస్యలు చర్చిస్తుంటే మధ్యలో ఈ అధికార పక్షం వారు ఎందుకండీ మాట్లాడడం? నేను రైతు సమస్యలను గురించి మాట్లాడుతుంటే మధ్యలో ఎందుకు వస్తారు? ఇదెక్కడి న్యాయం. వారికి మాట్లాడే హక్కు లేదు.

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:- కేశవ్ గారూ, ప్లీజ్.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, అధికార పక్షం వారు ఎందుకు ఈ రకంగా మధ్యలో అరుస్తుంటారు? రైతులకు అన్యాయం జరిగింది....

(ఇంటరప్షన్)

శ్రీ పి.కేశవ్:- అరగంట నుంచీ నిలబడి అడుగుతున్నా. మా వైపు కేంద్రీకరించకుండా, మాకు అవకాశం ఇవ్వడం లేదు. చట్ట సభలో రైతులకు న్యాయం జరుగుతుందని, మాట్లాడాలని 304నోటీస్ ఇచ్చాము. ఎంతో కష్టంతో నష్టపోతున్న రైతుల మీద చర్చ జరుగుతోంది. మా ప్రాంతంలో రైతుల పరిస్థితి గురించి చెప్పవచ్చు. సమస్య తీరుతుందేమో అనుకుంటె పేర్లు లేని వారు, సబ్జెక్ట్ గురించి కాకుండా నగరాలకే పరిమితమైన వారు అడిగితే, వారికి అవకాశం ఇస్తే. ఏం మాట్లాడతారు రైతుల సమస్య మీద? చట్ట సభలో మా హక్కుల కోసం మేము పోరాడవలసిన పరిస్థితి అధికార పక్షంలో ఉండి కూడా వచ్చింది. ఈరకంగా మా హక్కుల కోసమే పోరాడవలసిన పరిస్థితికి దిగజారితే, ఇక రైతుల హక్కులను గురించి మేము ఎక్కడ కాపాడగలము అనే అనుమానం మాకు వస్తోంది. గౌరవనీయులైన పెద్దలున్నారు. ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. వారి ప్రయివేట్ బిల్స్ కోసం బ్రతిమిలాడవలసిన పరిస్థితి వచ్చింది. దీనిమీద మీరు తీవ్రంగా స్పందించి, మా హక్కులను కాపాడి, మా సమస్యలు మీ దృష్టికి తెచ్చే అవకాశం ఇవ్వండి. 304 నోటీసు ఇచ్చి, సమస్య చెప్పాలనుకుంటే, దానికి వీలు లేకుండా పదే పదే చెప్పిందే చెప్పడం, పర్మిషన్ లేకుండా చెప్పడం జరుగుతూ మాకు అవకాశం లేకుండా చేస్తున్నారు. మాకు హక్కులున్నాయి. మా హక్కులను కాలరాసి, ఈరకంగా చెయ్యడం

బాధాకరం. యూరియా తీసేసి, రైతుల మీద కల్లబొల్లి, కపట ప్రేమ చూపి, పొగాకులో రాళ్లు ఎక్స్‌పోర్ట్ చేసే వీరు రైతుల గురించి మాట్లాడుతుంటే, మేము గుడ్డిగా చూసి ఊరుకోవాలా? మీరు ఇప్పటికయినా చట్ట ప్రకారంగా మా హక్కులను కాపాడే విధంగా సభను నడపాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

1.50 మ॥ శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను వాకౌట్ చేస్తాను నాకు అవకాశం యివ్వండి.

ఛైర్మన్:- మీరు ప్రొటెస్టు చేస్తామంటే ఎలా? వుయ్ హావ్ టు కంట్రోల్ ది ఎంటైర్ హౌస్.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- పర్మిషన్ కావాలని నేను ఫరూఖ్‌గారికి పేరు పంపించాను.

శ్రీ కె.విద్యాధర రావు:- నోటీసు ఇవ్వకుండా మాట్లాడుతున్నారు. విద్యాసాగరరావుగారు అనుభవం గలవారు. మూవ్ చేస్తాను అని నేను అంగీకరించాను. స్వయంగా విద్యాసాగరరావుగారు బాగావుందన్నారు. మంగళవారం నాడు మూవ్ చేస్తానని నచ్చచెప్పాను. జనార్ధనరెడ్డిగారు, వాకౌట్ చేశారని పోటీపడి, ఉభయ కమ్యూనిస్టు పార్టీలపై, కాంగ్రెసుతో మిలాకత్ అయి నిందవేశారు. విద్యాసాగరరావు గారు మర్చిపోయారు. డెప్యూటీ స్పీకర్‌గా, స్పీకర్‌గా వారి ప్రభుత్వంలో ఇచ్చారు. అంతేకాకుండా యీనాడు దేశాన్ని అరాచకానికి కారణం యీ కాంగ్రెసు పార్టీ మరియు బి.జె.పి.యే. శ్రీ ఎస్.బి.చవాన్‌గారు శ్రీ పి.వి.నర్సింహారావుగారిపై ఆరోపణ చేయడం జరిగింది. బాబ్రీ మసీదును కూలగొట్టడానికి బిజెపితో అంగీకరించారని ఆరోపించారు. యీ దేశాన్ని సర్వనాశనం చేశారు. వీరికి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడ వున్నదని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- మాపై నింద మోపి శ్రీ విద్యాసాగర రావుగారు బయటకు పోయారు. మాకు చెప్పడానికి అవకాశం యివ్వాలి.

ఛైర్మన్:- ఇస్తాను. కూర్చోండి.

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి:- ఉభయ కమ్యూనిస్టులపై నింద మోపి బిజెపి నాయకుడు వాకౌట్ చేశారు. ఎందుకంటె, కాంగ్రెసు యునైటెడ్ ఫ్రంటు, గవర్నమెంటును కేంద్రంలో బలపరుస్తున్నదని చెప్పి యూనియన్ ఫ్రంటు, కాంగ్రెసు ఒకటేనని వాకౌట్ చేశారు. అందుకే నేను కోరేది ఏమిటంటే, కేంద్రంలో అనివార్య పరిస్థితులలో కాంగ్రెసును బలపరచవలసి వచ్చింది. కాంగ్రెసు అవినీతి పద్ధతులు బయటకు వస్తున్నాయి. ప్రతిరోజూ యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రెతెటె చేస్తున్నారు. అదేగాక, కాంగ్రెసు యీనాడు మల్టి నేషనల్స్‌కు అవకాశం కల్పించాలంటె యునైటెడ్ ఫ్రంటు ముందుకు రావడం లేదు. కనుక వారి మీద నింద మోపుతూ యీనాడు యీ పరిస్థితి వచ్చింది. బి.జె.పి. ప్రభుత్వం కేంద్రంలో వస్తే ఇంతవరకే మత ఘర్షణలు ప్రారంభం అయి వుండేది. ఇండియా యునైటెడ్‌గా వుండేది కాదు. దేశ సమగ్రత కోల్పోయేది. కేంద్రంలో వారి ప్రభుత్వం రాకుండా భారతదేశ ప్రజలు నిర్ణయించారు. కాబట్టి, ఇప్పటికి అయినా గమనించవలసిన బాధ్యత వున్నది. కమ్యూనిస్టు పార్టీలు దేశం బాగు కోసం పోరాడుతున్నాయి. యీనాడు దేశంలో వున్న దోపిడీ వ్యవస్థను అంతం చేయడానికి భూస్వామ్య

విధానాన్ని అంతం చేయడానికి, దేశంలో పెద [illegible] ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పని చేస్తున్నాయి. [illegible] అవినీతికి వ్యతిరేకంగా పని చేస్తూమని. మా మీద [illegible] దానిని మేము ఖండిస్తున్నాం.

శ్రీ ఓ. వెంకటేశ్వరరావు:- కాంగ్రెసు వారు [illegible] బి.జె.పి. వారికి తెలంగాణ మీద ప్రేమ లేదు. [illegible] రావాలని కలలు కంటున్నారు. బిజెపి [illegible] గుజరాతులో, రాజస్థానలో ఏమయింది. [illegible] వారు యీ దేశంలో అధికారంలోకి వచ్చేది లేదు. [illegible] లౌకిక శక్తులు తప్ప అవకాశం లేదు. మా మీద నిందలు [illegible] అధికారంలోకి రాదు. యిది సరైంది కాదు. మా మీద నిందలు వేసేటప్పుడు [illegible] తడుముకోవాలి.

**Sri. P. Ashok Gajapathi Raju:-**Speaker Sir we run the house for meaningful discussion, it requries a method of conduction, Sir, we have over the year developed Rules and convention. Even issues are allowed to be brought up without giving a notice, by way of Zero Hour Mention. Sir, all these things we have developed but for what purpose? To violate them?

Sir, it is unbecoming of any member, much less a floor Leader to do like. They want to protest, but for what purpose? Even though if you wnat to protest, you have to protest in time. That was not done. When you had not sent a notice and if you want to protest, what sort of signal does it send? Sir, is it a behaviour of a Group Leader, who is being called even as a Floor Leader in this august, House. Even though the Honourable Speaker had announced automatic suspension, if anybody comes to the podium to argue with him, that was not adhered to. Sir, I want to question that are these things are acceptable democratic prectices?

Sir, today is Friday and the last hours are supposed to be for Non-Official Resolution. Sir, they do want to listen to these things. There is nothing I could do at that time, but to move a Closure Motion, to move on to the next subject, That also they do want do want to hear. Sir, now, I request you take up Non-Official Resolution. In a democracy, If anybody wants to protest they can do same in many ways. There is no rules governing protest. If a person wants to protest, he can have a press confernce. No body stops him from that

## ప్రభుత్వ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్స్ సలహా కమిటీలో పనిచేయు నిమిత్తం శాసనసభ ఎన్నుకొన్న ముగ్గురు సభ్యుల పేర్లు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గూర్చి.

**Sri P. Ashok Gajapathi Raju :-** Sir, I beg to move:

"That the Dapartment of Telecommunictions has proposed to reconstitute ' Telecommunications Advisory Committee for A.P. Telecom Circle, and request the Government to communicate the name of three (3) members of state legistature to serve on the reconstituted 'Telecommunications Advisory Committee of A.P Telecom Circle'. The Assembly do recommend to the Government the names of three (3) Members elected by this Assembly to serve on the 'Telecommunications Advisory Committee of A.P. Telecom Circle'."

**Chairman:-** Motion moved.

## ప్రకటన

ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్స్ సలహాకమిటీలో పనిచేయు నిమిత్తం శాసనసభ నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకొనుట గూర్చి ఇచ్చిన తేదీల షెడ్యూలు.

**Chairman:-** I am to announce to the House that for the conduct of election of three Members of Andhra Pradesh Legislative Assembly to serve on Telecommunictions Advisory Committee of Andrha Pradesh Telecom Circle, I fix the following programme:

| | | |
|---|---|---|
| 1. The last date for filing Nominations | : | 1.30PM on 28.2.97 (Friday) |
| 2. The date of scrutiny of Nominations | : | 4.00 PM on 1.3.97 (Saturday) |
| 3. The last date for withdrawal of candidature | : | 3.00PM on 3.3.97 (Monday) |
| 4. The date for which a Poll shall, if neceessary be held | : | 11.00 AM to 2.00PM on 5.3.97 (Wednesday). |

## అనధికార బిల్లు

1996, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో 'ర్యాగింగ్' నివారణ సూచి.

**Sri Vanka Satyanarayana:-** Sir, with your permission, I beg to Move:

"That Andhra Pradesh prevention of Ragging in Educational Institutions and Public places Bill 1996, be take into cosideration."

**Chairman :-** Motion Moved.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

**Sri P. Ashoka Gajapathi Raju:-** Sir, we are not againt the Bill. In fact, the whole House is supporting this and want to stop this nefacious activity. Wherever....

(Interruptions)

**Sri Jakka Venkaiah :-** Sir, I am on a Point of Order.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I am not against the resolution being moved. What I am trying to say is, the Government is in full agreement with the aims and objectives of the Bill. The Government is also formulating a legislation in this regard.

(Interruptions)

The Bill is already moved for consideration, Sir. and we cannot say 'no' to it. Before that we would like you also to keep in mind the fact that a similar legislation is being drafted by the Government and the Government is willing to bring the same very shortly. This is what I want to bring to your notice. I am not against the other resolutions.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిస్కషన్ ఆన్ బిల్. విద్యాసంస్థలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో ర్యాగింగ్ నివారణ బిల్లు మీద డిస్కషన్. సత్యనారాయణగారూ మాట్లాడండి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, అశోక్ గజపతి రాజుగారు బిల్లు తెస్తామన్నారు. కానీ దాని స్వరూపము ఇంత వరకూ తెలియదు. ఈ అనధికార బిల్లును నేను సంవత్సరంన్నర క్రితమే ప్రభుత్వానికి తెలియపరిచాను. ఈ లోగా అనేక సంఘటనలు జరిగాయి. పత్రికలలో వచ్చింది. క్యాబినెట్ డిసైడ్ చేసినట్లు వచ్చింది. బిల్లు స్వరూపము ఎట్లా ఉంటుందో, ఎటువంటిచర్యలు తీసుకుంటారో, దీనిని యూనివర్శిటీలకు, కాలేజీలకు వర్తింపచేస్తున్నారా,

లేదా తెలియదు కనుక నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికే చాలా డిలే జరిగింది. హైదరాబాదులో ఇంత క్రితం మణిపూర్ ఇంజనీరింగ్ స్టూడెంట్‌ను ర్యాగింగ్ పేరుతో చంపేశారు. అట్లాగే గుంటూరులో ఒక విద్యార్థిని ఇబ్బంది పెట్టి, బ్లేడ్‌తోకోసి, బాధపెడితే ఉరి వేసుకుని చనిపోయాడు. ముఖ్యంగా ఈ మధ్య మెడ్రాస్‌లో వైస్ ఛాన్సలర్ కుమారుడు ఫస్ట్ ఇయర్ ఎం.బి.బి.ఎస్ చదువుతుంటే ముక్కలు, ముక్కలు చేసి, బస్తాలో అతని సీనియర్స్ యూనివర్సిటీ కాంపౌండ్‌లో వేశారు. ఆయనపేరు పొన్ను స్వామి. వైస్ ఛాన్సలర్, కుమారుని పేరు నరసు. ఆయనని ఆ రకంగా చంపారు. దానిమీద గవర్నమెంట్ మూవ్ అయి ఆర్డినెన్స్ తెచ్చి, బిల్లు పెట్టారు. తిరుపతిలో నలుగురు విద్యార్థులను మీసాలు గొరికి, నగ్నంగా ఊరేగిస్తే, చదువు మానుకుని వెళ్ళిపోయారు. కర్నూలు మెడికల్ కాలేజీలో చాలా అక్రమాలు జరిగితే హైకోర్టు జడ్జి డైరెక్షన్ ఇచ్చారు గవర్నమెంటుకి. యూనివర్సిటీలలో, విద్యా సంస్థలలో ఈవిధంగా జరగకుండా ఉండడానికి ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో ఆ వివరాలు చెప్పాలని కూడా హైకోర్టు చెప్పింది. ఇదే కాదు. అనేక సంఘటనలు జరుగుతున్నాయి. ర్యాగింగ్ మన దేశానికి చెందింది కాదు. యూరోప్‌లో పుట్టింది. కానీ వారే నిషేధించారు. ఢిల్లీలో ఇది బయలుదేరి, చివరకు గ్రామాలకు వచ్చింది. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదువుకోసం పంపుతుంటే, ఈ రకంగా మానవత్వం కూడా లేకుండా, రాక్షసంగా మహిళలను, అమ్మాయిలను సీనియర్స్ ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో మానసిక వ్యధకు గురి చేస్తున్నారు. ఇదెంతో సిగ్గుచేటు. ఈ రకమైన పరిస్థితి వస్తుంటే, ప్రభుత్వం వెంటనే స్పందించవలసింది పోయి, డిలే చెయ్యడం సమంజసం కాదు. సంవత్సరం ఆరు నెలల క్రితమే నేను నోటీసు ఇచ్చినా ఎడ్యుకేషన్ కన్‌కరెంట్ సబ్జెక్ట్ కనుక సెంట్రల్ గవర్నమెంట్ ఆమోదించాలి అని సమాధానం చెబుతారు. మన న్యాయశాఖ కూడా గుడ్డిది. వారు కూడా మూవ్ చేసినతరువాత కన్‌కరెంట్ ఎట్లా అవుతుంది? అయినప్పటికి ర్యాగింగ్ బ్యాన్ చెయ్యాలని రెజల్యూషన్ చేసే హక్కు మనకు ఉంది. సంవత్సరంన్నర డిలే తరువాత, హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసిన తరువాత, మెడ్రాస్‌లో బిల్లు పెట్టిన తరువాత, కర్నాటకలో బిల్లు పెట్టిన తరువాత ఇంత ఘోరంగా జరుగుతుంటే చర్య తీసుకోకపోతే ఎట్లా? మెడికల్ స్టూడెంట్‌ని ఒక అమ్మాయిని, ఒక అబ్బాయిని బట్టలు విప్పి గదిలో పడేసి, మూడు రోజులు బయటకు రానివ్వలేదు. ప్రభుత్వం తెచ్చే బిల్లు ఎట్లా ఉంటుందో మమ్మల్ని కన్విన్స్ చేస్తే తప్ప, ఈ బిల్లును మేము ఉపసంహరించుకునే సమస్య రాదు. వాయిదా వేసేది లేదు. ఎట్టి పరిస్థితిలోనూ యూనివర్సిటీలు, కాలేజీలు, విద్యా సంస్థలలో నిషేధించేందుకు ప్రభుత్వం స్పందించి, తక్షణం బిల్లు తేవాలి. అమలు చెయ్యాలి. ఎప్పుడో నెలాఖరు వరకూ కాదు. నేను పెట్టిన బిల్లు మెడ్రాస్ వారి బిల్లు కాపీ చేసిందే. ఇది ఆమోదించండి. తప్పులేదు.

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- మేము కూడా ఈ బిల్లును సపోర్ట్ చేస్తాము. మా అభిప్రాయం కూడా వినాలి.

శ్రీ వంకా సత్యనారాయణ:- ఇందులో పెద్దగ ఏమీ లేదు. రెండు సంవత్సరాల శిక్ష కానీ లేకపోతే ఫైన్ కానీ, రెండూ కానీ తేవాలని క్లాజ్ పెట్టాము.

2.00 మ॥ రెండవ విషయం: మేము ఇమ్మీడియట్‌గా అటువంటి వారిని కాలేజీ నుంచి, యూనివర్సిటీ నుంచి బయటకు పంపించమన్నాము. హాస్టల్ నుంచి కూడా బయటకు

పంపించమన్నాము. అటువంటి అధికారం ఆ యజమానికి ఇవ్వాలి. కేవలం యూనివర్శిటీ క్యాంపస్‌లోనే కాకుండా బయట కూడా ఫస్టియర్, సెకండియర్, ఫర్ట్స్ ఇయర్ స్టూడెంట్‌ని ఆరకంగా రాగింగ్‌కు గురి చేసినట్లయితే యాక్షన్ తీసుకోవాలి. ఈ మూడు క్లాజులు బిల్లులో పెట్టడం జరిగింది. దీనికి వ్యతిరేకించవలసిన అవసరం లేదు. మీరు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**Sri Ch.Vidyasagar Rao:-** As the Bill is moved by the Hon'ble Member, we want to support it.

(అంతరాయం)

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** నెక్స్ట్ వీక్ తీసుకుందాము ఇప్పుడు టైం అయిపోయింది.

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి:-** స్పీకర్ సర్...

**మిస్టర్ స్పీకర్:-** తరువాత వారం తీసుకుందాము లెండి.

## అనధికార తీర్మానములు

**(1) పంటల నష్టాన్ని అంచనా వేయుటకు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేయుట మొదలైన వాటి గురించి...**

2.10 మ. **శ్రీ సిహెచ్. రాజిరెడ్డి :-** అధ్యక్షా,

"పంటల నష్టాన్ని అంచనా వేయుటకు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసికొని పంటల భీమా పథకాన్ని అమలు చేయుటకు, సొంత పెట్టుబడితో కానీ లేదా ప్రయివేటు, ప్రభుత్వ సంస్థల నుండి తీసుకొన్న ఋణములతో పెంచిన నూనె గింజలు, పప్పుదినుసుల పంటలతో సహా ఆహార పంటలన్నింటికి పంటల భీమా పథకాన్ని వర్తింపచేయుటకు భార ప్రభుత్వాన్ని ఒప్పించుటకై కృషి చేయవలసిందిగా" ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ జక్కా వెంకయ్య:-** తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** రిజల్యూషన్ మూవ్.

**(2) ఎగుమతి చేయుటకు గాను రైతులనుండి ఎగుమతి చేయదగు ఉత్పత్తులను టోకుగా... కొనుగోలు చేయుట మొదలగు వాటి గురించి.**

**శ్రీమతి పి. భారతి :-** అధ్యక్షా,

"ఎగుమతి చేయుటకు గాను రైతుల నుండి ఎగుమతి చేయదగు ఉత్పత్తును టోకుగా కొనుగోలు చేయుటకు మరియు ప్రత్తి, మిరప, పసుపు, పొగాకు లాంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు లభించేటట్లు చేయుటకు తక్షణ పరిపాలనా చర్యలను తీసుకొనవలసిందిగా" ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూల్):- నేను రిజల్యూషన్ బలపరుస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెజల్యూషన్ మూవ్డ్.

(3) దేవాలయ భూములను అమ్మి వేయుటకు బదులు వాటిని అరుదైన భూమిలేని పేదలకు కౌలుకిచ్చుటకు తీసుకోవలసిన తక్షణ చర్యలు మొదలైన వాటి గురించి...

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా :

"దేవాలయ భూములను అమ్మి వేయుటకు బదులు వాటిని అర్హులైన భూమిలేని పేదలకు కౌలుకిచ్చుటకు తక్షణ చర్యలు తీసికొనవలసిందిగాను మరియు పర్యవేక్షించుటకై జిల్లా మరియు మండల స్థాయిలో అఖిల పక్ష కమిటీలను ఏర్పాట్లు చేయవలసిందిగా" ప్రతిపాదిస్తున్నాను,

శ్రీ వి.వెంకటేశ్వరరావు:- రిజల్యూషన్ బలపరుస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిజల్యూషన్ మూవ్డ్.

శ్రీ కె.విద్యాధర రావు:- రాజిరెడ్డి గారు మూవ్ చేసిన ప్రైవేట్ రిజల్యూషన్ కంటే ఇంకో అడుగు ముందుకు వెళ్లి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. We are with them in this resolution. ఇది కాకుండా కమర్షియల్ క్రాప్స్‌ని కూడా ఇన్‌క్లూడ్ చేయాలని మేము ప్రతిపాదించాము. In this there is no mention about commercial crops, the food crops including oil seeds, pulses whether sown with their own capital or by taking loan from private or public investment. In this you have missed commercial crops but the Government is also interested in commercial crops. మేము గవర్నమెంటాఫ్ ఇండియాకు కమర్షియల్ క్రాప్స్ గురించి వ్రాశాము. కమర్షియల్ క్రాప్స్ కూడా ఇన్‌క్లూడ్ చేశాము. మేము మీతో ఏకీభవిస్తున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నెక్స్ట్ ఫ్రైడే తీసుకుందాము. The House is adjourned to meet again at 9.00 a.m. on 24th February, 1997.

(Then the House adjourned 2.11 P.M., to meet again at 9.00 A.M. on Monday, the 24th February, 1997).

7. ప్రకటన: 364
ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్స్ సలహా కమిటీలో పనిచేయు
నిమిత్తం సభ్యులను ఎన్నుకొనుట గురించి ఇచ్చిన తేదీల షెడ్యూలు.

8. అనధికార బిల్లు: 365
1996, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థలు మరియు పబ్లిక్
ప్రదేశాలలో "ర్యాగింగ్" నివారణ బిల్లు.
(పరిశీలనకు తీసుకోబడినది)

9. అనధికార తీర్మానములు: 367

1. పంటల భీమా పథకం అమలు చేయుట గురించి.

2. రైతుల నుండి ఎగుమతి చేయదగు ఉత్పత్తులను టోకుగా
కొనుగోలు చేయుట గురించి.

3. దేవాలయ భూములను అమ్మివేయుటకు బదులు వాటిని
అర్హులైన భూమిలేని పేదలకు కౌలుకిచ్చుట గురించి.
(ప్రతిపాదించబడినవి)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 29